ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
గురువారం 31 ఆగస్టు 2017 | 16



ప్రగతి పథంలో ఆర్టీసీ

పెరిగిన ఆదాయం



రోజుకు రూ.99 లక్షలు

గతంలో రూ.88 లక్షలు • తగ్గిన నష్టాలు

పెరిగిన ప్రయాణికుల సంఖ్య

కలిసొచ్చిన కనీస చార్జీ తగ్గింపు

రోజుకు అదనంగా రూ.లక్షన్నర రాక

కాలం	రోజువారీ ఆదాయం	ప్రయాణికులు
2016 జనవరి-ఆగస్టు	రూ.88 లక్షలు	5.5 లక్షలు
2017 జనవరి-ఆగస్టు	రూ.99 లక్షలు	6 లక్షలు

ద్వారకా బస్‌స్టేషన్, ఆగస్టు 30: విశాఖ ఆర్టీసీ రీజియన్ నష్టాల ఊబి నుంచి గట్టెక్కుతోంది. కనీస చార్జీ తగ్గింపు, ఇంధన వినియోగంలో పొదుపు, పార్శిల్ రవాణా విస్తరణ, ఖాళీ స్థలాలను దీర్ఘకాలిక ప్రాతిపదికన లీజుకు ఇవ్వడం, కార్మికులు, అధికారుల పనిగంటలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం వంటి వాటి ద్వారా ఆదాయాన్ని పెంచుకుంటోంది. గత ఏడాది జనవరి ఒకటి నుంచి ఆగస్టు నెలాఖరు వరకు సగటున రోజుకు సుమారు రూ.88 లక్షలు ఆదాయం వచ్చేది.

ఈ ఏడాది అదే కాలానికి సగటున రోజుకు రూ.99 లక్షలు వస్తున్నది. గత ఏడాది జనవరి ఒకటి నుంచి ఆగస్టు నెలాఖరు నాటికి అంటే ఎనిమిది నెలల కాలానికి రూ.28.79 కోట్లు నష్టాలు రాగా, ఈ ఏడాది మొదటి ఎనిమిది నెలల కాలానికి నష్టం రూ.5.81 కోట్లకు తగ్గింది. రానున్న రోజుల్లో నష్టాలు మరింతగా తగ్గించేందుకు చర్యలు ...మిగతా 14వ పేజీలో


ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం

మరో ఐటీ హబ్ క్వాంటమ్

హెచ్ఎస్‌బీసీ ఎదురుగా భవనాన్ని అద్దెకు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం


12 కంపెనీలకు కేటాయింపు

ఐదు అంతస్థుల్లో 350 మందికి ఉపాధి

విశాఖలో స్థలం కోరుతూ 40 కంపెనీలు దరఖాస్తు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
నగరంలో మరో ఐటీ హబ్ రాబోతోంది. దీనిని 'క్వాంటమ్ హబ్'గా వ్యవహరిస్తారు. సిరిపురంలోని హెచ్ఎస్‌బీసీ ఎదురుగా వున్న మార్గంలో వున్న ఐదు అంతస్థుల భవనాన్ని 'డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్క్' పథకంలో రాష్ట్ర ప్రభుత్వం అద్దెకు తీసుకుంది. ఒక్కో అంతస్థులో 75 మందికి 'ప్లగ్ అండ్ ప్లే' సౌకర్యంతో ఐటీ స్పేస్ కేటాయిస్తారు. అమరావతిలో చీఫ్ సెక్రటరీ దినేశ్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగిన కన్సల్టింగ్ ...మిగతా 6వ పేజీలో


క్వాంటమ్ కార్యాలయం



జోరువాన

ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

లోతట్టు ప్రాంతాలు జలమయం • అనేకచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాఖపట్నం, ఆగస్టు 30: నగరంలో బుధవారం రాత్రి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఉదయమంతా వాతావరణం పొడిగానే ఉంది. కొద్దిసేపు ఎండ కాసినా ఆ తరువాత ఆకాశం మేఘావృతంగా మారింది. రాత్రి పదిన్నర తర్వాత ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటుచేసుకుని భారీ వర్షం కురిసింది. నగరమంతా ఇంచుమించుగా అన్ని ప్రాంతాల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమై చెరువులను తలపించాయి. కాగా అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లింది.

-మరిన్ని ఫొటోలు 14వ పేజీలో..



దొంగల స్వైరవిహారం

నగరంలో పెట్రేగుతున్న అంతరాష్ట్ర ముఠాలు

అదను చూసుకుని వ్యూహం అమలు

తుపాకులు, కత్తులతో బెదిరించి దోపిడీలు

పోలీసులు, నగరవాసుల్లో ఆందోళన

కత్తులతో రోడ్లపైనే హల్‌చల్ చేస్తున్న రౌడీషీటర్లు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
ప్రశాంత నగరంలో అశాంతి ఛాయలు కనిపిస్తున్నాయి. అంతరాష్ట్ర ముఠాలు నగరంపై కన్నేశాయి. లాడ్జిలు, హోటళ్లు, డార్మెటరీల్లో బస చేసి అదను చూసుకుని తమ వ్యూహాన్ని అమలు చేస్తున్నాయి. కత్తులు, తుపాకీలతో బెదిరించి దోపిడీలకు, హత్యలకు పాల్పడుతున్నాయి. నగరంలో చోటుచేసుకున్న వరుస ఘటనలు పోలీసులకు సవాల్‌గా మారాయి.

చోరీలు తప్పితే హత్యలు, ప్రతీకార హత్యలు, తుపాకీలు, కత్తులు చూపించి దోపిడీలకు పాల్పడిన ...మిగతా 10వ పేజీలో


వ్యాపారి నుంచి మూడు కిలోల బంగారం దోచిన నిందితుడు రాకేష్

గోడౌన్లపై విజిలెన్స్ దాడులు



నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నట్టు నిర్ధారణ

రూ.20 లక్షల విలువైన సరుకులు స్వాధీనం

కాలపరిమితి దాటిన పాలు, చాక్లెట్లు దుకాణాలకు సరఫరా

-వార్త మెయిన్ ఎడిషన్ 3లో..

తట్టు, రుబెల్లా టీకాలు వేయించాలి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



పిల్లలతో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

గాజువాకటౌన్: ఒకే డోసుతో రెండు మొండి వ్యాధులను నివారించే కార్యక్రమంలో భాగంగా తట్టు, రుబెల్లా టీకాలను పదిహేనేళ్ల లోపు బాలబాలికలకు వేస్తున్నామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బీసీ రోడ్డులోని మార్వెల్ పాఠశాలలో టీకాలు వేస్తున్న తీరును కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ టీకాల వల్ల విద్యార్థుల్లో రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య ఉన్నతాధికారులు ఆర్.రమేష్, శ్రీరాములు, పద్మావతి, తహసీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆ జీవోను రద్దు చేయాలి

ఏపీజీడీఏ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌సుందర్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): మానవ శరీర శాస్త్రంపై కనీస అవగాహన లేని ఆర్ఎంపీ, పీఎంపీలకు పారామెడిక్స్‌గా ట్రైనింగ్ ఇస్తామంటూ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పిడకల శ్యామ్‌సుందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇష్టమొచ్చినట్టు యాంటీబయోటిక్స్ వినియోగించి డ్రగ్ రెసిస్టెన్స్ పెరిగి వ్యాధులు విజృంభించేందుకు ఇటువంటివారు కారణమవుతున్నారని అన్నారు. ఒకసారి వినియోగించిన సిరంజులను ఇతరలకు ఉపయోగించడం వల్ల హెపటైటిస్, హెచ్ఐవీ లాంటి భయంకర వ్యాధులు ఎక్కువగా తెలుగు రాష్ట్రాల్లో వ్యాపిస్తున్నాయన్నారు. ఇందుకు కారణమవుతున్న ఆర్ఎంపీలకు శిక్ష వేసి జైల్లో వేయాల్సిందిపోయి వాళ్లకు బడ్జెట్ కేటాయించి సర్టిఫికెట్ ఇస్తామనడం క్షమించరాని నేరమన్నారు. ఇటువంటి కీలక విషయాల్లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై ఉక్కు పాదం మోపాలని కేంద్రం.. ముఖ్యమంత్రికి లేఖ రాస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇటువంటి నిర్ణయం తీసుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'బీసీ రుణాలను సద్వినియోగం చేసుకోండి'

గాజువాక టౌన్: బీసీ రుణాలు పొందేందుకు నిబంధనల్లో ప్రభుతం కొన్ని మార్పులు చేసినందున విశ్వబ్రాహ్మణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నాగులకొండ ఆశ్లేషాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 18 ప్రకారం సొసైటీ ఏర్పాటుకు గతంలో మాదిరిగా కాకుండా ముగ్గురు సభ్యులతో కూడా సొసైటీ ఏర్పాటు చేసుకొని రుణాలు పొందే అవకాశం ఉందన్నారు.

4 వరకు పర్యావరణ పోటీలకు గడువు

ఎంవీపీ కాలనీ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'సస్టైనబుల్ టూరిజం-ఏ టూల్ ఫర్ డెవలప్‌మెంట్' అంశంపై నిర్వహిస్తున్న పోటీల గడువు సెప్టెంబరు 4వ తేదీ వరకు పొడిగించినట్టు ప్రాంతీయ సమన్వయకర్త ఆచార్య ఎన్.సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రజంటేషన్, క్విజ్, టూరిజం ఫొటోగ్రఫీ తదితర పోటీలలో పాల్గొనే అభ్యర్థులు సెప్టెంబరు 4వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు..

టెక్నాలజీతో కనికట్టు
మంత్రజాలంలో రాణిస్తున్న యువకులు
మ్యాజిక్‌కు మ్యూజిక్ జోడిస్తున్న సుదర్శన్
క్లోజప్ మ్యాజిక్‌లో సత్తా చాటుతున్న రవితేజ





'మాయాలేదు.. మంత్రం లేదు..' అంటూ సాగే ఊర మాస్ మాయగాళ్లు కాదు వాళ్లు. టెక్నాలజీని ఆసరా చేసుకుని మ్యాజిక్‌కు సరికొత్త భాష్యం చెబుతున్న కుర్రాళ్లు వీళ్లు. చిరుప్రాయంలోనే మ్యాజిక్‌పై ఆసక్తి పెంచుకుని దానికి టెక్నిక్ జోడించి అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. ఓవైపు చదువుతూనే మరోవైపు మ్యాజిక్ ఈవెంట్లలో సత్తా చాటుతున్నారు నగరానికి చెందిన ఎ.సుదర్శన్, ఎన్.రవితేజదొర. ఇండియన్ మ్యాజిక్ అకాడమీ ఆధ్వర్యంలో దేశవిదేశాల్లో వందల ప్రదర్శనలు ఇచ్చిన వీరిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

యువ

మ్యూజిక్.. మ్యాజిక్

అంజూరి సుదర్శన్‌రాజ్

టీవీల్లో మ్యాజిక్ చూస్తుండేవాడిని. ఏడో తరగతి నుంచే మ్యాజిక్ అంటే ఆసక్తి పెరిగింది. టీవీల్లో చూసినవాటినే ఫ్రెండ్స్ దగ్గర చేసే చేస్తే మెచ్చుకునేవారు. తొమ్మిదో తరగతి నాటికి స్టేజ్ షో ఇచ్చే స్థాయికి చేరుకున్నాను. మొదటి సారి ఇచ్చిన ప్రదర్శనకు రూ.16 ఇచ్చారు. సీరియస్‌గా మ్యాజిక్ చేస్తే పేరుతోపాటు డబ్బు సంపాదించే అవకాశం ఉందని అప్పుడే భావించాను. అలా... స్కూల్, కాలేజీలో జరిగే ఈవెంట్లలో ప్రదర్శనలిస్తూ పెరు తెచ్చుకున్నాను.



1500పైగా ప్రదర్శనలు..

ఇప్పటి వరకు దేశవిదేశాల్లో 1500కుపైగా ప్రదర్శనలు ఇచ్చాను. బాల కళాప్రపూర్ణ, బెస్ట్ ఫెర్‌ఫార్మర్, ఇండియన్ మ్యాజిక్ అకాడమీ తరఫున 2015లో బెస్ట్ ఫెర్‌ఫార్మర్ అవార్డు, 2017లో ఢిల్లీలో నేషనల్ అవార్డు, 2015లో రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నాను. సరికొత్త విధానంలో మ్యాజిక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. సరికొత్త ఐడియాలు, విన్నూత ఐటెమ్‌లతో ప్రదర్శనలివ్వడమే లక్ష్యం. ఇండియన్ మ్యాజిక్ అకాడమీ సభ్యులు బీఎస్ రెడ్డి, భాషా, రవితేజ వంటి వారి సహకారం మరువలేనిది. అమ్మ మణి, నాన్న వెంకటరావు సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకున్నాను.

టెక్నిక్స్‌కు సానబెట్టాను..

టెక్నిక్స్‌తో ముందుకు వెళుతున్న నాకు ప్రసాద్ అనే ఒక వ్యక్తితో పరిచయమైంది. తను గైడ్ చేసి మ్యాజిక్ చేయడానికి సామాన్లుంటాయని చెప్పి కొనిపించి, మరిన్ని ఐటెమ్‌లు చేయగలిగేలా చేశాడు. మ్యాజిక్‌లో ఉన్న స్టైల్స్ అన్నింటినీ ప్రాక్టీస్ చేసి పూర్తి స్థాయి మెజీషియన్‌గా మారిపోయాను. కొన్నవాటితోపాటు సొంతంగా సామాన్లు తయారు చేసు కుని వాటితో పలు ప్రదర్శనలు ఇస్తున్నాను. ఏటా ఒక డిఫరెంట్ స్టైల్‌తో మ్యాజిక్ చేసేలా ఒక సరికొత్త ఐటెమ్‌ను తయారు చేస్తుంటాను.

నా స్టైల్ వేరు..

మ్యాజిక్‌లో నాకంటూ ప్రత్యేక స్టైల్‌ను క్రియేట్ చేసుకున్నాను. రెగ్యులర్‌గా కాకుండా మ్యాజిక్‌లోనే కామెడీ ఉండేలా చూసుకుంటూ నవ్వించే ప్రయత్నం చేస్తున్నాను. మ్యూజిక్ అండ్ మ్యాజిక్ చేసే మెజీషియన్‌గా పేరు తెచ్చుకున్నాను. ఈ అంశమే జాతీయస్థాయిలో విజేతగా నిలబెట్టింది. ఇందులో మొదట క్యాసెట్స్ నుంచి తీయడం ప్రారంభించి సీడీ, ఐప్యాడ్, బాక్స్‌లు, ల్యాప్‌టాప్, ఇతర సిస్టమ్స్ వచ్చేలా చేసి వాటిని విభిన్నంగా మారుస్తు ంటాను. వాటిని గాల్లో నిలబెట్టి మ్యూజిక్ ప్లే అయ్యేలా చేస్తాను. వీటితోపాటు యాంకరింగ్, డా న్స్, హిప్‌హాప్‌డాన్స్ వంటివి చేస్తుంటాను. ప్రత్యేకంగా విభిన్న కళాకారులతో బృందాన్ని ఏర్పాటు చేసుకుని ప్రదర్శన లిస్తున్నాను.

క్లోజప్ నా ప్రత్యేకత..

ఎన్.రవితేజ దొర

స్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడు మ్యాజిక్ చేయడం మొదలుపెట్టాను. ఒకసారి స్కూల్లో ఉపాధ్యాయుడు కోట్టారని డల్‌గా ఉంటే మా అమ్మ, నాన్న సర్కస్‌కు తీసుకెళ్లారు. అక్కడ మెజీషియన్‌ను చూసి మొదటిసారిగా ఆసక్తి కలిగింది. మ్యాజిక్ నేర్చుకుంటా అని నాన్నతో చెబితే మ్యాజిక్ ఐటెమ్స్ కొనిచ్చారు. పదో తరగతి వరకు మ్యాజిక్‌తోనే ఎక్కువగా ఉండడంతో మార్కులు తగ్గాయి. దీంతో చదువుపై దృష్టిసారించమని ఒత్తిడి పెరిగితే కొద్దిరోజులు దూరంగా ఉండిపోయాను. ఇష్టమైన రంగంలో రాణించాలన్న ఉద్దేశంతో డిప్లొమో తరువాత సీరియస్‌గా దృష్టి సారించి ప్రదర్శనలిస్తున్నాను. ఈ సమయంలో సుదర్శన్ ఎంతగానో సహకరించాడు తనే నాకు గురువు. క్లోజప్ మ్యాజిక్ అంటే నాకు చాలా ఇష్టం. అదే నాకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చింది. వీటితోపాటు స్టేజ్, స్ట్రీట్ మ్యాజిక్, మెంటలిజమ్, విజువల్ మ్యాజిక్‌లో విభిన్నమైన ఐటెమ్‌లతో ప్రేక్షకులను అలరిస్తున్నాను. టీవీల్లో చూసినవి కొత్తగా చేయడంతోపాటు సొంత ఐడియాలతో వినూత్నమైన ఐటెమ్‌లు చేస్తున్నాను. సుమారు 100 రకాల ఐటెమ్‌లతో ప్రదర్శనలిస్తున్నాను.

ప్రోత్సాహంతోనే...

ఇప్పటి వరకు సుమారు 200కుపైగా ప్రదర్శనలు ఇచ్చాను. ఆరు నెలల నుంచి అధిక సంఖ్యలో స్టేజ్ షోలు కూడా ఇస్తున్నాను. 2015లో స్టేజ్ చాంపియన్‌షిప్ అవార్డు, ఎంవీజీఆర్ కళాశాలలో స్పెషల్ ఫెర్ ఫార్మెన్స్ అవార్డు, రాష్ట్రస్థాయి యూత్‌ఫెస్టివల్ పురస్కారాలు అందుకున్నాను. అమ్మ పద్మజారాణి, నాన్న ఈశ్వరరావు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. టీవీల్లో చూసిన ఐటెమ్‌లను నాకు చూపించి అలా చేయాలి అని చెబుతుంటారు. ఇండియన్ మ్యాజిక్‌లో ఇప్పుడిప్పుడే టెక్నాలజీతో ముందుకు వెళుతోంది. అందులో మరింత రాణించి పేరు తీసుకురావాలన్న నా కోరిక.

ఘాట్‌రోడ్డులో విరిగిపడుతున్న కొండచరియలు

సింహాచలం: సింహగిరి ఘాట్‌రోడ్డుపైకి కొండ చరియలు విరిగిపడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి భారీ వర్షాలకు మంగళ, బుధవారాలలో బండరాళ్లు రోడ్డుపైకి వస్తుండడం వాహన చోదకులను కలవరానికి గురిచేస్తోంది. రెండవ ఘాట్‌రోడ్డు, పాత ఘాట్‌రోడ్డు కూడలి వద్ద మంగళవారం రాత్రి బండరాయి, దానితో పాటు కొంత ఎర్రమట్టి రోడ్డుపైకి పడగా.. దేవస్థానం సిబ్బంది తొలగించారు. బుధవారం వేకువజామున సుప్రభాత సేవకు విధులు నిర్వహించేందుకు వస్తున్న ఆలయ సిబ్బంది వాహనాలకు అడ్డుగా పాత ఘాట్ రోడ్డు మధ్యమార్గంలో పెద్ద రాయి పడింది. సమాచారం అందుకున్న సాంకేతిక శాఖ సిబ్బంది జేసీబీ సహకారంతో బండరాయిని తొలగించి వాహనాల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతమవకుండా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



తెల్లవారు జామున రోడ్డుపైకి వచ్చిన బండరాయి



యంత్రం సహాయంతో పక్కకు తొలగించిన రాయి

తీరం.. కళావిహీనం..



సాగర్‌నగర్: రుషికొండ తీరం కళావిహీనంగా తయారైంది. వినాయక నిమజ్జనాల నేపథ్యంలో వ్యర్థాలతో చిందరవందరగా కనిపిస్తోంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వినాయక ప్రతిమలను రుషికొండ బీచ్‌కు తీసుకువచ్చి నిమజ్జనం చేస్తున్నారు. దీంతో తీరం పొడవునా వ్యర్థాలు కనిపిస్తుండడంతో తీరం అధ్వానంగా కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు పారిశుధ్య విభాగం సిబ్బంది శుభ్రం చేస్తే ఈ పరిస్థితి ఉండదని పలువురు పేర్కొంటున్నారు.

భారీ వర్షాలతో రైళ్లు రద్దు

కొన్ని మార్గాల్లో ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం: ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల ఈశాన్య సరిహద్దు రైల్వే పరిధిలోని రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో పలు రైళ్లను రద్దు చేసి ఆ స్థానంలో ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టారు. ఇక పంజాబ్, హరియాణా ప్రాంతాల్లో లా అండ్ ఆర్డర్ పరిస్థితి అదుపులో లేకపోవడంతో ముందస్తు చర్యల్లో భాగంగా అమృతసర్-విశాఖ హిరాకుడ్ (18508), కటక్‌లో ఆధునీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పరదీప్-విశాఖ (22809) ఎక్స్‌ప్రెస్ రైళ్లను బుధవారం రద్దు చేసినట్టు వాల్తేరు డివిజన్ డీసీఎం కో ఆర్డినేషన్ సునీల్‌కుమార్ తెలిపారు.

రద్దయిన రైళ్లు

బెంగళూరు క్యాంట్-గౌహతి (12509), చెన్నై-న్యూజలపాయ్‌గురి (22611) ఎక్స్‌ప్రెస్ రైళ్లను బుధవారం (30న) రద్దు చేయగా...కన్యాకుమారి-డిబ్రుగర్ (15905) ఎక్స్‌ప్రెస్‌ను 31న (గురువారం), త్రివేండ్రం-గౌహతి ఎక్స్‌ప్రెస్‌ను (12515) సెప్టెంబర్ మూడో తేదీన రద్దు చేశారు.

ప్రత్యేక రైళ్లు

ఈనెల 31న హౌరా-యశ్వంత్‌పూర్ (02524), కన్యాకుమారి-సంత్రాగచ్చి (06905), హౌరా-త్రివేండ్రం (06516)...సెప్టెంబరు మూడో తేదీన మాల్దా టౌన్-బెంగళూరు (02510), సికింద్రాబాద్-హౌరా ((02513), హౌరా-సికింద్రాబాద్ (07183)...నాలుగో తేదీన సంత్రాగచ్చి-కన్యాకుమారి (06906)...ఐదో తేదీన త్రివేండ్రం-హౌరా (06515), హౌరా-సికింద్రాబాద్‌కు (03514) ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టారు.

వైద్య విద్యా కోర్సుల్లో మార్పుచేర్పులు అవసరం

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు డాక్టర్ రాజగోపాల్



మాట్లాడుతున్న రాజగోపాల్

సాగర్‌నగర్: ఆరోగ్య విశ్వ విద్యాలయాలు నిర్వహిస్తున్న వైద్య విద్యాకోర్సులలో నూతన అంశాలను చేర్చి సిలబస్ మార్పులు చేయాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు, సెంటర్ ఫర్ పాలసీ అండ్ ట్రైనింగ్ ఆన్ యాక్సెస్ టూపెయిన్ రిలీఫ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రాజగోపాల్ పేర్కొన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దీర్ఘకాలిక రోగాలు, ప్రాణాంతక వ్యాధులతో మంచాన పడిన రోగుల మనోవ్యధను తీర్చి వారికి స్వాంతన చేకూరే విధంగా పాశ్చాత్య దేశాలలో పెయిన్ క్లీనిక్‌లు ఏర్పాటువుతున్నాయన్నారు. రోగికి చికిత్స జరిగే సమయంలోనే వారి మానసిక, శారీరక బాధలను అర్థం చేసుకుని తగిన సూచనలు చేయడం చికిత్సా విధానంలో అంతర్భాగంగా ఉండాలన్నారు. వైద్య విధానాలతోపాటు రోగితో వ్యవహరించే విధానం జీవితంపై భరోసా కల్పించే విధంగా ఉండాలని డాక్టర్ రాజగోపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి. రావు తదితరులు పాల్గొన్నారు.

స్వస్థలాలకు చిన్నారులు



స్వస్థలాలకు వెళ్లిన చిన్నారులు

విశాఖపట్నం, ఆగస్టు 30, (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంపై గత నెల 25వ తేదీన అనుమానాస్పదంగా ఒక వ్యక్తితో ఉన్న 23 మంది చిన్నారులను బాలుర వసతి గృహం నుంచి వారి సొంత ప్రాంతాలకు తరలించామని జిల్లా బాలల సంక్షేమశాఖాధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో ఈ చిన్నారులను రైల్వేస్టేషన్‌లో సాతి రైల్వే చైల్డ్ లైన్ సభ్యులు గుర్తించి అధికారులకు తెలియజేయడంతో బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు బాలుర వసతి గృహంలో ఉంచామన్నారు. ఆయా ప్రాంతాల్లో చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడిన అధికారులు వారిని సొంత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడంతో ఈనెల 24న ఉత్తర్‌దినజిపూర్ జిల్లాలోని వారి సొంత ప్రాంతాలకు తీసుకెళ్లి అప్పగించామన్నారు. ఈనెల 27న అక్కడి అధికారులు చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించారని ఆయన తెలిపారు. పథక సంచాలకులు జి.చిన్మయిదేవి ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా, శిశు సంక్షేమశాఖ నుంచి ఎ.ఆనంద్, మనోహర్, పోలీస్ విభాగం నుంచి ఐదుగురు సిబ్బంది, సాతి రైల్వే చైల్డ్ లైన్ నుంచి రమణ తదితరులు కలిసి వెళ్లి చిన్నారులను అప్పగించారన్నారు.

1న ఏయూలో మెగా రక్తదాన శిబిరం

ఎంవీపీ కాలనీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా సెప్టెంబరు ఒకటో తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు ఏయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎన్‌ఏడీ పాల్ తెలిపారు. బుధవారం ఉదయం ఏయూ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబరు ఒకటిన ఉదయం తొమ్మిది గంటలకు కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో శిబిరం ప్రారంభమవుతుందన్నారు. వలంటీర్లు, క్యాడెట్లు, విద్యార్థులు, నగర పౌరులు రక్తదానం చేయాలని కోరారు. అత్యధిక విద్యార్థులు రక్తదానం చేసిన కళాశాలకు ప్రత్యేక ట్రోఫీని అందిస్తామన్నారు. అత్యధిక విద్యార్థినులు రక్తదానం చేసిన కళాశాలకు ప్రత్యేక బహుమతి అందిస్తామన్నారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, ఎంపీ కె.హరిబాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, సింబయోసిస్ టెక్నాలజీస్ సీఈవో నరేష్‌కుమార్, సి.ఎం.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ తదితరులు ఈ శిబిరంలో పాల్గొంటారన్నారు.

రేపటి నుంచి యోగా శిక్షణ తరగతులు

విశాఖపట్నం, ఆగస్టు 30, (ఆంధ్రజ్యోతి): జన శిక్షణ సంస్థాన్, యోగా సత్సంగ్ సంస్థాన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలల యోగా శిక్షణలో సర్టిఫికెట్ కోర్సును నిర్వహించనున్నట్టు సంచాలకులు కె.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి స్థానిక పిఠాపురం కాలనీలోని జనశిక్షణ సంస్థాన్‌లో ప్రారంభమవుతుందని, ఆసక్తిగలవారు నేరుగా సంప్రతించాలని ఆయన కోరారు.

అలరించిన సంగీత విభావరి



నర్తిస్తున్న కళాకారులు

విశాఖ కల్చరల్: తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి 'జిందగీ ఏక్ సఫర్ హాయ్ సుహానా' బుధవారం కళాభారతి ఆడిటోరియంలో ఉర్రూతలూగించింది. 'సత్య సుమధుర స్వరాలు' కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు, హిందీ పాటలు, నృత్యాలతో కళాకారులు అలరించారు. గాయకులు పీబీ ఖాన్, పి.సత్యవతి, సబీనా, ఏఎస్ ఖాన్, షబిహా, జి.రామకృష్ణ, పి.రాజేంద్రప్రసాద్, కడలి కిరణ్‌కుమార్, నాగు, రాజరాజేశ్వరి, మల్లిక, రాజేశ్వరి, శ్రీదేవి ఆలపించగా సాయి బృందం సంగీత సహకారం అందజేశారు. కార్యక్రమం అనంతరం సంకల్ప్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ముఖ్యఅతిథి కోస్టల్ సెక్యూరిటీ డీఐజీ ఏఎస్ ఖాన్ వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వుడా జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, అనకాపల్లి ఆర్డీవో ఏహెచ్ ఖాన్ పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9397870137 ikm.krishnamurty@gmail.com

• వీధి దీపాలు వెలగడం లేదు

పులగవానిపాలెం బీసీ రోడ్డులో రెండు వీధి దీపాలు వారం రోజులుగా వెలగడం లేదు. వీటికి మరమ్మతులు చేపట్టాలని జీవీఎంసీ వీధిదీపాల నిర్వహణ విభాగం అధికారులకు విజ్ఞప్తి చేశాం. దీపాలు వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణ విభాగం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

-శంకరరావు, పులగవానిపాలెం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 7013642413

బొహ్రా మత గురువును కలిసిన టీడీపీ నేతలు

ఎండాడ: బొహ్రా మతస్థుల ఆధ్యాత్మిక గురువు డాక్టర్ సయ్యద్‌నా ముఫద్దల్ సైపుద్దీన్‌ను ముబార్‌కాలనీలో టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కలుసుకుని ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ముబారక్‌కాలనీ అభివృద్ధికి టీడీపీ నాయకులు, స్థానికులు కృషి చేస్తున్నారని ముబారక్ కాలనీ కమిటీ సభ్యులు మత గురువు సైపుద్దీన్‌కు వివరించారు. మతగురువును కలిసిన వారిలో ఎండాడ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చినగోపీ, ఉపాధ్యక్షుడు చెట్టుపల్లి సన్యాసిరావు, కనకారావు, జీవీఎంసీ వర్క్స్ ఏఈ భరణి కుమార్, చెట్టుపల్లి రవి తదితరులు ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమునిపట్నం: భీమిలి ప్రభుత్వ పింఛన్‌దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరం అకిరా కంటి ఆస్పత్రికి చెందిన టెక్నీషియన్లు భవానీ, ఎల్‌వీ రమణారావు, పీఆర్వో కేఎల్‌ఎన్ ప్రసాద్ ఈ శిబిరంలో ఉచిత సేవలందించారు. పింఛన్‌దారుల కుటుంబాలకు చెందిన 97 మందికి వీరు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించారు.

నేడు పెదనాగమయ్యపాలెంలో పల్లెనిద్ర

భీమునిపట్నం: మనగ్రామం-మన విశాఖ పెదనాగమయ్యపాలెంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో కె.హరిప్రసాదరావు తెలిపారు. అనంతరం పల్లెనిద్ర కార్యక్రమం కూడా అదే గ్రామంలో జరుగుతుందని తెలిపారు.

అంధుల పాఠశాలకు బియ్యం వితరణ



పద్మనాభం: మండలంలోని కోరాడ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించిన యువకులు బుధవారం వైసీపీ యువ విభాగం అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో మారికవలసలోని అంధుల పాఠశాల వసతి గృహానికి 150 కిలోల బియ్యం వితరణ చేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

నమ్ముకున్న రంగంలో శ్రమిస్తే విజయం తథ్యం

నవావధాని మీగడ రామలింగస్వామి

భీమునిపట్నం: ఏ వ్యక్తి అయినా నమ్ముకున్న రంగంలో చిత్తశుద్ధితో శ్రమిస్తే విజయం తథ్యమని నవావధాని, రాష్ట్ర ప్రభుత్వ హంస పురస్కార స్వీకర్త డాక్టర్ మీగడ రామలింగస్వామి అన్నారు. సాగర్ అసోషియేషన్ ఆఫ్ భీమిలి వాకర్స్ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి స్థానిక గుప్తావీధిలోవున్న సాయిసదనంలో జరిగిన సంగీత నవావధానంలో ఆయన మాట్లాడుతూ.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమగా నందమూరి తారకరామారావు పేరుపొందారంటే ..ఆ బిరుదు వెనుక ఆ మహానుభావుడు కళారంగానికి చేసిన అమోఘమైన సేవ, శ్రమించిన తీరు, కఠినమైన సిద్ధాంతాలే కారణమన్నారు. సంగీతావధానానికి తాను ఏదేశమెళ్లినా అక్కడ ఎన్టీఆర్‌ను తెలియని కళాత్మకప్రియులు లేరంటే అతిశయోక్తి కాదన్నారు. ఏ వ్యక్తి అయినా తాను నమ్ముకున్న రంగానికి చిత్తశుద్ధితో న్యాయం చేయడానికి చేసిన శ్రమతోనే వారికి అంతటి గుర్తింపు వస్తుందన్నారు. ఆంగ్లభాషను వృత్తికోసం అభ్యసించండి...ప్రవృత్తిగా తెలుగును మరిచిపోకండని అన్నారు. ఈ సంగీతావధానంలో కె.శాంతి(నాటకం) జెండాపై కపిరాజు



మాట్లాడుతున్న డాక్టర్ మీగడ రామలింగస్వామి

పద్యాన్ని శివరంజని రాగంలో రామలింగస్వామి ఆలపించారు.

ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట మల్లికార్జునరావు అధ్యక్షత వహించగా, ప్రచ్ఛకులుగా వి.నాగమణి(పురాణం), గౌరీశంకరశాస్త్రి(ప్రబంధం),కె.శాంతి(నాటకం), పప్పుసుబ్బారావు(చాటువు),మరియాదాసు(ఆధునికం), పైడా జానకి(శ్లోకం),సంచాలకులుగా బుల్లయ్యకళాశాల సంస్కృత అధ్యాపకులు పిళ్లా వెంకటరమణ మూర్తి వ్యవహరించారు.

సాంకేతిక మార్పులను అందిపుచ్చుకోవాలి

ఎండాడ: ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికపరంగా వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రోటరీ క్లబ్ (విశాఖ) డిస్ట్రిక్ట్ గవర్నర్ రొటేరియన్ ఎం.జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం డిజిటల్ తరగతి గదిని ఆయన ప్రారంభించారు. డిజిటల్ తరగతి గదికి అవసరమైన ప్రొజెక్టర్, సౌండ్ సిస్టం, డిజిటల్ స్క్రీన్ వంటివి రోటరీ క్లబ్ సమకూర్చింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రమేష్, టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ, ఎండాడ గ్రామాభివృద్ధి .కమిటీ అధ్యక్షుడు చినగోపీ, రోటరీ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు వీవీ దేముడు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ తరగతి గదిని ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ విశాఖ డిస్ట్రిక్ట్ గవర్నర్ జగదీశ్వరరావు

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

కొమ్మాది : చైతన్య, శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళశాలలో వినాయక చవితి ఉత్సవాలు ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండపంలోని గణపతి లడ్డూను వేలం వేశారు. ఈ లడ్డూను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రూ.10,300కు పాడారు. అనంతరం బారీ ఊరేగింపుతో వినాయక నిమజ్జనానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ మురళీకృష్ణంరాజు, సీఈవో ఎస్.ఎస్.వర్మ, ప్రిన్సిపాల్ రాంజీ, సిబ్బంది పాల్గొన్నారు.

బక్కన్నపాలెం 16వ పోలీసు బెటాలియన్‌లో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం లడ్డూను వేలం వేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమాండెంట్ చక్రధరరావు, సి.ఆర్.పి.ఎఫ్ కమాండెంట్ అమృతరావు, బక్కన్నపాలెం మాజీ సర్పంచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.



లడ్డూ వేలంలో మురళీకృష్ణంరాజు తదితరులు

'ఎరువుల తయారీలో ఆధునిక పద్ధతులు అవసరం'

తగరపువలస: వ్యవసాయ పంటలకు ఉపయోగించే ఎరువుల తయారీలో ఆధునిక పద్ధతులు అవలంబించాలని ఆస్ట్రేలియాకు చెందిన సీఈఈసీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ వీఎంఆర్ శేఖర్ పిలుపునిచ్చారు. అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇండియన్ ఫెర్టిలైజర్స్ సెనేరియా సదస్సులో ఆయన ముఖ్యవక్తగా ప్రసంగించారు. ఎరువుల వాడకం ద్వారా ఉత్పత్తి గణనీయంగా పెరగాలని సూచించారు. ఇందుకోసం ఆధునిక పోకడలను దత్తత తీసుకోవాలని కోరారు. హైబ్రిడ్ రకాల కోసం వాడుతున్న ఎరువులను అన్నింటికి వినియోగించకూడదన్నారు. ఇతర దేశాలలో వ్యవసాయం లాభసాటిగా ఉందని, ఆ పరిస్థితి భారత దేశంలో తీసుకుని రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇందుకోసం కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక అధ్యయనాలను చేయాలని సూచించారు. సమావేశంలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ హనుమంతరావు, విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

222 యూనిట్ల రక్త సేకరణ

అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన రక్తదాన శిబిరంలో 222 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. విశాఖ లయన్స్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

బస్సు సౌకర్యం కల్పించరూ..

సాగర్‌నగర్: సాగర్‌నగర్ నుంచి మధురవాడకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం, తాటిచెట్లపాలెం, సుభాష్‌నగర్,ముసలయ్యపాలెం తదితర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో మధురవాడ చేరేందుకు పైప్రాంతాల వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఎంతో మంది మధురవాడకు చేరేందుకు జాతీయరహదారి పై ఉన్న పెట్రోల్ బంక్ వరకు నడిచి వెళ్లి అక్కడ నుంచి ప్రైవేటు వాహనాన్ని ఆశ్రయించి మధురవాడకు చేరాల్సివస్తోంది. అంతదూరం నడిచి వెళ్లిన తరువాత అక్కడ జాతీయ రహదారిని దాటే సమయంలో ఏమాత్రం ఆదమరిచినా అంతేసంగతులు. సుమారు మూడుకిలో మీటర్లు నడిచి వెళ్లడం ఒక సమస్య అయితే వాహనాలను దాటుకుని జాతీయ రహదారి దాటడం మరో సమస్య. తీరా అక్కడ నిల్చోవడానికి కనీసం నీడ వుండదు. 52వీ/జీ బస్సును సాగర్‌నగర్ నుంచి జాతీయ రహదారి ఎండాడ పెట్రోల్ బంక్ మీదుగా ఎండాడకు నడిపితే ఎంతో మందికి సౌకర్యంగా ఉంటుందని పలు ప్రాంతాల ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అన్న సమారాధన

తగరపువలస: సత్యనారాయణపురంలో స్టార్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద బుధవారం అన్న సమారాధన జరిపారు. గణపతి ప్రతిమ అనుపోత్సవాన్నిపురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొప్పల రమేష్ ప్రారంభించారు.

సీపీఎం నిరసన ప్రదర్శన



నిరసన ప్రదర్శనలో సీపీఎం నేతలు

తగరపువలస : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఎం నాయకులు దుయ్యబట్టారు. దీనికి నిరసనగా వారు బుధవారం కార్యక్రమం చేపట్టారు. రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఆత్మహత్యలు ఎక్కువయ్యాయన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాల ధరలు పెరిగిపోవడానికి బీజేపీ అనుసరిస్తున్న విధానాలే కారణమన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు మూర్తి అప్పలనాయుడు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్
చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద
మధురవాడ
దుర్గ: జయ జానకీ నాయక

మధురవాడ పీహెచ్‌సీ అప్‌గ్రేడ్ ఎన్నడో?

వందపడకల ఆస్పత్రి నీటిమీదరాతలే..

పాతికేళ్లుగా స్థాయి పెరగని పీహెచ్‌సీ

మధురవాడ : మధురవాడ ..ఇది నగరశివారు ప్రాంతంలో విస్తరిస్తున్న ప్రాంతం..ప్రజలకు ప్రభుత్వ పరంగా అందించే సేవలకు ఒకే ఆస్పత్రి..జనాభా మాత్రం సుమారు రెండు లక్షలు..వీరందరికీ వైద్యసేవలకు ప్రభుత్వ పరంగా పీహెచ్‌సీయే ఆధారం ..పేదలకు వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో సుమారు పాతికేళ్ల కిందట మధురవాడలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. అప్పట్లో మధురవాడ పరిసరాల్లో సుమారు పాతిక వేల మంది నివసించేవారు. కానీ 15 ఏళ్లలో ఈ ప్రాంతం జనాభా అనేక రెట్లు పెరిగింది. కానీ ఆ మేరకు వైద్యసేవలు అందించడానికి పీహెచ్‌సీని కమ్యూనిటీ ఆస్పత్రి స్థాయికి పెంచలేదు.

ఇద్దరే వైద్యులు..

మధురవాడ పీహెచ్‌సీలో ప్రస్తుతం ఇద్దరు డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు....ఈ పీహెచ్‌సీ పరిధిలో సుమారు రెండు లక్షల జనాభా ఉన్నారు.. మధురవాడ, స్వతంత్రనగర్, చంద్రంపాలెం, ఎండాడ, విశాలాక్షినగర్ తదితర ప్రాంతాల్లో ఎనిమిది ఉప ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటిలో చిన్నారులకు వివిధ వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్లు వేయడంతో పాటు గర్భిణులకు వైద్యసేవలు



మధురవాడ పీహెచ్‌సీ

అందుతున్నాయి. ఇక్కడ ఎనిమిది మంది ఏఎన్‌ఎంలు సేవలు అందిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ ఐదువేల మంది జనాభాకు ఒక ఏఎన్‌ఎం ఉండాలి..ఈ లెక్కన రెండు లక్షల జనాభాకు 40 మంది ఎన్‌ఎంల అవసరం ఉంది. కానీ ఇక్కడ ఉన్నది ఎనిమిది మందే ఉన్నారు.

రోజూ ఓపీ 150 మంది రోగులు

మధురవాడ పీహెచ్‌సీకి శంభువానిపాలెం గిరిజన గ్రామంతో పాటు పరదేశిపాలెం, మారికివలస, కొమ్మాది, విశాలాక్షినగర్, ఎండాడ, మల్లయ్యపాలెం, స్వతంత్ర నగర్ నగరంపాలెం, పోతినమల్లయ్యపాలెం, మిథిలాపురి వుడాకాలనీ తదితర 50 ఆవాస ప్రాంతాల నుంచి ప్రతీ రోజూ సుమారు 150 మంది ఔట్‌పేషెంట్లు వస్తుంటారు.

నేతల మాటలు నీటిమూటలే..

మధురవాడ పీహెచ్‌సీ స్థాయిని సీహెచ్‌సీ(కమ్యూనిటీ హెల్త్‌సెంటర్)కు మార్పు చేస్తామని 20 ఏళ్లుగా నాయకులు, అధికారులు హామీలు ఇస్తున్నారు. కానీ అవి నీటిమూటలు గానే మిగిలిపోతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.ఇక్కడ వంద పడకల ఆస్పత్రి స్థాయిగా పెంచుతామని పలువురు మంత్రులు, నాయకులు హామీ ఇచ్చారు. కానీ అదీ నెరవేర లేదు. పీహెచ్‌సీలో 24 గంటల ప్రసూతి కేంద్రం ఉంది. అత్యవసర సమయంలో ఉపయోగించడానికి కనీసం అంబులెన్సు సౌకర్యం లేదు.

మధురవాడ పీహెచ్‌సీ జాతీయ రహదారికి సమీపంలో ఉంది. ఈ పరిసరాల్లో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో పలువురు గాయపడుతున్నారు.తలకు గాయాలైన వారికి అత్యవసర సేవలు అందించడానికి ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్న అధికారుల మాట కూడా ఇప్పటి వరకు నెరవేరలేదు.

వందపడకల ఆస్పత్రి ?

మధురవాడ పీహెచ్‌సీని స్థాయి పెంచి వందపడకల ఆస్పత్రిని చేస్తామని పదేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు. కానీ అది ఇప్పటి వరకు నెరవేరలేదు. ఈ ఆస్పత్రి అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

గీతం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవలు

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లో ఎంబీఏ తదితర కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు సభ్యులుగా గల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో నగరంలోని కంచరపాలెం, ఆర్‌పీపేట తదితర ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంసుద్దీన్ తెలిపారు. అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో నగరపాలక సంస్థ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశామని తెలిపారు. ఆరోగ్య అంశాలపై, పరిశుభ్రత ప్రాధాన్యంపె తరగతులు బోధించారు. పాఠాశాల వదిలి వెళ్లిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేరాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.ఆదినారాయణ తదితరులు విద్యార్థులను అభినందించారు.

భజన గురువులకు సన్మానం

సింహాచలం: సనాతన హైందవ ధర్మ ప్రచారంలో భజనలదే ప్రధానభూమిక అని వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయ ఏఈవో మోర్తా వెంకట కృష్ణమాచార్యులు అన్నారు. సమరసత సేవా ఫౌండేషన్, దేవాదాయ శాఖ సంయుక్త నిర్వహణలో శిక్షణ అందించిన భజన గురువులను బుధవారం సింహగిరిపై సన్మానించారు. విశాఖజిల్లా రూరల్ మండలాలకు చెందిన 20మంది వేర్వేరు గ్రామాలకు చెందిన గురువులకు సింహాచల దేవస్థానం తరఫున ఏఈవో శాలువకప్పి సత్కరించారు.

భూములకు నష్టపరిహారం చెల్లించాలి

ఆనందపురం: మండలంలోని గంభీరం పంచాయతీలో ఏపీఐఐసీకి రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములకు ఇప్పటి వరకు నష్టపరిహారం చేల్లించలేదని, వెంటనే చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రైతులు అధిక సంఖ్యలో ఆందోళన చేపట్టారు. దీంతో తహసీల్దార్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గంభీరం సర్వే నంబరు 141లో 28.52 ఎకరాల భూమిని 136 మంది రైతులు ఎన్నో ఏళ్లుగా సాగులో ఉంటున్నారు.ఆయా భూములను 10 సంవత్సరాల కిందట ఏపీఐఐసీ తీసుకుందన్నారు. అప్పట్లో నష్టపరిహారం అందిస్తామని చెప్పిన అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి నష్ట పరిహారం అందించలేదని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నష్ట పరిహారం అందించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఆకట్టుకున్న దీపాల వినాయకుడు



ఆనందపురం: మండలంలోని గొట్టిపల్లి ఎగువ బీసీకాలనీలో వినాయక ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి దీపాలతో ఏర్పాటు చేసిన వినాయకడు అందరినీ ఆకట్టుకుంది. ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కాలనీకి చెందిన విద్యార్థి బుత్తల సందీప్ నేలపై వినాయకుడి చిత్రాన్ని గీయగా, మహిళలు 516 ప్రమిదలతో దీపాలు వెలిగించారు.

బింద్రానగర్‌లో ప్రభుత్వ భూములు పరిశీలన

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని బింద్రానగర్‌లో ఉన్న ప్రభుత్వ భూములను విశాఖ గ్రామీణ మండల రెవెన్యూ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇక్కడ కొన్ని ప్రభుత్వ స్థలాలపై కొందరు సిట్ బృందానికి ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో వీఆర్వో అప్పారావుతో పాటు సర్వేయర్ తదితరులు బింద్రానగర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. దీనిపై సిట్ అధికారులకు, విశాఖ గ్రామీణ మండలం రెవెన్యూ అధికారులుకు నివేదిక అందించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

రేవిడిలో టీచర్స్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

పద్మనాభం: మండలంలోని రేవిడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో టీచర్స్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ గౌరవాధ్యక్షుడు కంటుబోతు ముత్యాలరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా జడ్పీ పాఠశాల, ఎంపీ పాఠశాల ప్రాంగణాలలో మొక్కలు నాటారు. అనంతరం రేవిడి స్కూల్ కాంప్లెక్సు పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులకు బెల్టు, టైలు, 50మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, 100 మంది విద్యార్థులకు జామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సింహాచలం, ప్రతినిధులు రామకృష్ణ, అరుణజ్యోతి, రిటైర్డు ఎంపీడీవో ఎం.ఎస్.బాపిరాజు, వైసీపీ జిల్లా


ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

సహాయ కార్యదర్శి ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కెరీర్‌పై చర్చాగోష్ఠి

ఆనందపురం: మండలంలోని శొంఠ్యాం వద్ద గల ఎన్.ఎస్.ఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉపాధి కల్పనా విభాగం వారిచే సక్సెస్ ఫుల్ ఇంజనీరింగ్ కెరీర్‌పై చర్చాగోష్ఠి జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎక్సెల్ గ్లోబల్ సొల్యూషన్ (అమెరికా) కంపెనీ హెచ్.ఆర్ మేనేజర్ స్వరూప్ కిషన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యువత జీవిత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఆ లక్ష్యాలను ఛేదించడానికి ఎంచుకున్న కెరీర్‌పై మంచి పట్టు ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రాజశేఖరం, ఉపాధి కల్పనాధికారి చందు, జగన్ శేఖర్, ట్రైనింగ్ విభాగాధిపతి పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులపై అవగాహన సదస్సు

కంచరపాలెం : జీవీఎంసీ పరిధిలో గల అన్ని మున్సిపల్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణపై గురువారం నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అర్బన్ డీఐ కె.సువర్ణ పేర్కొన్నారు. డిజిటల్ తరగతులు ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఒక ఉపాధ్యాయుడు ఈ శిక్షణకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

రసవత్తరంగా నాటక ప్రదర్శనలు

- **దుర్గాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ**
- **ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు**
- **కళాప్రదర్శనలకు ఆదరణ**

సీతంపేట : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక దుర్గాపతి ఆలయం వద్ద ప్రదర్శిస్తున్న ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. బుధవారం సాయంత్రం ప్రదర్శించిన సత్య హరిచంద్ర నాటకం ఎంతో రంజింపజేసింది. ప్రముఖ రంగస్థల నటుగు వంకాయల మారుతీప్రసాద్ ఆధ్వర్యంలో కళాకారులు ఈ నాటకాన్ని రసవత్తరంగా ప్రదరించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఉత్సవ సేవా కమిటీ ప్రతినిధులు ఇమంది రమణ, రాజగోపాల్, రామ్‌దాస్, వెంకటరావు, శంకర్, జగన్నాథరావు తదితరులు ఈ నాటకాల ప్రదర్శనలు చొరవ చూపుతున్నారు. నాటకాల ప్రదర్శనలు తిలకించేందుకు ప్రేక్షకులు సైతం పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. ఒకప్పుడు ఏ ఉత్సవం జరిగినా ప్రధాన ఆకర్షణగా ఉండే రంగస్థల కళా ప్రదర్శనలను చూసేందుకు పెద్దలు, ఆ కళల ప్రాధాన్యం, ప్రత్యేకతల గురించి చిన్నారులకు వివరిస్తున్న దృశ్యాలు ప్రదర్శనల వద్ద కనిపిస్తున్నాయి.

ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో ప్రదర్శించే నాటకాల్లో విజేతలను ప్రకటించి మొదటి బహుమతిగా రూ.15000, ద్వితీయ బహుమతిగా రూ.10,000, తృతీయ బహుమతిగా రూ.5000 నగదు పురస్కారాలను అందజేయనున్నట్టు ఉత్సవ సేవా కమిటీ ప్రతినిధి ఇమంది రమణ తెలిపారు. ఈ నాటక పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గంటా అప్పలనాయుడు, వర్రి అప్పలనాయుడు, కురిటి సత్యం నాయుడు వ్యవహరిస్తున్నారు. వీరికి కో-ఆర్డినేటర్‌గా జోన్-2 జోనల్ కమిషనర్ నల్లనయ్య వ్యవహరిస్తున్నారు.

రోజా మృతిపై జ్యుడిషియల్ విచారణ చేపట్టాలి

జగదాంబ సెంటర్: పద్మనాభం మండలం అనంతవరం గ్రామానికి చెందిన రోజా మృతిపై జ్యుడిషియల్ విచారణ నిర్వహించాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామ శివారులో బావిలో పడి మృతిచెందిన రోజాది హత్యేనని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారుల విచారణ మరోవిధంగా ఉందన్నారు. నిందితులను రక్షించేందుకు సాక్ష్యాలను తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. రోజాను ప్రేమ పేరుతో వేధించిన ముత్తపాటి సంతోష్, అతని స్నేహితులే హత్య చేశారని ఆమె తల్లిదండ్రులు, బంధువులు చెబుతున్నారన్నారు. రోజా మరణంపై జ్యుడిషియల్ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడి అవుతాయన్నారు. సమావేశంలో కల్లుగీత కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగటిరాము, దళిత విముక్తి కన్వీనర్ ఎస్.వెంకటరమణ, రోజా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పీఎస్ నాయుడు


పీఎస్ నాయుడు

అక్కయ్యపాలెం : విశాఖ జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది పీఎస్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డి.వెంకట రమణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాయుడు ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగుతారు. 1994 సంవత్సరంలో న్యాయవాది వృత్తిలో ప్రవేశించిన ఆయన ప్రముఖులు, సినీ దిగ్గజాలు, రాజకీయ నాయకులకు సంబంధించిన పలు కేసుల్లో విజయం సాధించి గుర్తింపు పొందారు. పీఎస్ నాయుడు నియామకం పట్ల విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కృష్ణమోహన్, బీవీఆర్ మూర్తి, సీహెచ్ మాధవిలత, డి.నర్సింగరావు, శిష్టా శ్రీనివాసమూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

'మెడ్‌టెక్' అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలి

సీపీఎం నగర కార్యదర్శి గంగారావు డిమాండ్


గంగారావు

అక్కయ్యపాలెం : విశాఖలో నిర్మిస్తున్న మెడ్‌టెక్ పార్క్ టెండర్ల ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సీబీఐతో విచారణ చేయించాలని సీపీఎం నగర కార్యదర్శి బి.గంగారావు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు పొందిన ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ సాల్వెన్సీ సర్టిఫికేట్ వివరాలు బహిర్గతం చేయడంతో పాటు, మెడ్‌టెక్ వ్యవహారాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన విషయాలు పరిశీలిస్తే అక్రమాలు భారీ స్థాయిలో జరిగినట్లు స్పష్టమవుతోందన్నారు. మెడ్‌టెక్ నిర్మాణాలకు 350 కోట్లు సరిపోతాయని మంత్రి చెప్పారన్నారు. అయితే డీపీఆర్‌లో రూ.750 కోట్లు ఉందని, పర్యావరణ అనుమతులకు పంపిన లేఖలో ప్రాజెక్టు వ్యయం 676 కోట్లుగా ఎందుకు పేర్కొన్నారని ప్రశ్నించారు. ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ వేల కోట్ల రుణాలు తీసుకొని ఎగ్గొట్టిందని ఆరోపించారు. ఆర్‌బీఐ కూడా ఈ సంస్థపై చర్యలు తీసుకోవాలని గత నెలలో ఆదేశించిందని గుర్తు చేశారు. ఈ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారన్నారు. ఇటువంటి సంస్థకు టెండర్లు కట్టబెట్టడం పట్ల అవినీతి జరిగిందని భావిస్తున్నామన్నారు. మెడ్‌టెక్ సీఈవో జితేంద్రశర్మ నియామకం కూడా చట్ట వ్యతిరేకమని పేర్కొన్నారు. తమకు కావాల్సిన పనులు చేయించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు కలిసి ఆయనను సలహాదారుడుగా నియమించారన్నారు. ఆయనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

నాగజెర్రి కలకలం


నాగజెర్రిని పటుకున్న గణేష్

పెందుర్తి : కృష్ణరాయపురం సమీపంలోని ఓ సిమెంట్ గోదాంలో బుధవారం నాగజెర్రి పాము కలకలం రేపింది. లారీలో సిమెంట్ బస్తాలు ఎక్కిస్తున్న కలాసీలు బుసలు కొడుతున్న పామును గుర్తించారు. వెంటనే జెట్టి గణేష్ అలియాస్ స్నేక్ క్యాచర్ గణేష్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న గణేష్ పామును చాకచక్యంగా పట్టుకున్నాడు. సుమారు ఎనిమిది అడుగుల పొడవున్న నాగజెర్రి పామును గణేష్ నిర్జీవ ప్రదేశంలో విడిచిపెట్టాడు.

కొండ చిలువ హతం



ఆరిలోవ: పెదగదిలి జంక్షన్ సమీపంలో సుమారు నాలుగు అడుగుల పొడవున్న కొండ చిలువను బుధవారం సాయంత్రం కొందరు హతమార్చారు. రోడ్డు పక్కన ఆటలాడుతున్న యువకులకు తుప్పల్లో పాము కనిపించింది. వారు కర్రలతో కొట్టి పామును చంపారు.

కమీషన్‌కు కాదేదీ అనర్హం



మహాప్రస్థానం వాహనం

'మహా ప్రస్థానం' సేవలతో వ్యాపారం

మృతదేహాల తరలింపులో దందా

ప్రైవేటు వ్యక్తులతో సిబ్బంది కుమ్మక్కు

పట్టించుకోని ఆసుపత్రి యాజమాన్యం

మహారాణిపేట: కాసుల కోసం కొందరూ దేనిని వదలడం లేదు. ఆఖరికి మృతదేహాలతో కూడా వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వారు, ఇతర కారణాల వల్ల మృత్యువాత పడి పోస్టుమార్టానికి వచ్చిన వారి మృతదేహాలను వారివారి ప్రాంతాలకు ఉచితంగా తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహా ప్రస్థానం వాహనాలను ప్రారంభించింది. ఇందులో భాగంగా నగరంలోని కేజీహెచ్‌కు నాలుగు వాహనాలు కేటాయించింది. ఈ వాహనాల్లో విశాఖతోపాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని ఏ ప్రాంతానికైనా మృతదేహాలను ఉచితంగా తరలిస్తారు. మార్చురీ సహ కేజీహెచ్‌లో వివిధ కారణాల వల్ల మరణించిన వారితో కలిపి రోజుకు పదిహేను వరకు మృతదేహాలు ఉంటున్నాయి. అయితే మహా ప్రస్థానం వాహనాల ద్వారా ఆరు నుంచి ఏడుగురికి మాత్రమే సేవలందుతున్నాయి. మిగిలిన మృతదేహాలను ప్రైవేటు వాహనాల్లోనే తరలిస్తున్నారు. ప్రైవేటు అంబులెన్స్ నిర్వాహకులతో కుమ్మకైన ఆస్పత్రి సిబ్బంది మృతుల కుటుంబీకులకు మాయమాటలు చెప్పి బుట్టలో వేస్తున్నారు. మహా ప్రస్థానం వాహనాలు అందుబాటులో లేవు, అదంతా చాలా తతంగం.. మీకు ఆలస్యమవుతుంది అని ఏవేవో కారణాలు చెప్పి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించేలా చేస్తున్నారు. కమీషన్ కోసం ఆశ పడిన సిబ్బందే ఈ దందా చేస్తున్నారు. మహాప్రస్థానం సేవలు గురించి చాలామందికి అవగాహన లేకపోవడమే సమస్యకు కారణం. ఈ సేవకు సంబంధించిన పోస్టర్‌లు ఆస్పత్రిలో కానీ మార్చురీ వద్ద కాని కనిపించవు. విషయం తెలియక చాలామంది గ్రామీణ ప్రజలు మోసపోతున్నారు. ప్రైవేటు వ్యక్తులకు ఐదు వేలు నుంచి పది వేల వరకు చెల్లిస్తున్నారు. సుదూర ప్రాంతాలకు మరీ ఎక్కువ వసూలు చేస్తున్నారు. అయితే విషయం ఆసుపత్రి యాజమాన్యానికి తెలిసినా చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.

మరో ఐటీ హబ్ 'క్వాంటమ్'

... మొదటి పేజీ తరువాయి

కమిటీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సీసీఐటీఐ) సమావేశంలో దీనిపై కీలక నిర్ణయం తీసుకున్నారు. క్వాంటమ్ హబ్‌లో 12 ఐటీ కంపెనీలకు స్థలం కేటాయిస్తున్నట్టు ప్రాథమికంగా ప్రకటించారు. ఎన్‌ఆర్‌ఐ కంపెనీలతోపాటు హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మారాలని అనుకుంటున్న ఐటీ కంపెనీలకు ఇందులో అవకాశం కల్పించారు. విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న పెనా 4 టెక్ సొల్యూషన్స్ కంపెనీకి కూడా ఇందులో స్పేస్ కేటాయించారు. విశాఖపట్నంలో ప్లగ్ అండ్ ప్లేతో ఐటీ స్పేస్ అనగానే హాట్‌కేక్‌లా అయిపోతోందని ఐటీ రంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు. విశాఖలో స్థలం కోరుతూ 40 కంపెనీలు దరఖాస్తు చేయగా, వాటికోసం కొత్త భవనాలు, స్థలాలు అన్వేషిస్తున్నామని ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఇటీవల టెక్ హబ్‌ను ప్రారంభించిన సమయంల్లో వెల్లడించారు. రాష్ట్రంలో 90 లక్షల చదరపు అడుగుల ఐటీ స్పేస్ కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఒక్క విశాఖలోనే 80 వేల మందికి ఐటీ ఉద్యోగాలు ఇస్తామని కూడా ప్రకటించారు. ఇప్పుడు క్వాంటమ్ హబ్‌లో సుమారు 350 మందికి ఉపాధి లభించనుంది.

పెదలబుడులో మరుగుదొడ్ల నిధులు స్వాహా

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సీపీఎం నాయకులు

విశాఖపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అరకులోయ మండలం పెదలబుడు పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో నిధులు పక్కదారి పట్టాయి. సీఎం చంద్రబాబు నాయుడు దత్తత గ్రామంలో భారీ అవినీతిని సీపీఎం నాయకులు సర్వే ద్వారా గుర్తించారు. దీనిపై బుధవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు లోకనాథం, సురేంద్ర మాట్లాడుతూ, ఉపాధి పథకం టెక్నికల్ అసిస్టెంట్ శెట్టి అశోక్‌కుమార్, విశాఖపట్నంకు చెందిన కె.రవిరాజుకుమార్, గుమ్మ శివకృష్ణ వ్యక్తిగత ఖాతాల్లో

నిబంధనలకు విరుద్ధంగా రూ.3.62 వేల ఉపాధి నిధులు జమ చేశారని తెలిపారు. లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాల్లో జమ కావాల్సిన డబ్బును సదరు వ్యక్తులు దారి మళ్లించారని ఆరోపించారు. గంజాయిగుడలో రూ.1.37 లక్షలు, చినలబుడు పంచాయతీ పరిధిలోని పకనకుడి గ్రామంలో రూ.1.57 లక్షలు, మంజగుడలో రూ.67 వేలు లబ్ధిదారుల ఖాతాలో వేయకుండా టెక్నికల్ అసిస్టెంట్ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. మంజగుడ, పకనగుడ గిరిజనులు 2016లో నిర్మించుకున్న మరుగుదొడ్ల బిల్లులను కూడా వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసుకున్నారని తెలిపారు. పెదలబుడు పంచాయతీలో మరుగుదొడ్లు నిర్మిస్తామని కాంట్రాక్టుకు తీసుకొని పనులు పూర్తి చేయకుండానే నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్టు తమ సర్వేలో గుర్తించామని వారు తెలిపారు. పిట్టమామిడివలస, గోడ్‌గుడ, బిస్టుగుడ, అరకువేలి పరిధిలోని మరుగుదొడ్ల నిర్మాణాల్లో భారీస్థాయిలో అక్రమాలు జరిగినట్టు సర్వేలో తేలిందని చెప్పారు.

విచారణ జరిపిస్తాం: కలెక్టర్

సీఎం దత్తత గ్రామంలో మరుగుదొడ్ల నిధులు స్వాహా ఆరోపణలపై విచారణ జరిపిస్తామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగినట్టు రుజువైతే ఎంతటివారైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై కలెక్టర్ సమీక్ష

విశాఖపట్నం : ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లాలో 96 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తట్టు రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలలు నుంచి 15 ఏళ్ల పిల్లకు విధిగా వేయించాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. మండలాల వారీగా లక్ష్యాలకు అనుగుణంగా పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు

ఆశీల్‌మెట్ట : గొడవ పడుతున్న స్నేహితులను విడిపిద్దామని మధ్యలోకి వెళ్లిన తనపై పీతల సంతోష్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసి గాయపరిచాడని కే.శ్యామ్‌కుమార్ పోలీసులుకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సంతోష్‌ను అరెస్టు చేసిన పోలీసులు అతనిని రిమాండ్‌కు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. శివాజీపాలేంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన శ్యామ్‌కుమార్ (23) ప్రథమా ఆసుపత్రిలో లేబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తునాడు. బుధవారం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన శ్యామ్‌కుమార్ సమీపంలో జరుగుతున్న వినాయక ఉత్సవాల వద్దకు వెళ్లాడు. తన స్నేహితులైన రవి, సంతోష్‌కుమార్ అప్పటికే అక్కడ గొడవ పడుతున్నారు. వీరిద్దరని ఆపుదామని శ్యామ్ కుమార్ ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో శ్యామ్‌కుమార్‌ను సంతోష్ కత్తితో గాయపరిచాడు. అక్కడ ఉన్న వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంవీపీ పోలీసులు కేసు నమోదు చేసుకుని గురువారం సంతోష్‌ను అరెస్టు చేశారు.

జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు సుదర్శన్ అకాల మరణం


సుదర్శన్

విశాఖపట్నం (స్పోర్ట్సు): జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు, రీఫరీ ఎస్.సుదర్శనరావు (52) బుధవారం గుండెపోటుతో మరణించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చార్జిమెన్‌గా పనిచేస్తున్న సుదర్శన్ పలు ఆలిండియా స్టీల్‌ప్లాంట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ టోర్నీల్లో పాల్గొని సంస్థకు గుర్తింపు తీసుకువచ్చారు. అలాగే జిల్లా బాక్సింగ్ రంగానికి విశేష సేవలందించారు. ఆయన మృతి పట్ల జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు ఐ.చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి బి.అప్పన్నరెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు, క్రీడాకారులు సంతాపం ప్రకటించారు.

భార్య మృతికి కారకుడైన భర్త అరెస్టు

ఆశీల్‌మెట్ట : అదనపు కట్నం కోసం వేధించడమే కాక, భార్య ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని ఎంవీపీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆకుల శ్రీరాములు (24) అతని భార్య పైడిరాజు(20)తో కలిసి వెంకోజీపాలెంలోని భూలోకమాత ఆలయం వద్ద ఉండేవాడు. వీరికి నాలుగు నెలల క్రితం వివాహమయ్యింది. శ్రీరాములు తాపీ పని చేస్తుంటాడు, మద్యానికి బానిసైనా శ్రీరాములు అదనపు కట్నం కోసం భార్య పైడిరాజును నిత్యం వేధిస్తుండేవాడు. వేధింపులు తాళలేని పైడిరాజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి మధురవాడకు చెందిన నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు శ్రీరాములను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

వ్యక్తి ఆత్మహత్య

మహారాణి పేట: సంతాన లేమి వల్ల జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ పరిధిలో వుడ్ యార్డు స్ట్రీట్ లో నివాసముంటున్న వానపల్లి శ్రీను కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు అతనికి 15 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. ఎంత ప్రయత్నించినా, ఎందరూ దేవుళ్లను మొక్కుకున్నా పిల్లలు కలగలేదు. దీంతో జీవితం మీద విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దులానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య విద్యలో నిరంతర సాధన అవసరం

వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ బాబ్జి



జ్యోతిప్రజ్వలన చేస్తున్న డాక్టర్ బాబ్జి

మహారాణిపేట: రోగులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడం వల్లే వైద్యునికి సమాజంలో ఉన్నతమెన గుర్తింపు లభిస్తుందని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమిక్ డాక్టర్ కే బాబ్జి అన్నారు. బుధవారం ఆంధ్ర వైద్య కళాశాలలోని వెన్నల ఆడిటోరియంలో ఫ్యూజన్ పేరుతో 95వ బ్యాచ్ వైద్య విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వైద్యవిద్యార్థులకు పుస్తక పఠనంతో వచ్చే విద్యతో పాటు రోగికి చికిత్స అందించడం వలన మరింత జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. వైద్య విద్యలో నిరంతర సాధన అవసరమని, ఎందరో మహనుభావులను ఈ కళాశాల అందించిందని పేర్కొన్నారు. ఆంధ్ర వైద్యకళాశాలలో విద్యను అభ్యసించడం గొప్ప వరమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కిట్స్, డ్యాన్సలు, ఫ్యాషన్ షో, మైమ్, ఇన్‌స్ట్రుమెం టెషన్ తదితర కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున్, జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ జయరాజ్, డాక్టర్ భాగ్యలక్ష్మి విద్యార్థి నాయకులు ప్రభుతేజ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో వైద్య శిబిరం



జిల్లా జడ్జి జ్యోతిర్మయి, అపోలో సీఈవో సందీప్,

ఆరిలోవ: జిల్లా కోర్టులో బుధవారం అపోలో వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితమెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యశిబిరానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీ జ్యోతిర్మయి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా కోర్టులో సామాజిక బాధ్యతగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పలువురు వైద్యులు పాల్గొని బార్ అసోసియేషన్ సభ్యులకు, న్యామూర్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారని అపోలో వైద్యశాల సీఈవో డాక్టర్ సందీప్ చతరత్ తెలిపారు. గుండె వైద్యులు ఎ సురేష్, న్యూరాలజిస్టు రాజేష్, వెంకట్, మెహన రావు, జనరల్, డయాబెటిస్, డాక్టర్ నవీన్ కుమార్ ఈఎన్‌టీ డాక్టర్ సతీష్‌బాబు, సాధారణ వైద్యులు పాల్గొన్నారు.



గణపతికి 108 రకాల స్వీట్స్‌తో నైవేద్యం

వన్‌టౌన్: వన్‌టౌన్ కోత్తరోడ్డు వద్ద నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి బుధవారం 108 రకాల స్వీట్స్‌ను నైవేద్యంగా ఇచ్చారు. పూజ అనంతరం ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

జర్నలిస్టు హెల్త్ కార్డులకు సంప్రతించాలి

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ కింద రూ.1250 చెల్లించి ఇంతవరకు కార్డులు పొందని వారు వెంటనే సంప్రదించాలని జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఉప సంచాలకుడు వి.మణిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డుల స్కీమ్ కింద జిల్లాలో మొత్తం 551 మంది అక్రిడిటేషన్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టుల బీమా కార్డులను కార్యాలయంలో అందజేస్తున్నామని మణిరామ్ తెలిపారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఆయా కార్డులను విశాఖలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగావున్న జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో పొందాలని ఆయన సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ అక్రమాలపై విచారణ నిర్వహించాలి

జన జాగరణ సమితి అధ్యక్షుడు కె.వాసు

జగదాంబ సెంటర్: జూనియర్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అక్రమాలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ నిర్వహించాలని జన జాగరణ సమితి అధ్యక్షుడు కె.వాసు డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇంటర్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఏర్పాటు చేసిందన్నారు. దీని ప్రకారం ప్రతీ రెండేళ్లకు ఒక్కో ఎంపీసీ విద్యార్థికి రూ.3700, బైపీసీ విద్యార్థికి రూ.4100 కళాశాల యాజమాన్యాల అకౌంట్‌లో జమ చేస్తుందన్నారు. విద్యార్థులు ఆయా కళాశాలలకు పలు ఫీజులు పూర్తిగా చెల్లించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో వచ్చిన మొత్తాని ఆ యాజమాన్యాలు విద్యార్థులకు చెల్లించకుండా అక్రమాలకు పాల్పడుతున్నాయన్నారు. స్కాలర్‌షిప్ మొత్తం ప్రభుత్వం ఎంటీఎఫ్‌ల పేరుతో విద్యార్థుల ఖాతాకు నేరుగా జమ చేస్తుందన్నారు. దీనిపై బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జన జాగరణ సమితి కార్యదర్శి దుర్గాప్రసాద్, విద్యార్థులు ఎం.అలేఖ్య, కె.నవ్య, కె.మురళీకుమార్, సాయిసుధీర్, జి.మోహన్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జలసిరికి నాబార్డు నిధులు

జిల్లాకు రూ.10 కోట్లు కేటాయింపు

విశాఖపట్నం,(ఆంధ్రజ్యోతి): జిల్లాలో జలసిరి పథకం కింద రైతులకు రాయితీ రుణ ప్రాతిపదికన సాగునీటి బోర్ల తవ్వకాలకు రూ.10 కోట్లు మంజూరయ్యాయి. నాబార్డు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి విభాగం అమరావతి కార్యాలయం నుంచి జిల్లాకు నిధులు కేటాయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలో ఎన్టీఆర్ జలసిరి పథకం కింద గతేడాది 15 వందల బోర్లు తవ్వాలని భావించారు. బోర్ల తవ్వకాలు ఉపాధి నిబంధనలకు వర్తించవంటూ కేంద్రం నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. దీంతో జిల్లాలో జలసిరి పథకం అమలుకు బ్రేక్ పడింది. ఈనేపథ్యంలో జిల్లా అధికారులు నాబార్డు పథకం కింద జలసిరి బోర్లు తవ్వించేందుకు ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో కొత్తగా ప్రతిపాదించిన 2,500 వ్యవసాయ బోర్లకు నాబార్డునుంచి రూ.10 కోట్లు కేటాయించారు.

ఈఎస్ఐ డైరెక్టర్‌గా రామకోటి



మురళీనగర్: విశాఖపట్నం ఈఎస్ఐ ప్రాంతీయ కార్యాలయం ప్రధాన సంచాలకులుగా బి.రామకోటికి పదోన్నతి కల్పిస్తూ ఈఎస్ఐ కేంద్ర కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ మనీష్‌గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన అదే కార్యాలయంలో సహాయసంచాలకులుగా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

కాకరలోవలో బాలికకు డెంగ్యూ

సింధియా: జీవీఎంసీ 45వ వార్డు కాకరలోవ గ్రామంలో ఎనిమిదేళ్ల బాలికకు డెంగ్యూ వ్యాధి రావడంతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతోంది. కాకరలోవకు చెందిన మూడోతరగతి విద్యార్థిని తరణి(8)కి రెండురోజుల కిందట జ్వరం రావడంతో గాజువాకలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు పరీక్షించి బాలికను నగరంలోని కేజీహెచ్‌కు తరలించారు. ఇక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి డెంగ్యూ సోకినట్టు నిర్ధారించారు. బాలిక కేజీహెచ్‌లో చికిత్స పొందుతోంది.

మీ చిన్నారుల బాధ్యత మీదే



వానాకాలం వ్యాధుల కాలం అంటారు...పైగా పిల్లల విషయంలో ఈ సీజన్ మరీ ప్రమాదకరం. పాఠశాలకు వచ్చివెళ్లే సమయంలో పిల్లలు సాధారణంగా తడుస్తుంటారు. దుస్తులు తడుపుకుంటారు. దీనివల్ల ఎదురయ్యే ఇబ్బందులు వారికి తెలియవు. కావున తల్లిదండ్రులే అప్రమత్తంగా వ్యవహరించి వారిని గైడ్ చేయాలి. లేదంటే రోగాలు చుట్టుముడతాయి.

నక్కపల్లి, ఆగస్టు 30:
వానలు జోరందుకున్నాయి. ముసురుపెట్టే కాలం ఆసన్నమైంది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు జోరుగా కురిసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో పాఠశాలలకు వెళ్లే పిల్లల విషయంలో పెద్దలు అప్రమత్తంగా ఉండాలి. పలు రోగాలు చుట్టుముట్టే కాలం కాబట్టి జాగ్రత్తలతో పిల్లలకు వాటిని దూరం చేయొచ్చు. సీజన్‌లో వారానికి రెండు మూడు రోజులు వర్షం కురిసినా వారమంతా రోడ్లపైనా, గోతుల్లోనూ నీరు నిల్వ ఉంటుంది. అందువల్ల పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఇచ్చే ఆహారం, వారు వేసుకునే బూట్లు, సాక్సులు, వాటర్ బాటిళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి. పరిశుభ్రత పాటించకుంటే బ్యాక్టీరియా వల్ల వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో ఆస్పత్రులకు వెళ్లే రోగుల్లో ఎక్కువగా పాఠశాల వయస్సున్న చిన్నారులే


వర్షంలో బస్సుకోసం ఎదురుచూపు

దుస్తులు తడిసినా ఇబ్బందే

పాఠశాలకు వెళ్లేటప్పుడు, ఇళ్లకు వచ్చేటప్పుడు వర్షం పడుతుంటే చిన్నారులు ఆనందంతో తడుస్తారు. తడిసిన దుస్తులు ఎక్కువ సమయం శరీరంపై ఉంటే చర్మ రోగాలు సోకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రైనోవైరస్, పారామిక్సోవైరస్, బార్డ్‌టెల్లా, డిఫ్తీరియా, బాసిలై వంటి బ్యాక్టీరియా వల్ల పిల్లలకు జలుబు, దగ్గు, గొంతు సంబంధిత వ్యాధులు, ఆకలి మందగించడం, శ్వాసకోశ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. అందువల్ల రోగాల విషయంలో తల్లిదండ్రులే పలు జాగ్రత్తలు తీసుకోవాలి. పాఠశాలకు వెళ్లేటప్పుడే జాగ్రత్తలు చెప్పాలి. వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలి.

వానాకాలంలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తరచూ తడుస్తుంటే జాగ్రత్తలు తప్పనిసరి

రోగాలు చుట్టుముట్టే ప్రమాదాన్ని గమనించాలి

అనుమానం వస్తే వైద్యుని వద్దకు తీసుకువెళ్లాలి

వుంటున్నారు. వారిలో చాలా మంది జ్వరం, చర్మవ్యాధులు, దగ్గు, ఆయాసంతో బాధపడుతున్నవారే.

బూట్లు, సాక్సులను శుభ్రం చేయాల్సిందే

వర్షంలో తడవకపోయినా వర్షం వచ్చినప్పుడు రోడ్లపై నిలిచిపోయిన బురద, వర్షపు నీటిలో నడవడం వల్ల పిల్లల బూట్లు, సాక్సులు తడిచిపోతుంటాయి. వర్షంలో నడిస్తే పూర్తిగా తడుస్తాయి. కొన్నిసార్లు బూట్లలో నీరు నిలిచిపోవడం వల్ల సాక్సులు కూడా తడిచిపోతుంటాయి. ఈ కారణంగా దుర్వాసన వస్తుంది. చర్మవ్యాధులు సోకుతాయి. తడిసిన బూట్లు ఎక్కువసేపు కాళ్లకు ఉండడం వల్ల మైకోస్పోరమ్ ట్రికోఫైటన్, మౌరెల్లా ఫై సెటోమి తదితర సిలీంద్రాలు సోకి కాలివేళ్ల మధ్య, మడమల మధ్య ఎర్రటి మచ్చలు, దురదలు వ్యాపించే ప్రమాదం వుంది. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చు. అందుచేత రోజూ స్కూల్ నుంచి పిల్లలు వచ్చినప్పుడు వారి బూట్లు, సాక్సులను ఉతికి ఆరబెట్టాలి.

లంచ్‌బాక్స్, వాటర్ బాటిళ్లు శుభ్రంగా ఉండాలి

ప్రధానంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఇచ్చే లంచ్‌బాక్సులు, వాటర్ బాటిళ్లపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి. మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలు తినేందుకు ఇచ్చే లంచ్ బాక్సులో ఆహారం,, ఇతర పదార్థాలు నిల్వవుండకుండా ఎప్పటికప్పుడు వేడినీళ్లతో శుభ్రం చేయాలి. వాటర్‌బాటిళ్లు కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. లేకపోతే సాల్మోనెల్లాటైపీ, షిజెల్లా డిసెంట్రియా, ఎంటమీబా హిస్టోలైటికా వంటి బ్యాక్టీరియాల వల్ల హెపటైటిస్ ఏ వైరస్ సోకి తద్వారా జ్వరం, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి తదితర వ్యాధులు సోకే ప్రమాదం వుందని నిపుణులు సూచిస్తున్నారు.

పరిశుభ్రత ఎంతో ముఖ్యం



పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. స్కూల్‌కు వెళ్లి తిరిగి వచ్చే వరకు పరిశుభ్రంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు పాటించాలి. పిల్లలకు జాగ్రత్తలు చెప్పాలి. పిల్లలు ఏ మాత్రం తేడాగా కనిపించినా, ఒంట్లో నలతగా ఉందన్నా తక్షణం వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు ఉంటాయి. వైద్య పరీక్షలు చేయించుకుని మందులు ఉచితంగా పొందాలి.

-డాక్టర్ కిశోర్‌కుమార్, నక్కపల్లి సీహెచ్‌సీ

ఓ అరగంట జాగ్రత్తలు చెప్పాలి



రోజూ ఓ అరగంటపాటు పిల్లలకు ఆరోగ్య విషయాలు చెప్పేందుకు తల్లిదండ్రులు కేటాయించాలి. ఎప్పటికప్పుడు లంచ్‌బాక్స్‌లు, వాటర్‌బాటిళ్లను వేడినీళ్లతో శుభ్రం చేసి ఆరబెట్టాలి. మల,మూత్రాలకు వెళ్లినప్పుడు చేతులు శుభ్రం చేసుకునేలా పిల్లల్లో అవగాహన పెంచాలి. సాధ్యమైనంత వరకూ వేసవి సీజన్‌లో కాచి చల్లార్చిన నీటినే ఇవ్వాలి. స్కూల్ యాజమాన్యాలు కూడా సురక్షితమైన మంచినీటినే పిల్లలకు అందుబాటులో వుంచాలి.

-డి.వి.డి.ప్రసాద్, ఎంఈఓ, నక్కపల్లి



విశ్రాంతి ఉద్యోగి సేవా దృక్పథం

గురువు అవతారమెత్తిన రిటైర్డు ఇంజనీర్



భీమునిపట్నం, ఆగస్టు 30:
ఉద్యోగి అన్నాక పదవీ విరమణ తప్పనిసరి. కానీ విశ్రాంతి సమయాన్ని సద్వినియోగం చేసి పదిమందికీ ఉపయుక్తమయ్యే పని చేయాలన్న ధ్యాస ఉండాలేగాని ఎన్నో మార్గాలు ఉన్నాయి. చేసింది ఇంజనీరింగ్ ఉద్యోగమైనా రిటైర్ అయ్యాక బోధనా రంగాన్ని ఎన్నుకున్నారు పండరీశ్వరనాథ్. పదిమంది పిల్లలకు నాలుగు అక్షరం ముక్కలు నేర్పానన్న సంతృప్తినిస్తోందని చెబుతారాయన. ప్రభుత్వ ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి. అటువంటి పరిస్థితుల నుంచి రిటైర్ అయ్యాక ఎవరైనా విశ్రాంతి తీసుకోవాలని కోరుకుంటారు. కానీ బీహెచ్‌పీవీ, హిందుస్థాన్ షిప్‌యార్డులో ఇంజనీర్ (ప్లానింగ్) పనిచేసి రిటైర్ అయిన గుర్రాల వీరవెంకట పండరీశ్వరనాథ్ బోధనా రంగాన్ని ఎంచుకున్నారు. సేవా దృక్పథాన్ని అలవర్చుకున్నారు. భార్య శకుంతల. ఇద్దరు మగపిల్లలు, ఒక కుమార్తె వేర్వే ప్రాంతాల్లో స్థిరపడడంతో సేవా జీవితం మానసిక ఆనందానికి దోహదపడుతోందంటున్నారు ఈ ఇంజనీర్ మాస్టారు. ఆయనేం చేస్తున్నారో తెలుసుకుందాం.


తాను డెలివరీచేసిన రాణి అవంతిబాయ్ షిప్ ముందు ఇంజనీర్ పండరీశ్వరనాథ్

పత్రికల్లో వచ్చే వార్తల స్ఫూర్తితో...

సేవాభావంతో పనిచేసే వ్యక్తుల కథనాలు పత్రికల్లో వచ్చినప్పుడు చదివి స్ఫూర్తి పొంది సమాజ సేవకు ఉద్యుక్తులయ్యారు. అదే సమయంలో భార్య శకుంతల కూడా పదిమందికీ ఉపయోగపడే పనిచేస్తే సంతృప్తిగా ఉంటుందని ప్రోత్సహించడంతో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నానని పండరీనాథ్ చెబుతారు. సేవా దృక్పథం ఆలోచన రాగానే 2014లో భీమిలిలోని పొట్టిశ్రీరాములు జీవీఎంసీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సింహాచలంను కలిశారు.

పిల్లలకు ఉచితంగా బోధిస్తానని చెప్పి అనుమతి తీసుకున్నారు. 8,9,10 తరగతులకు ఫిజికల్ సైన్స్ బోధించాలని హెచ్‌ఎం కోరడంతో బోధన

పాఠశాలలో ఉచిత బోధన, ట్యూషన్లు చెప్పి సహాయం

అప్పుడప్పుడూ సేవా కార్యక్రమాలు

గుర్రాల వీరవెంకట పండరీశ్వరనాథ్ ఘనత ఇది

ప్రారంభించారు. గత ఏడాది ఆ సబ్జెక్టుకు ప్రభుత్వం టీచర్లను నియమించడం ప్రస్తుతం 7, 8 తరగతులకు సోషల్, ఆరో తరగతికి ఇంగ్లీష్ క్లాసులు చెబుతున్నారు. 'తరగతి గదికి వెళ్లగానే పిల్లలంతా లేచి గుడ్‌మార్నింగ్ చెప్పగానే పట్టరానంత ఆనందం కలుగుతుంది. బోధనలో ఉన్నంత మానసిక ఆనందం మరెందులోనూ కనిపించదు' అంటారు పండరీశ్వరనాథ్. ఓపిక ఉన్నంత వరకు బోధించాలన్నదే నా కోరికని ఆయన ధీమాగా చెప్పారు.

మరిన్ని సేవా కార్యక్రమాలు

కేవలం బోధనే కాకుండా మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. భీమిలి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలసదనంలో అనాథ పిల్లలకు ఆదివారాల్లో హిందీ బోధిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ఇంటివద్ద ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు ట్యూషన్ చెబుతున్నారు. వృద్ధులు, అనాథ బాలలకు అప్పుడప్పుడూ పండ్లు కొని పంచిపెడుతుంటారు. తను బోధిస్తున్న పాఠశాల పిల్లలకు పంక్షన్ల సమయంలో పుస్తకాలు, ఇత బహుమతులు అందిస్తుంటారు.

రూ.లక్ష డిపాజిట్ చేస్తా


భార్య శకుంతలతో పండరీశ్వరనాథ్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న లక్ష రూపాయలు డిపాజిట్ చేయాలని నిర్ణయించా. ఈ నిధిపై వచ్చే వడ్డీతో ఏటా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌పుస్తకాలు, పెన్నులు ఉచితంగా అందజేస్తాను. నేను చేసే ప్రతిపనిలో నా భార్య శకుంతల ప్రోత్సాహం ఉంది. నాకు అందే పింఛన్ కేవలం రూ.2 వేలు మాత్రమే. గ్రాడ్యుటీ, పింఛన్‌లపై వచ్చే వడ్డీ, పిల్లలు నెలనెలా పంపిస్తున్న మొత్తం నుంచి నెలకు దాదాపు రూ.4 వేలు సేవా కార్యక్రమాలకు ఖర్చుచేస్తుంటాను. ఈ పనులు నాకు మానసికంగా ఆనందాన్నిస్తున్నాయి.

-గుర్రాల వి.వి.పండరీనాథ్

పిల్లలకు పాఠాలతో మొదలు

విశాఖ గాంధీగ్రామ్ షిప్‌యార్డు కాలనీలో ఉంటున్న గుర్రాల పండరీశ్వరనాథ్ 2014లో పదవీ విరమణ చేశారు. ఉద్యోగాల కారణంగా పిల్లలు వేర్వేరు ప్రాంతాల్లో షెటిల్ అయ్యారు. వీరు మాత్రం ప్రశాంతంగా ఉంటుందని భీమిలి మండలం నిడిగట్టు పంచాయతీ నేరేళ్లవలస కాలనీలో శేషజీవితాన్ని గడిపేయాలని నిర్ణయించుకున్నారు. పైగా సోదరుడు సత్యనారాయణ కూడా ఆ కాలనీలో ఉండడంతో తోడుగా ఉంటారని భావించి సొంత ఇల్లు నిర్మించుకుని స్థిరపడిపోయారు.



మన శరీరం కూడా ఇంజిన్ లాంటిదే. ఎంతటి సామర్థ్యం ఉన్న ఇంజన్ అయినా అవిశ్రాంతంగా పనిచేస్తే ఏదో ఒక సందర్భంలో మొరాయించడం ఖాయం. శరీరం కూడా అంతే. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే విషయంలో మనసు పాత్ర కీలకం. మనసు ఉల్లాసంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు.

మానసిక అలసటకు గురైన మనిషి శక్తిహీనుడవుతాడు. తీవ్రమైన ఒత్తిడి వల్లే మానసిక అలసట వస్తుంది. అలసటకు గురికావడం అంటే పని సామర్థ్యం దెబ్బతినడమే. దీంతో చిరాకు, కోపం ఎక్కువవుతాయి. ఈ పరిస్థితి మరింత ఒత్తిడికి కారణమై పరిస్థితిని మరింత దిగజార్చుతుంది.


పెరుగుతున్న విశ్రాంతి లేమి కేసులు

రెస్ట్‌లెస్‌నెస్‌తో వైద్యుల వద్దకు పరుగు

మానసిక అలసటతో దెబ్బతింటున్న సామర్థ్యాలు

ఆందోళనతో చుట్టుముడుతున్న ఆరోగ్య సమస్యలు

వృత్తి, ఉద్యోగాలపై అతిగా ఆలోచించడం వల్లే...



యువతకు ఏమైంది?

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
రాహుల్...ఎంవీపీ కాలనీకి చెందిన ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తరచూ గుండెల్లో దడగా ఉండడం, ఊపిరాడక పోవడం చూసి జనరల్ ఫిజీషియన్‌ను కలిశాడు. బీపీ పరీక్ష చేస్తే కాస్త ఎక్కువగా ఉంది. ఈసీజీ చేయిస్తే అంతా బాగానే ఉన్నట్లు తేలింది. దీంతో డాక్టర్ సమస్య ఏమీ లేదని చెప్పాడు. కానీ 'నాకేదో అవుతోంది డాక్టర్' అంటూ రాహుల్ వాపోయాడు. 'నువ్వు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నావయ్యా' అన్ని డాక్టర్ చెబుతున్నా వినడు. నిద్రపట్టడం లేదని, ఓ చోట కుదురుగా ఉండలేకపోతున్నానని, ఏ పనీ చేయబుద్ధి కావడం లేదని చెప్పుకొచ్చాడు. అతని మనోవేదన అంతా సావధానంగా విన్న ఫిజీషియన్ సైక్రియాట్రిస్ట్ వద్దకు పంపిస్తే మంచిదని భావించాడు. దీంతో అసలు విషయం తెలిసింది. వ్యాధి శరీరానికి కాదని, మనసుకని సైక్రియాట్రిస్ట్ నిర్ధారించి కొన్ని టెక్నిక్స్ చెప్పాడు. కొన్నాళ్లకు రాహుల్ మనసు కుదుటపడింది. నగరంలో రాహుల్ లాంటి సమస్య ఎదుర్కొన్న వాళ్లు ఎంతోమంది ఉన్నారు. మానసిక సమస్యలతో అల్లాడిపోతున్నారు. ఇదంతా మానసిక అలసట వల్లేనని నిపుణులు చెబుతున్నారు. విశ్రాంతి లేకపోవడం (రెస్ట్‌లెస్‌నెస్) ప్రధాన కారణమని స్పష్టం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా నగర యువతలో విశ్రాంతి లేమి సమస్య తీవ్రమవుతోందని నిపుణుల అభిప్రాయం. ఉద్యోగులు, విద్యార్థులు అన్న తేడా లేకుండా అందరిలో ఇప్పుడు ఇదే ప్రధాన సమస్యగా మారింది. ముఖ్యంగా పని ఒత్తిడి, ఖాళీ సమయం దొరికినా స్మార్ట్‌ఫోన్‌తో కుస్తీపట్టడం, ఇంటర్నెట్ అతి వినియోగం వంటి సమస్యల వల్ల రెస్ట్‌లెస్‌నెస్ (విశ్రాంతిలేమి) పెరిగిపోతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మానసిక వైద్యుల వద్దకు ఇటీవల కాలంలో ఇటువంటి సమస్యతో వచ్చేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అసలు రెస్ట్‌లెస్‌నెస్ అంటే ఏమిటి? దీని పర్యవసానాలు, నివారణ మార్గాలపై నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

రెస్ట్‌లెస్‌నెస్ అంటే ఏమిటి?

ఒకే అంశం గురించి పదేపదే ఆలోచించడం, దానిపై మనసును కేంద్రీకరించడం వల్ల సదరు వ్యక్తి శారీరకంగా విశ్రాంతి తీసుకున్నా మానసికంగా విశ్రాంతి పొందలేడు. దీనివల్ల మనసంతా బరువుగా, ఒళ్లంతా పీకేసినట్లు ఉంటుంది. ఇలా ఆలోచించడం వల్ల పలురకాలైన మానసిక రుగ్మతల బారిన కూడా పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



అసలు కారణాలు ఇవీ?

రెస్ట్‌లెస్‌నెస్‌కు ప్రధాన కారణం మానసిక ఆందోళనే అన్నది నిపుణుల మాట. ప్రతి పనిలో అభద్రతాభావం, రేపు ఏం జరుగుతుందనే ఆందోళన, భయం ఈ సమస్యకు కారణమవుతుంది. ముఖ్యంగా మూడు రకాలుగా సమస్య తలెత్తే అవకాశం ఉంది. మొదట వ్యక్తి నిర్మాణ లోపం, రెండోది పరిస్థితులు ప్రభావం (ఉదాహరణకు పరీక్షా ఫలితాలు వచ్చే ముందురోజు విద్యార్థిలో కలిగే ఆందోళన, ఎన్నికల ఫలితాలు వచ్చు ముందురోజు రాజకీయ నాయకుడిలో మదిలో రేగే అలజడి), మూడో రకం అనువంశికత. జన్యుపరమైన మానసిక రుగ్మతల వల్ల కలిగే సమస్య. వీటిలో ప్రస్తుతం

భద్రత కొరవడడమూ మరో కారణం

మానసిక నిపుణుల వద్దకు పెరుగుతున్న క్యూ

ఇది భవిష్యత్తుకు మంచిది కాదంటున్న వైద్య వర్గాలు

కొన్ని టెక్నిక్స్‌తో మానసిక అలసట దూరం

మనోల్లాసమే ఆరోగ్యానికి అసలైన మందు



వ్యక్తిత్వ నిర్మాణలోపం వల్ల కలిగే సమస్యే ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

వ్యక్తిత్వ నిర్మాణంలో భాగం

బాల్యంలో పిల్లలు మారాం చేస్తుంటే ఏదో చెప్పి భయపెడు తుంటారు. ముఖ్యంగా బూచోడు వస్తున్నాడని, నిన్ను తీసుకువెళతాడని చెబుతుంటారు. కొంత వయసు వచ్చాక పిల్లలు ఏమైనా తప్పుచేస్తే, నీ మీద నాన్నకు ఫిర్యాదు చేస్తా, టీచర్‌కు చెబుతా అంటూ కొందరు భయపెడుతుంటారు. దీనివల్ల ఆ చిన్ని మనసులో భయంతో పాటు ఏమవుతుందో అనే ఆందోళన కూడా ఏర్పడుతుంది. చిన్న విషయాలకు ఎక్కువగా స్పందించడం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే ఆలోచనా శక్తి తక్కువగా ఉండడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వయసు పెరిగే కొద్దీ, ఎదురయ్యే ప్రతికూల ఘటనలను ఎదుర్కోలేక మానసిక ఒత్తిడికి లోనవుతారు. తర్వాత ఇంకెలాంటి సమస్య తలెత్తుతుందనే ఆలోచన, రేపు ఏం జరుగుతుందోననే అభద్రత అవహిస్తుంది. కొన్ని సందర్భాల్లో అవమాన భారంతో తలమునకలవుతుంటారు. దీంతో రెస్ట్‌లెస్‌నెస్‌కు గురికావడం సహజంగానే జరుగుతుంది.

నగర యువతలోనే ఎక్కువ ఎందుకంటే?

విశ్రాంతి లేకపోవడం (రెస్ట్‌లెస్‌నెస్) అనే సమస్య నగర యువతలోనే అధికంగా కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. అన్ని వయసుల వారిలో ఆందోళన వల్ల తలెత్తే రెస్ట్‌లెస్‌నెస్ సమస్య కనపడుతుంది. కానీ, ఈ మధ్య కాలంలో బాధితుల్లో ఎక్కువ మంది 15 నుంచి 30 ఏళ్లలోపు వారే, నగరంలో ప్రతి పదిమందిలో ఒకరు ఈ సమస్యతో బాధపడుతున్నారని మనస్తత్వ శాస్త్రవేత్తల అధ్యయన సంస్థ నిర్వహించిన సర్వేల్లో తేలిందంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఉద్యోగ భద్రత లేకపోవడం, పోటీలో నెగ్గుకు వస్తామా? లేదా..? అన్న భయం... ఒకవేళ నెగ్గుకు రాలేక పోతేనో, అనుకున్నది సాధించలేకపోతేనో అన్న ఆందోళన మనసును అనుక్షణం తొలచి వేస్తుండడం, ఏ పెద్ద సమస్య వచ్చినా ఎదుర్కోగలను అనే ఆత్మస్థైర్యం లేకపోవడం వంటివన్నీ నగర యువతలో ఆందోళన ఎక్కువ కావడానికి కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

మానసిక అలసటే కారణం



మనోల్లాసమే శారీరక, మానసిక ఆరోగ్యానికి కారణం. అది లేనప్పుడు సమస్య మొదలవుతుంది. ఒకే విషయం గురించి అదే పనిగా ఆలోచించడం వల్ల మెదడులో ఆడ్రనాలిన్ హార్మోన్ ఎక్కువగా విడుదలవుతుంది. అంతేకాకుండా ఈ దీర్ఘాలోచన మూలాన 'సింథసైజ్' అనే ప్రక్రియ వేగవంతమై శరీరంలోని రక్తప్రసరణ పెరగడానికి కారణమవుతుంది. దీంతో గుండెకొట్టుకునే వేగం పెరుగుతుంది. కండరాలు అలసిపోవడం అధికమై రక్తపోటు వచ్చే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఏ పనీ చేయలేరు. శారీరక కదలికలు పెరుగుతాయి. ఓ చోట కూర్చోలేరు. మనసు అల్లిబిల్లిలా తిరుగుతూనే ఉంటుంది. నిద్ర పట్టదు. భయాన్ని ప్రేరేపించే ఏవేవో ఆలోచనలు మనసును చుట్టుముట్టి ఆందోళనకు కారణమవుతాయి. చేసే పనిలో శ్రద్ధ తగ్గడం, ఏ విషయాలపట్ల ఆసక్తి చూపించలేకపోవడం, ఒళ్లంతా చెమటలు పట్టడం, చిన్న పనిచేసినా అలసటగా అనిపించడం, ప్రతి విషయం ప్రతికూలంగా కనిపించడం జరుగుతుంది. ఇవన్నీ రెస్ట్‌లెస్‌నెస్ లక్షణాలుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

యువతలో పెరుగుతున్న ఒత్తిడి



గత కొన్నేళ్లుగా యువత తెలియకుండానే ఒత్తిడిబారిన పడుతున్నారు. జీవితంలో వేగంగా సెటిల్ అయిపోవాలన్న భావనలో కొందరు అలవికాని శ్రమబారినపడి, ఆలోచనలతో ఒత్తిడికి లోనవుతున్నారు. వీటితో పాటు కొన్ని రకాల చెడు అలవాట్లు, కంప్యూటర్, సెల్‌ఫోన్ వంటి వాటి అతి వినియోగం వల్ల విశ్రాంతి లేకపోవడం (రెస్ట్‌లెస్‌నెస్) ఎక్కువవుతోంది. దీనిని కంట్రోల్ చేయడమనేది కొంత వరకు కష్టమనే చెప్పాలి. వ్యక్తిగతంగా ఎవరికి వారు ఆలోచించుకోవడం వల్ల దీనిని నివారించేందుకు అవకాశం ఉంటుంది. క్రానిక్ డిజార్డర్‌లున్నాయి. గత కొన్నేళ్లుగా యువతలో రెస్ట్ లెస్ నెస్, స్ట్రెస్ పెరుగుతోంది. రెస్ట్ లెస్ నెస్ అనేది వ్యాధి రూపంలో వచ్చినట్టు అయితే మందుల రూపంలో నివారణ ఉంటుంది. మెడిటేషన్, యోగా వంటివి దినచర్యలో భాగంగా ఉండడం రెస్ట్‌లెస్‌నెస్‌ను దూరం చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

-డాక్టర్ నాగరాజు, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు

సినిమా గైడ్



- **వివిపి-2 :** శ్రీ వెంకటేశ్వర, గోకుల్, పరమేశ్వరి (కంచరపాలెం)
- **అరున్‌రెడ్డి :** మెలోడి, కిన్నెర, శంకర (గోపాలపట్నం)
- **వివేకం :** శ్రీలీలామహల్, సంగం, కామేశ్వరి, విమ్యాక్స్-3, లక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం)
- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **అనబెల్ :** రమాదేవి (మ్యాట్నీ)
- **లై :** వెంకటేశ్వర
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శ్రీరామ, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా)
- **ఫిదా :** జగదాంబ, సౌజన్య (గోపాలపట్నం)

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం	40	గోరుచిక్కుడు	24
ఆగాకర	70	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	32	కంద	22
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	14	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	20	ఉల్లిపాయలు	26
బరబాటి	26	ఉల్లిపాయలు (దేశీవాళి)	23
బీన్స్	44	టమాటా	34
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	34
బీట్‌రూట్	32	మునగకాయలు (కిలో)	40
వంకాయలు (తెలుపు)	27	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	27	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	30	చిక్కుడు	40
క్యారట్	40	దేవుడు చిక్కుడు	44
క్యాబేజీ	16	పచ్చబఠాని	95
క్యాబేజీ (అరకు)	17	వెల్లుల్లి	55
కాప్సికమ్	38	కాలీఫ్లవర్	32
దొండకాయలు	18	మిర్చి (నలుపు)	38
దోసకాయలు	14	మిర్చి (తెలుపు)	28
కీరదోస	16	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	18

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	100.00	99.00
విత్ స్కిన్	140.00	168.00
స్కిన్ లెస్	165.00	178.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

చోరీలకు పాల్పడుతున్న నలుగురి అరెస్టు

- బస్సులు, ఆటోలో ప్రయాణికు లక్ష్యం
- 24 తులాల బంగారం, రూ.4 వేలు స్వాధీనం

గాజువాక టౌన్ : ఆటో, బస్సుల్లో ప్రయాణికులే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్న నలుగురు పాత నేరస్థులను గాజువాక క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 24 తులాల బంగారు ఆభరణాలు, రూ.4 వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ముగ్గురు మహిళలు ఉండగం గమనార్హం. ఈ కేసుకు సంబంధించి గాజువాక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు వివరాలు వెల్లడించారు.

ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తుండగా బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్టుప్రయాణికుల నుంచి గాజువాక క్రైం పోలీసులకు పలు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశా మేరకు క్రైం పోలీస్‌లు ప్రత్యేక నిఘా పెట్టారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు పోలీసులు జింక్ గేటు వద్ద ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఘంటా నూకరత్నం, ఎం.నాగరాజు, ఎం.భవానీ, ఆర్.దుర్గలను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా గాజువాక, స్టీల్‌ప్లాంట్, పెందుర్తి, విశాఖ నగరం, రూరల్, విజయనగరం తదితర ప్రాంతాల్లో ఆటోలు, బస్సుల్లో ప్రయాణికులను మభ్యపెట్టి నగలు, నగదు చోరీ చేసినట్టు అంగీకరించారు. దీంతో నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ చూపిన క్రైం సీఐ కె.పైడపునాయుడు, ఎస్సైలు ఎన్.అశోక చక్రవర్తి,ఎన్.సునీల్, ఏఎస్సై సూరిబాబు, హెచ్‌సీలు మురళి, వెంకటరావు పీసీలను ఏసీపీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు, స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నగదు; (వెనుక) అరెస్టయిన నిందితులు

దొంగల స్వైరవిహారం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటనలు గతంలో చాలా అరుదు. అయితే కొంతకాలంగా నగరంలో ఇందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. బిహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు చెందిన అంతరాష్ట్ర ముఠాలు నగరంలో హత్యలు, హత్యాయత్నాలు, దోపిడీలకు పాల్పడడం సాధారణంగా మారిపోయింది. బీచ్‌రోడ్డులోని సీ సెల్ అపార్టుమెంట్‌లో వుంటున్న ఒక వ్యాపారి ఇంట్లో రెండు నెలల కిందట జార్ఖండ్‌కు చెందిన ముఠా చొరబడి ఆయన్ను కత్తులతో పొడిచి హత్య చేసింది. ఇంచుమించు అదే సమయంలో ఆరిలోవ బీఆర్‌టీఎస్ రోడ్డుకు ఆనుకుని వున్న ధారపాలెంలోని ఒక ఇంట్లోకి బిహార్‌కు చెందిన ముఠా చొరబడి మహిళను కత్తులు, తుపాకీతో బెదిరించి దోపిడీకి పాల్పడింది. వీటిని మరిచిపోక ముందే ఎల్ఐసీ కార్యాలయంలోని బ్యాంకులో కోల్‌కతాకు చెందిన ఆరుగురు సభ్యుల ముఠా చొరబడి కౌంటర్‌లోని నగదును అపహరించుకుపోయింది. తాజాగా రాజస్థాన్‌కు చెందిన రాకేష్ కిరాయి రౌడీలతో కలిసి తుపాకీ, కత్తులు చూపించి మంగళగిరికి చెందిన బంగారం వ్యాపారి వద్ద మూడు కిలోల ఆభరణాలను దోచుకున్నాడు. నగరంలో వరుసగా జరుగుతున్న ఈ ఘటనలు పోలీసులకు సవాల్‌గా మారగా, నగరవాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఏమాత్రం ఏమరుపాటుగా వున్నా ఎలాంటి ఉపద్రవం ఎదురవుతోందనని భయపడిపోతున్నారు. పగటి పూట ఒంటరిగా బ్యాంకుకు వెళ్లాలన్నా, డబ్బులు డ్రా చేయాలన్నా సాహసించలేని పరిస్థితి ఎదురవుతోంది. పోలీస్ నిఘా తక్కువగా వుండడంతో అంతరాష్ట్ర నేరగాళ్లు నగరాన్ని తమ అడ్డాగా మార్చుకుంటున్నారు. వీరంతా నాటుతుపాకీలు, తల్వార్, కత్తులు వంటి మారణాయాలతో నగరానికి వచ్చి ఏదో ఒక హోటల్ లేదా డార్మెటరీలో బస చేస్తున్నారు. తనిఖీలు అంతంత మాత్రంగా వుండడంతో పోలీసుల కంటపడకుండా తప్పించుకుంటున్నారు. తాము దోపిడీకి పాల్పడేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించి రెక్కీ నిర్వహిస్తున్నారు. అదను దొరకగానే తమ వ్యూహాన్ని అమలుచేసి నగరం నుంచి మాయమైపోతున్నారు. ధారపాలెం దోపిడీ, ఎల్ఐసీ బ్యాంకు దోపిడీ ఘటనల్లో నిందితులు ఇంతవరకూ పోలీసులకు చిక్కకపోవడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.



రౌడీషీటర్లు హల్‌చల్

ఒక వైపు అంతరాష్ట్ర ముఠాల ఆగడాలతో సతమతమవుతున్న పోలీసులకు స్థానికంగా వుండే రౌడీషీటర్లు, అల్లరిమూకలు మరింత ఇబ్బందిగా తయారయ్యారు. హత్యలు, ప్రతీకార హత్యల కోసం రాత్రిపూట కత్తులు, రాడ్లు పట్టుకుని వీధుల్లో హల్‌చల్ చేస్తున్నారు. మూడు నెలల కిందట మహారాణిపేటలో ఐదు పిస్టళ్లు, ఒక తపంచా పట్టుకుని తిరుగుతూ కొంతమంది పోలీసులకు రాత్రిగస్తీలో పట్టుబడ్డారు. వారిని విచారించగా నగరంలో ఎక్కడైనా దోపిడీ చేయాలని వచ్చామని, ఎవరైనా అడ్డుతగిలితే వారి హత్య చేసేయాలన్నది తమ వ్యూహంలో భాగమని విచారణలో వెల్లడించడం పోలీస్ అధికారులను విస్మయానికి గురిచేసింది. తాజాగా పది రోజుల కిందట డాబాగార్డెన్స్ వద్ద రాత్రి గస్తీ నిర్వహిస్తున్న టూటౌన్ పోలీసులకు ముగ్గురు రౌడీషీటర్లు కత్తులు, రాడ్లతో పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అప్పటికి కొద్దిరోజుల కిందట పార్కు హోటల్ వద్ద తమతో గొడవపడిన ప్రత్యర్థి వర్గానికి చెందిన కొంతమందిని హత్య చేసేందుకు బయలుదేరామని వెల్లడించారు. దీంతో వారిపై ఆర్మ్ యాక్ట్ కింద కేసు నమోదుచేసి జైలుకు తరలించారు.

కత్తులు, తుపాకీలతో తిరిగితే కఠిన చర్యలు

- ఏ.నర్సింహమూర్తి, ఈస్ట్ ఏసీపీ



కత్తులు, తుపాకీలతో తిరగడం ఆర్మ్స్ యాక్ట్ కింద తీవ్ర నేరంగా పరిగణిస్తాం. ఈ సెక్షన్ కింద ఏడేళ్ల నుంచి జీవితకాలం జైలు శిక్ష పడవచ్చు. నగరంలో కత్తులు, రాడ్లు, తుపాకీ వంటి మారణాయుధాలతో తిరిగేవారిపై నిరంతర నిఘా పెట్టాం. ఆ క్రమంలో మహారాణిపేటలో తుపాకీ, తల్వార్లతో సంచరిస్తున్న ముఠాను పట్టుకున్నాం. తాజాగా డాబాగార్డెన్స్‌లో మరో స్థానిక ముఠాను పట్టుకున్నాం. రౌడీషీటర్లను ప్రతి ఆదివారం పోలీస్‌స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. వారితో పాటు ఆకతాయిల కదలికలు, సంభాషణలపై కూడా నిఘా పెట్టాం. నేరాలు జరగకుండా వుండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూనే వున్నప్పటికీ అప్పుడప్పుడూ నేరాలు జరుగుతూనే వుంటున్నాయి.



ప్రమాదం జరిగిన స్థలం

రోడ్డు ప్రమాదంలో రామవరం హైస్కూల్ హెచ్‌ఎం మృతి



విజయ్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

పెందుర్తి/ ఆనందపురం : పెందుర్తి- ఆనందపురం ప్రధాన రహదారి పీఎస్ఎల్ కంపెనీ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆనందపురం మండలంలోని రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాపాధ్యాయుడు బోడపాటి డేవిడ్ విజయ్‌కుమార్ మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

పెందుర్తి సమీపంలో వేపగుంటలోని సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటున్న బీడీ విజయ్‌కుమార్ నాలుగేళ్లుగా రామవరం హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అతను విధులకు హాజరయ్యేందుకు బుధవారం ఉదయం ఇంటి వద్ద నుంచి బైక్‌పై వస్తుండగా పీఎస్ఎల్ సమీపంలో ఎదురుగా వచ్చిటాటా ఏసీ వ్యాను ఢీకొంది. అనంతరం బైక్‌తో పాటు విజయ్‌కుమార్ రహదారి పక్కన ఆగిఉన్న లారీ కిందకు దూసుకుపోవడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో విజయ్‌కుమార్ తలకు బలమైన గాయం కావడంతో కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి భార్య వాణి కూడా ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఈ విషయం తెలుసుకున్న రామవరం ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు విషాదంలో మునిగిపోయారు. స్థానిక సర్పంచ్ కె.సీతారామరాజు, పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు హెచ్‌ఎం మృతికి సంతాపం తెలిపారు. పెందుర్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగలు దోపిడీ కేసులో ముమ్మర దర్యాప్తు

నిందితుల కోసం మూడు బృందాలతో గాలింపు

మధురవాడ : పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో మంగళవారం జరిగిన దోపిడీ కేసులో వీలైనంత త్వరగా నిందితులను పట్టుకునేందుకు నగర పోలీస్ యంత్రాంగం ముమ్మురంగా దర్యాప్తు చేస్తున్నది. నగర నేర విభాగం డీసీపీ షిమోషీ బాజ్‌పాయ్ ఆధ్వర్యంలో సీసీ సెల్ ఏసీపీ గోవిందరావు ఈ కేసును ప్రతిష్ఠగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాకేష్‌కుమార్ స్వస్థలం రాజస్థాన్‌తో పాటు ఒడిశా, గుంటూరు జిల్లా మంగళగిరి తదితర ప్రాంతాలకు మూడు బృందాలుగా పోలీసులు పయనమయ్యారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నిందితుడు రాకేష్‌కుమార్ మూడు రోజులు కిందటే దోపిడీకి ముగ్గురు యువకులను ఇతర ప్రాంతం నుంచి తెచ్చినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకడు రాకేష్ సోదరుడు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. అలాగే బాధితుడు వెంకటరమణ వ్యాపార లావాదేవీలపై కూడా పోలీసులు దృష్టిపెట్టారు.

నమ్మకం ఎలా కుదిరింది..?

వెండినగలు వ్యాపారం చేస్తున్నానని తెలిపిన రాకేష్‌కుమార్‌కు బంగారు నగలు వ్యాపారి వెంకటరమణ సుమారు రూ. కోటి విలువైన ఆభరణాలు ఇవ్వడానికి ఉన్న నేపథ్యం కూడా ప్రశ్నార్థకమైంది. వెంకటరమణ ఒక్కడే ఈ నగలును పట్టుకొని గుంటూరు నుంచి విశాఖకు రావడంతో అతడి నేపథ్యాన్ని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కేసును సత్వరం ఛేదించే క్రమంలో ప్రతీ ఆధారాన్ని ఉపయోగించుకుంటున్నారు. త్వరలోనే ఈ కేసులో పురోభివృద్ధి సాధిస్తామని పోలీసు ఉన్నతాధికారులు అంటున్నారు.



తూర్పునౌకాదళం సీ చానల్‌లో స్విమ్మింగ్ చేస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

రైఫిల్ షూటింగ్ చేస్తున్న కేడెట్లు

దేశ రక్షణ కోసం పోరాడుతాం

ఎన్‌సీసీలో క్రమ శిక్షణ, నాయకత్వం, పోరాట పటిమ

శిబిరంలో శిక్షణ ద్వారా ఎంతో నేర్చుకున్నాం

ముగింపు కార్యక్రమంలో కేడిట్ల మనోగతం

మల్కాపురం : క్రమ శిక్షణ, నాయకత్వం, పోరాట పటిమ ఎన్‌సీసీలో చేరడం ద్వారా నేర్చుకున్నామని ఎన్‌సీసీ కేడిట్‌లు చెప్పారు. దేశ రక్షణ కోసం పోరాడాలనే తపన ఉందని, ఎన్‌సీసీలో చేరడం ద్వారా అది మరింత బలపడిందని కేడిట్స్ చెప్పారు. గాజువాక ఆర్టీసీ డిపో సమీపంలో గల బాలాజీ విద్యాపరిషత్ కళాశాలలో పది రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌సీసీ శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ శిబిరంలో ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల నుంచి దాదాపు 600 మంది కేడిట్లు హాజరయ్యారు. వారు తమ అనుభవాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు. ఇక్కడ నిర్వహించిన ఎన్‌సీసీ శిబిరంలో తమ కేడిట్లకు తూర్పునౌకాదళంలో సీ చానల్‌లో నిర్వహించారని, ఈ పోటీలలో చాలా ఉత్సహంగా పాల్గొన్నామని, చెప్పలేని అనుభూతి పొందామని వివరించారు. అంతేకాకుండా రైఫిల్ షూటింగ్ శిబిరంలో కూడా పాల్గొన్నామని తెలిపారు.

ఎంతో నేర్చుకున్నాను..



నేను ఎన్‌సీసీలో చేరి ఏడాది అయింది. ఈ ఏడాదిలో ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా ధైర్యంగా ముందుకెళ్లడం, నాయకత్వం, క్రమశిక్షణతో పాటు ఏ విధంగా వ్యవహరించాలో అన్న అంశంపై ఎంతో అవగాహన వచ్చింది. **-వాసంతి, అనకాపల్లి**

దేశ రక్షణ కోసం పోరాడతా..



నాకు చిన్నప్పటి నుంచి దేశ రక్షణ కోసం పోరాడాలనే తపన ఉండేది. ఇప్పుడు ఎన్‌సీసీ రూపంలో అది దక్కబోతుంది. ఎన్‌సీసీలో చేరడం వల్ల దేశ రక్షణ విభాగంలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందు వల్లే నేను ఎన్‌సీసీలో చేరాను.

-సౌమిత్ర, విశాఖ

అవగాహన కలిగింది



ఎన్‌సీసీ ద్వారా దేశ రక్షణకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కలిగింది. తాను కూడా భవిష్యత్తులో దేశ రక్షకుడిగానే ఎదుగుతాను. నేను ఎన్‌సీసీలో చేరి మూడేళ్లు అవుతోంది. ఈ కాలపరిమిలో ఎంతో నేర్చుకున్నాను.

-మురళీ, అనకాపల్లి

వ్యక్తిత్వం పెరుగుతుంది



ఆంధ్రా 3 బెటాలియన్ భారత దేశాన్ని రక్షించుకోవడానికి ఇదో మార్గం. ఎన్‌సీసీలో చేరడం వల్ల వ్యక్తిత్వం పెరుగుతుంది. నేను...నా దేశం అనే భావన కలుగుతుంది. దేశాన్ని రక్షించుకోవడానికి నేను ఎల్లప్పుడూ ముందుంటాను.

-కేపీజే ప్రకాశ్, విశాఖ



బీచ్ రోడ్డులో కారులపై రంగు పడింది



రంగులు అద్దుకుంటున్న టీయూ-142



కారుపై రంగుపడిన దృశ్యం



కారుపై పడిన రంగును శుభ్రం చేస్తున్న యజమాని

విశాఖపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్‌కే బీచ్ రోడ్డులో మరో ప్రధాన సందర్శనకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఈ రోడ్డులో కురుసుర సబ్‌మెరైన్ సందర్శకుల మన్ననలు పొందింది. సరిగ్గా దానికి అభిముఖంగా టీయూ-142 యుద్ధ విమానం అమరిక పూర్తయింది. రెక్కలు, తోక తదితర భాగాలన్నింటినీ అమర్చేశారు. బుధవారం ఉదయం నుంచి రంగులు వేసే ప్రక్రియ ప్రారంభించారు.

వాహన యజమానుల గగ్గోలు

విమానానికి స్ప్రే పెయింటింగ్ పనులు చేపడుతుండడంతో పరిసర ప్రాంత అపార్ట్‌మెంట్ నివాసుల కారులపై రంగు పడింది. వర్షం మాదిరిగా పెద్ద ఎత్తున రంగు పడడంతో వాటిని శుభ్రం చేసుకోవడానికి వాహన యజమానులు నానా అవస్థలు పడ్డారు. సిబ్బంది ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టకుండా విమానంపై స్ప్రే పెయింటింగ్ వేయడంతో మండిపడుతున్నారు.

కోరుకొండ బుచ్చిరాజుకు సాహితీ పీఠం పురస్కారం

కడప : విశాఖపట్నం జిల్లా అనకాపల్లి పట్టణానికి చెందిన శ్రీశారదా గ్రంథాలయం నిర్వాహకులు, గ్రంథాలయ బంధువు కోరుకుండ బుచ్చిరాజు 2017 జానుమద్ది సాహితీ పీఠం ఆరో పురస్కారానికి ఎంపికయ్యారు. కడపకు చెందిన స్వర్గీయ డాక్టర్ జానుమద్ది హనుమచ్ఛాస్త్రి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన జానుమద్ది సాహితీ పీఠం గ్రంథాలయాల నిర్వహణలో విశిష్టమైన కృషి చేసిన వారికి ఈ అవార్డును బహూకరిస్తుంది. ఈ మేరకు 2017 సంవత్సరానికి కోరుకొండ బుచ్చిరాజుని ఎంపిక చేసినట్లు జానుమద్ది సాహితీ పీఠం సలహాదారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి (ఐఏఎస్), సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానుమద్ది విజయభాస్కర్ ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారం కింద రూ.10 వేల నగదు, జ్ఞాపికతో సత్కరించనున్నారు. కోరుకొండ సుభద్రమ్మ, డాక్టర్ సుబ్బరాజులకు 1944 నవంబర్ 15న జన్మించిన బుచ్చిరాజు విద్యాభ్యాసం అనకాపల్లిలో పీయూసీ వరకు, మద్రాసులో లయోలా కాలేజీలో బీకాం వరకు, విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. 1936లో వీరి తాత మరణాంతరం నెలకొల్పిన శ్రీ శారదా గ్రంథాలయాన్ని 80 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. గత 50 ఏళ్ల నుంచి నిర్వహణ బాధ్యతలు చేపట్టిన బుచ్చిరాజు గ్రంథాలయ జ్యోతి వెలిగిస్తూవస్తూన్నారు. దాదాపు 30 వేల పైచిలుకు గ్రంథాలను సేకరించి విద్య, సాహిత్య, సంగీత ఉపన్యాసాలను నిర్వహిస్తున్నారు. విశాఖ జిల్లా రోటరీ క్లబ్ కార్యదర్శిగా కూడా బుచ్చిరాజు పనిచేసి వివిధ సంస్థలచే సత్కారాలు, ప్రశంసలు పొందారు. గ్రంథాలయ బంధుగా అందరిచే కొనియాడబడే బుచ్చిరాజుకు అక్టోబరు 22న కడపలోని సీపీ బ్రౌన్ స్మారక గ్రంథాలయంలో పురస్కారం అందజేయనున్నారు.





సాగర తీరంలో నిమజ్జనోత్సవం





గజ ఈతగాళ్ల సమక్షంలో నిర్వహణ

పోలీసుల పర్యవేక్షణ

బీచ్‌లో నిర్వాహకుల సందడి

బీచ్ రోడ్డు : నగరంలోని మండపాల్లో వినాయక చవితి నుంచి పూజలు అందుకున్న గణనాథులను నిర్వాహకులు నిమజ్జనోత్సవాలకు సాగర తీరానికి తీసుకు వచ్చారు. నిమజ్జనానికి ముందు గణపయ్యకు హారతలిచ్చి పూజలు చేశారు. గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ సాగరంలో నిమజ్జనాలు చేశారు. సాగరతీరంలో సుమారు 20 మంది గజ ఈత గాళ్లు గణనాథులను వాహనాల నుంచి కిందకు దింపి పూజలు చేసిన అనంతరం నిమజ్జనం చేశారు. జీవీఎంసీ సిబ్బంది పూజా సామగ్రిని బీచ్ నుంచి ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. చిన్న విగ్రహాలను గజ ఈతగాళ్ల స్వయంగా తీసుకెళ్లి సముద్రంలో నిమజ్జనం చేస్తున్నారు. భారీ విగ్రహాలను క్రేన్ సహాయంతో నిమజ్జనం చేస్తున్నారు. బీచ్‌లో భారీగా పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. వారు నిమజ్జనం చేయడానికి వచ్చిన నిర్వాహకులకు తగు సూచనలు అందిస్తూ అప్రమత్తం చేస్తున్నారు.

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?

1. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. **చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. **పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. **ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?**
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. **ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?**
ఎ) హార్వే బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. **భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. **ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?**
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. **తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?**
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. **అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?**
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్



10. **రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?**
ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. **జాతీయ క్రీడా దినోత్సవం?**
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. **ఇటీవల మరణించిన టోని డె బ్రమ్‌కి సంబంధించి సరైనది?**
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. **101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?**
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. **ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?**
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. **ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. **దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?**
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. **ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?**
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. **‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?**
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. **ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?**
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. **దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?**
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. **రైల్వే బోర్డు నూతన చైర్మన్?**
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. **ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?**
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. **తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?**
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. **కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ బచ్చే స్వస్థ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?**
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. **ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?**
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. **ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?**
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. **ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. **జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?**
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. **లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?**
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. **భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?**
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. **ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?**
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా



32. **స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?**
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. **ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?**
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. **2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?**
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. **నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?**
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. **షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?**
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. **2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?**
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. **బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?**
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. **‘జాట్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?**
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. **2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

		13) బి	20) ఎ	27) బి	34) బి
1) సి	7) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
2) డి	8) డి	15) బి	22) బి	29) డి	36) డి
3) బి	9) ఎ	16) బి	23) బి	30) ఎ	37) సి
4) ఎ	10) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
5) ఎ	11) బి	18) సి	25) బి	32) ఎ	39) డి
6) బి	12) డి	19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 173

పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.

అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14

సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29

దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25

వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.

గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి

ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్

అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.

ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి

ఇమెయిల్: recruitment@iiits.in

వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

ఖాళీలు: 5

పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆరోపెడిక్స్ 1)

కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు

అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.

ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న

వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli

ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.

ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ధ్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ప్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ప్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.

ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.

స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఇఎ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఇబి), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ:సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్‌ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్‌ఒ, ఐఎన్‌జెఎస్‌ఒ, ఐఎన్‌పిహెచ్‌ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

నగరంలో జోరువాన

ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

లోతట్టు ప్రాంతాలు జలమయం

పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం


నీట మునిగిన ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు


తాటిచెట్లపాలెంలో...


జోరువానలో.. వాననీటిలో..







ప్రగతి పథంలో ఆర్టీసీ

... మొదటి పేజీ తరువాయి

తీసుకుంటున్నామని రీజనల్ మేనేజర్ జి.సుదేశ్‌కుమార్ తెలిపారు.

పెరిగిన ప్రయాణికుల సంఖ్య

ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో 1036 బస్సులు రోజుకు 3,42,000 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ సుమారు ఆరు లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. గత ఏడాది జనవరి నుంచి ఆగస్టు నెలాఖరు వరకు సగటున రోజుకు 3.2 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించి 5.5 లక్షల మందికి సేవలందించాయి. ఈ ఏడాది ప్రయాణించిన దూరం, ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ఆర్టీసీ ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం వున్నదని రీజియన్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

పెరిగిన ఈపీకే

ఆర్టీసీ విశాఖ రీజియన్ పరిధిలో ఎర్నడ్ పర్ కిలోమీటర్ (ఈపీకే) పెరిగినట్టు అధికారులు లెక్కలు కట్టారు. గత ఏడాది మొదటి ఎనిమిది నెలల కాలానికిగాను సగటున కిలోమీటర్‌కు 24.90 రూపాయల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది సగటున కిలోమీటర్‌కు 28.36 వచ్చింది. అంటే ప్రతి కిలోమీటర్‌కు 3.46 రూపాయలు అదనంగా ఆర్జించింది. దీన్ని 30 రూపాయలకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

పెరిగిన ఓఆర్

ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆక్యుపెన్సీ రేషియో బాగా పెరిగింది. గత ఏడాది మొదటి ఎనిమిది నెలల కాలానికి సగటున ఆక్యుపెన్సీ రేషియో 59 శాతంగా నమోదైంది. ఈ ఏడాది అదే కాలానికి 67 శాతంగా నమోదయ్యింది. దీన్ని 72 శాతానికి పెంచుకోవాలన్నది లక్ష్యంగా నిర్దయించుకున్నట్టు అధికారులు తెలిపారు.

పెరిగిన పార్శిల్ రవాణా ఆదాయం

ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో గత ఏడాది జూన్ ఒకటవ తేదీన పార్శిల్ రవాణా ప్రారంభించింది. మొదట్లో నెలకు సుమారు రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చేది. ఇప్పుడు అది 24 లక్షల రూపాయలకు పెరిగింది. ఒక కేంద్రంతో ప్రారంభమైన పార్శిల్ రవాణా ఇప్పుడు పది కేంద్రాల ద్వారా సాగుతోంది.

నష్టాలను అధిగమిస్తాం

ఆర్టీసీ విశాఖ రీజియన్‌కు వస్తున్న నష్టాలను కనీస స్థాయికి తగ్గించగలిగాం. రోజువారీ ఆదాయం కోటి పది లక్షల రూపాయలకు చేరుకోగలిగినప్పుడు మాత్రమే నష్టాలను అధిగమించి లాభాల బాటలోకి వెళ్లగలుగుతాం. అందుకు అవకాశం వున్న అన్ని ఆదాయ వనరులను వినియోగించుకుంటున్నాం. ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేందుకు ఏమేం చేయాలో అవన్నీ చేస్తున్నాం. ఈ ఏడాది చివరకు నష్టాలను అధిగమించగలమన్న ఆశ వుంది.

జి.సుధేశ్‌కుమార్, ఆర్ఎం, విశాఖ రీజియన్

కనీస చార్జీ ఎఫెక్ట్

ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో కనీస చార్జీని ఐదు రూపాయలకు తగ్గించడంతో ఆర్టీసీ రోజువారీ ఆదాయంలో ఒక టిన్నర లక్షల రూపాయలు పెరిగినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. కనీస చార్జీ సవరణకు ముందు రోజుకు 97.5 లక్షల రూపాయల ఆదాయం వచ్చేది. కనీస చార్జీ ఐదు రూపాయలకు సవరించిన తరువాత రూ.99 లక్షలు వస్తున్నట్టు అధికారులు లెక్కలు తేల్చారు.

సిటీ డైరీ

- ఉదయం 9 గంటలకు ప్రేమ సమాజంలో పలు వైద్యచికిత్సలపై శిక్షణ శిబిరం
- ఉదయం 11 గంటలకు బీచ్‌రోడ్డులో టీవీ 142 యుద్ధ విమానం నేవీ బృందం సందర్శన
- ఉదయం 11 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వంట గ్యాస్ ఎత్తివేతను నిలిపివేయాలని కోరుతూ ఎస్ఐఎఫ్‌డబ్ల్యు నిరసన
- ఉదయం 11 గంటలకు అంబేద్కర్ భవన్‌లో బహుజన సమాజ్‌పార్టీ సమావేశం
- మధ్యాహ్నం 3 గంటలకు కేవీఎం బాలికల ఉన్నత పాఠశాలలో 18వ వార్షికోత్సవం
  సాయంత్రం 6 గంటలకు శ్రీలలితా పీఠంలో కన్యాశుల్కంపై ప్రసంగం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-విజాపుళ్ళ బిందుమాధవ శర్మ



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీపూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీపూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీపూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీపూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500 (పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

ప్రస్తుతం

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సౌరూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 29 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 29 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 29 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: సెప్టెంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 31న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: సెప్టెంబర్ 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 19 తేదీల్లో ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.7	25.8
విమానాశ్రయం	33.2	24.2

గురువారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ బుధవారం ఉదయం 7.30 గంటలకు వాల్తేరులో 78, ఎయిర్ పోర్టులో 79, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 85, ఎయిర్‌పోర్టులో 76 శాతంగా నమోదైంది.

పర్యాటక కేంద్రంగా యారాడ



యారాడ తీరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, పర్యాటక శాఖ అధికారులు

- ఐదెకరాల్లో నిర్మాణాలకు ప్రణాళిక
- మరిన్ని అందాల రూపకల్పనకు చర్యలు
- కలెక్టర్, పర్యాటక అధికారుల పరిశీలన

యారాడ : సహజసిద్ధమైన అందాలతో పర్యాటకులను ఆకట్టుకునే యారాడ అందాలకు మరిన్ని సొబగులు సమకూరనున్నాయి. ఈ గ్రామానికి అనుకొని ఉన్న సముద్ర ఒడ్డు నుంచి సర్వే నంబర్ 53లో ఐదు ఎకరాల స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జోరుగా ఏర్పాట్లు సాగుతున్నాయి.


ఇందులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, పర్యాటక శాఖ అధికారులు, జీవీఎంసీ అధికారులు, గాజువాక తహసీల్దార్ సిబ్బంది బుధవారం యారాడ గ్రామాన్ని దాదాపు మూడు గంటల పాటు పర్యటించి పర్యాటక అభివృద్ధికి అనువైన స్థలాలను పరిశీలించారు. ప్రధానంగా రెండు రహదారులను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

యారాడలో నీరుకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని గతంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ వివిధ కారణాలు కార్యరూపం దాల్చలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం యారాడ పర్యాటకాభివృద్ధిపై దృష్టి సారించడంతో ఈ ప్రాంతం పర్యాటకంగా మరింత ప్రగతి సాధించే అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

అన్ని అందాలే..

యారాడ కొండ నుంచి దిగువకు వెళ్లే వరకు ప్రకృతి అందాలు పర్యాటకులకు పలకరిస్తూనే ఉంటాయి. మల్కాపురం పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న జైయాంధ్రా కాలనీ గ్రామం నుంచి యారాడకు 16 నంబర్ బస్సు లో ప్రయాణిస్తుంటారు. అలాగే ప్రైవేటు వాహనాలపై కూడా వెళ్లవచ్చు. అంతేగాకుండా గాజువాక నుంచి గంగవరం గ్రామం చేరుకొని, అక్కడ నుంచి నేరుగా యారాడ చేరుకునేందుకు చక్కని రోడ్డు సదుపాయం ఉంది. యారాడ గ్రామం నుంచి చూస్తే నీలి సముద్రం, పచ్చటి చెట్లు పర్యాటకులకు స్వాగతం పలుకుతుంటాయి. రాత్రులు యారాడ కొండపై నుంచి దిగువకు చూస్తే పరిశ్రమల వెలుగులు, ధగధగ మెరుపులతో మెరిసే నగరం, దిగువనే ఉన్న పచ్చటి వనం శోభాయమానంగా కనిపిస్తూ ఆకట్టుకుంటాయి. ఇన్ని అందాలు కలిగిన యారాడ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

స్కంద గణపతిగా సంపత్ వినాయకుడు





ఆశీల్‌మెట్ట : వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంపత్ వినాయగర్ ఆరో రోజైన బుధవారం స్కంద గణపతిగా భక్తు లకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషే కాలు, గణపతి హోమం మోహన్‌గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. గురువారం స్వామిని శివపూజ గణపతి అవతారంలో అలంకరించనున్నట్టు ఆలయ ఈవో ఎస్. జ్యోతిమాధవి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త టీఎస్ రాజ్వేరన్, చోలన్‌తో పాటు ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

నృసింహవనంలో సీతాకోకచిలుకల కనువిందు

- ఏపుగా పెరిగిన పూల మొక్కలు
- సందర్శకులకు చక్కని అనుభూతి









సింహాచలం : వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కృష్ణాపురంలోని నృసింహవనంలో సీతాకోకచిలుకలు కనువిందు చేస్తున్నాయి. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ పర్యవేక్షణలో నృసింహవనంలోని నక్షత్రవనంలో అర్బన్ గ్రీనరీ డెవలప్‌మెంట్ విభాగపు సిబ్బంది మురళీకృష్ణ, దేవస్థానం స్థపతులు అమ్మన్‌రాజా, డీవీఎస్‌ఎస్ రాజు (శిల్పిరాజు)లు, డీవీఎస్ రామరాజు (హరి) సీతాకోకచిలుకలను ఆకర్షించేందుకు సుమారు ఆరు మాసాలు శ్రమపడి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని నర్సరీల నుంచి పోటర్‌వీడ్, మిల్క్‌వీడ్, ఉత్తరేణి, కాస్మోస్, లాన్‌టనా, జట్రో ఫా, జర్మన్ చామంతి తదతర పదిరకాల పూల మొక్కలను వనంలో నాటి ప్రత్యేక శ్రద్ధతో సంరక్షిసు_్తన్నారు. ఆ పూల మొక్కలు ఏపుగా పెరగడంతో ప్రస్తుతం ఏ సమయంలో చూసినా నక్షత్రవనంలో అధిక సంఖ్యలో సీతాకోకచిలుకలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దీంతో సందర్శకులు ముచ్చటపడి వీక్షిస్తున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742
వెంకోజీపాలెం	7794831614
బీచ్ రోడ్డు	9393394747
పెదవాల్తేరు	8341850044
ఆరిలోవ	9247894287
విశాలాక్షినగర్	9246778829
రామ్‌నగర్	8341632746
ఆశీల్‌మెట్ట	9394123457
సిరిపురం	9705295939
మద్దిలపాలెం	9704995599

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● విద్యుత్ వైర్లను ఆనుకుని పెరిగిన చెట్ల కొమ్మలు



ఎంవీపీ కాలనీ సెక్టార్-7 లోని 71/ఎ/4/2 విద్యుత్ స్తంభానికి దానికి ఉన్న విద్యుత్తు వైర్లకు పచ్చని చెట్ల కొమ్మలు, తీగలు అల్లుకున్నాయి. వీటి వల్ల తరచూ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. అప్పుడప్పుడు ఇదే స్తంభపై నుంచి పెద్ద శబ్ధంతో నిప్పులు రాలుతున్నాయి. దీనివల్ల స్థానికులు భయపడుతున్నారు. ఇక్కడి విద్యుత్తు స్తంభాన్ని చెట్లుకొమ్మలు, లతలు,తీగలు చుట్టేసిన విషయాన్ని ఏపీఈపీడీసీఎల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సంబంధిత అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- మండ హనుమంతరావు, ఎంవీపీ కాలనీ

జూలో తెల్లపులి పిల్లకు బూస్టర్ డోస్

ఆరిలోవ: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో మే 21న పుట్టిన తెల్లపులి పిల్లకు బుధవారం జూ వైద్యుడు శ్రీనివాస్ బూస్టర్ డోస్ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ పిల్ల ఆరోగ్యంగా ఉంది. పులి పిల్లకు ప్రతి రోజూ కోడిమాంసం అందిస్తున్నట్లు వైద్యుడు తెలిపారు. ప్రస్తుతం పాలు కూడా తాగుతోందని, ఆరు నెలల వరకు తల్లిపాలు స్వీకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం పిల్ల ఎనిమిది కిలోల బరువు ఉన్నట్లు చెప్పారు.

నేడు డిజిటల్ తరగతులపై అవగాహన సదస్సు

విశాఖపట్నం : జీవీఎంసీ పరిధిలో గల అన్ని మున్సిపల్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణపై గురువారం నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అర్బన్ డీఐ కె.సువర్ణ పేర్కొన్నారు. డిజిటల్ తరగతులు ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఒక ఉపాధ్యాయుడు ఈ శిక్షణకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

త్రిముఖగణపతి అలంకరణలో దుర్గాగణపతి



విశాఖపట్నం: స్థానిక ప్రధాన రహదారి సీతంపేట కూడలిలో గల దుర్గాగణపతి ఆలయంలో నిర్వహించే వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గాగణపతిని త్రిముఖ గణపతి రూపంలో సుందరంగా అలంకరించారు. మూడు ముఖాలతో వినాయకుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయ ఈవో శేఖర్‌బాబు పర్యవేక్షణలో ఉదయం నుంచి మహాగణపతి హోమం, దుర్గాగణపతికి పంచామృతాభిషేకం, విభూది, ఫలరసాలతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాగణపతిని గురువారం విద్యాగణపతి రూపంలో అలంకరించనున్నట్టు ఈవో శేఖర్‌బాబు తెలిపారు.

భక్తిప్రపత్తులతో నిమజ్జనోత్సవాలు

సాగరతీరంలో సందడే సందడి...విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి సముద్రంలో కలిపిన నిర్వాహకులు...పలుచోట్ల అన్నసమారాధనలు







రైతుబజార్‌లో వినాయకుడిని ఊరేగిస్తున్న దృశ్యం, బీచ్‌లో నిమజ్జనం చేస్తున్న గజ ఈతగాళ్లు, జోడుగుళ్లపాలెం బీచ్‌లో యువత నిమజ్జనం సందడి

ఎంవీపీ కాలనీ/ ఆరిలోవ/ పెదవాల్తేరు/ విశాలాక్షినగర్: వినాయక నిమజ్జనోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బుధవారం పలు ప్రాంతాల్లో కొలువుదీరిన విగ్రహాలను నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువెళ్లి సముద్రంలో నిమజ్జనం చేశారు. దీంతో బీచ్‌లో నిమజ్జన ప్రాంతాల్లో సందడి నెలకొంది.





సాలిపేట, పెదగదిలి జంక్షన్‌లలో అన్నసమారాధన జరుగుతున్న దృశ్యం

◆ శ్రీసత్యసాయి సేవా సంస్థల యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవ విగ్రహాన్ని సత్యసాయి ప్రేమసదన్ నుంచి ర్యాలీగా తీసుకువెళ్లారు. సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.జి.చలం ర్యాలీని ప్రారంభించారు. చెక్కభజనలు, యువత భజనలు, వేద పఠనం తదితర కార్యక్రమాల అనంతరం ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామివారిని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వి.ఆర్.నాగేశ్వరరావు, రాంప్రసాద్, పి.ఆర్.ఎస్.ఎన్.నాయుడు పాల్గొన్నారు.

◆ రైతుబజార్‌లో కొలువుదీర్చిన విగ్రహాన్ని బుధవారం సాయంత్రం నిమజ్జనం చేశారు. రైతులు, వినియోగదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం బజార్‌లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

◆ ఉషోదయ జంక్షన్‌లో నవ్య ఇన్‌ప్రాకాన్ ప్రాజెక్టు ఇండియా సంస్థ నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ చైర్మన్ మన్యం విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

◆ పెదవాల్తేరు పరిధిలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన విగ్రహాలను బుధవారం భక్తిప్రపత్తులతో నిమజ్జనం చేశారు. నిర్వాహకులు ఊరేగింపుగా విగ్రహాలను సముద్రం వద్దకు తీసుకువెళ్లి నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు.

◆ ఆరిలోవ ప్రాంతంలోని పెదగదిలి, సాలిపేట, చినగదిలి, ఆరిలోవ, రవీంద్రనగర్ తదితర ప్రాంతాల్లో కొలువుదీర్చిన విగ్రహాలను బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద భారీ అన్నసమారాధనలు జరిగాయి. సాలిపేటలోని బాలమురళీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధనలో వార్డు అధ్యక్షుడు ఒమ్మి పోలారావు, అధ్యక్షుడు కొంగరాని అప్పలనాయుడు, కార్యదర్శి ఒమ్మి మోహన్, ఆచారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు వెయ్యిమంది ప్రసాదాన్ని స్వీకరించారు.

◆ పెదగదిలి జంక్షన్‌లో టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బుడుమూరు గోవింద్ సొంత నిధులతో ఏర్పాటుచేసిన అన్నసమారాధనలో వెయ్యిమంది భక్తులు స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

◆ జోడుగుళ్లపాలెం సముద్ర తీర ప్రాంతంలో బుధవారం భారీగా వినాయక నిమజ్జనాలు జరిగాయి. మంగళవారం అనుపు ఉత్సవం నిర్వహించరాదన్న సెంటిమెంట్‌తో చాలామంది బుధవారం ఎంచుకున్నారు. ఒకేరోజు దాదాపు మూడు వందల విగ్రహాలను ఇక్కడంతో తీరంలో నిమజ్జనం చేశారు. ఇక్కడ పోలీసులు 60 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడంతో నిర్వాహకుల నుంచి విగ్రహాలను తీసుకుని వారే సముద్రంలో కలిపేశారు.

◆ విశాలాక్షినగర్ ఉత్తమ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నసమారాధన నిర్వహించారు. దాదాపు వెయ్యిమంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఇరవై సంవత్సరాల నుంచి వినాయక ఉత్సవాలు క్రమం తప్పకుండా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.





నిమజ్జనం ముందు హారతి ఇస్తున్న సత్యసాయి భక్తులు





పెదవాల్తేరు పరిధిలోని రెండు మండపాల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

జూ శాంతి సరోవరానికి జల కళ

మంగళవారం నాటికి రెండడుగుల నీరు చేరిక....బుధవారం వర్షంతో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం

ఆరిలోవ: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలోని శాంతి సరోవరానికి జల కళ వచ్చింది. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల కురిసిన వర్షాలతో గణనీయంగా నీరు చేరింది. ఇటీవల వరకు సరోవరం పూర్తిగా ఎండిపోయి బీటలు వారింది. ఈ రెండు రోజుల వర్షంతో దాదాపు రెండు అడుగుల నీరు చేరింది. బుధవారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురుస్తుండడంతో మరింత నీరు చేరే అవకాశం ఉంది. రిజర్వాయర్‌లో నీరు పెరగడం వల్ల ఈ ప్రాంతంలోని భూగర్భ జలాల మట్టం కూడా పెరిగిందని జూ సిబ్బంది తెలిపారు.



నీటితో కళకళలాడుతున్న జూలోని జలాశయం



పార్కింగ్ వాహనాలకు కాలుష్య సెగ

- జ్ఞానాపురం రైల్వే పార్కింగ్ ప్రదేశంలో రంగు మారుతున్న వాహనాలు
- షెల్టర్ సదుపాయం లేక ఎండ, వానకు పాడవుతున్న వైనం
- పోర్టు కాలుష్యంతో రంగులు వెలుస్తున్న వాహనాలు
- ఆందోళన చెందుతున్న వాహనదారులు



ఎటువంటి షెల్టర్ లేకుండా పార్కింగ్ చేసిన వాహనాలు

జ్ఞానాపురం: జ్ఞానాపురం రైల్వేస్టేషన్ వైపు ఉన్న రైల్వే పార్కింగ్ స్థలంలో వాహనం పెడితే అంతేసంగతులు. ఆ వాహనాలకు కాలుష్య సెగ తగిలి బండి రంగు మారడం ఖాయం. వాహనాలు పార్క్ చేసిన స్థలంలో ఎటువంటి షెల్టరు లేకపోవడంతో ఎండ వానల నుంచి రక్షణ కరువవుతోంది. గట్టిగా ఎండ కాచినా, జోరుగా వర్షం కురిసినా అంతే సంగతులు. ఆ వాహనాలు రంగు వెలవడం ఖాయం. ఈ ప్రాంతం కాలుష్యానికి నిలయం కావడంతో పోర్టు ట్రస్టు, ఏస్సార్ సంస్థలకు చెందిన దుమ్ము ధూళి వాహనాలపై పడుతుంటుంది. దీనివల్ల వాహనాల రంగులు మారిపోతుంటాయి. పోర్టు ట్రస్టుకు సమీపంలో రైల్వేస్టేషన్ ఉండడంతో రసాయన పదార్థాలు గాలికి ఎగిరి ఈ కూడలిలో ఉన్న వాహనాలపై పడుతుంటాయి. ఏస్సార్‌కు చెందిన ఐరన్ ఓర్ కూడా పార్కింగ్ వాహనాల మీదపడుతున్నాయి. కంటికి కనిపించని రీతిలో ఆ రేణువులుండడంతో వాహనదారులు వీటిని గమనించలేకపోతున్నారు. రెండు మూడురోజుల పాటు ఇక్కడ పార్కింగ్‌లో ఉన్న వాహనాలను పరిశీలించిన వారికి అది కనిపిస్తుంటుంది. తెల్లగా ఉన్న వాహనమైతే పాతరంగు కనిపించదు. పైగా అక్కడక్కడ చిన్న మరకలు కూడా ఏర్పడుతుంటాయి. వీటిని నీటితో తుడిచినా మరకలు అలాగే ఉండడంతో సతమతమవుతున్నారు.

మరో వైపు జీఎస్టీ బాదుడు

జ్ఞానాపురం వైపు పార్క్ చేస్తున్న వాహనాల సంఖ్య పెరగడంతో ఈఏడాది వేలం పాట కోట్ల రూపాయల్లో పెరిగింది. మూడేళ్లకు కోటి రూపాయలు దాటిందని అంచనా. దీని ప్రకారం వాహనదారుల నుంచి వసూలు చేసే రుసుమును రెట్టింపు చేశారు. వీటికి అదనంగా 18శాతం జీఎస్టీ జోడించారు. దీంతో వాహనదారుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. ఆరుగంటలకు(జీఎస్టీతో) రూ.11.80 పైసలు, ఆ సమయం దాటితే డబుల్, 24 గంటలయితే రూ.47. గతంలో దీనిలో సగం చెల్లిస్తే సరిపోయేది. ఇక కారుకైతే రోజుకి రూ.65, ఆరు గంటల్లో రూ.18 చెల్లించాలి. ఇంత మొత్తం చెల్లిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు.

షెల్టర్ లేకపోవడమే ప్రధాన సమస్య

రోజురోజుకీ జ్ఞానాపురం స్టేషన్ అభివృద్ధి చెందడంతో ఇటువైపు ప్రయాణించే వాహనదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇక్కడున్న పార్కింగ్ ప్రదేశంలో పెట్టే వాహనాల సంఖ్య కూడా అధికమైంది. అయితే వీటికి సంబంధించిన అధికారులు ప్రైవేటు కాంట్రాక్టరుకు కోట్ల రూపాయలకు వేలం పాటలతో అప్పగించారు. అందుకు అనుగుణంగా వాహనాలకు రక్షణ కల్పించే షెల్టరు సదుపాయం కల్పించలేదు. దీంతో ఇటు వైపు వాహనాలు పార్క్ చేసేవారు అసౌకర్యానికి లోనవుతున్నారు. జోరుగా ఎండ కాచిన సందర్భాల్లో వాహనాలు రంగు వెలసిపోతున్నాయని పలువురు వాపోతున్నారు.



వాహనాలు పార్క్ చేసే స్థలం

నిబంధనలకు అనుగుణంగా పార్కింగ్ ఫీజు



ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వాహనదారుల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నాం. ఫీజు పెంచడం, మరో వెపు షెల్టరు సదుపాయం లేకపోవడంతో పలువురు ద్విచక్రవాహనదారులు ఇక్కడ పార్కింగ్ చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. దీనివల్ల వ్యాపారం జోరుతగ్గింది. ద్విచక్రవాహనాలకు నీడనిచ్చేలా షెల్టరు ఏర్పాటు చేస్తే కాలుష్య సమస్యనుంచి ఉపశమనం కల్గుతుంది.

ఉమామహేశ్వరరావు, పార్కింగ్ నిర్వాహకుడు


పెంచిన ఫీజులకు అనుగుణంగా సదుపాయాలుండాలి



పార్కింగ్ ఫీజు భారీగా పెంచేశారు. అందుకు తగిన రీతిలో వాహనదారులకు కనీస సదుపాయాలుండాలి. ముఖ్యంగా షెల్టరు సదుపాయం ఉంటే వాహనాలకు రక్షణ ఉంటుంది. కాలుష్య సెగలు వాహనాలపై పడే వీలుండదు.

జనార్ధనరావు, ద్విచక్రవాహనదారుడు

రోజుకి రూ.47 అంటే చాలా కష్టం



రోజుకి స్కూటరిస్టు నుంచి 47 రూపాయలంటే చాలా కష్టం. ఒడిసాలో ఉంటున్న నేను రెండు, మూడు రోజులపాటు వాహనం పార్క్ చేస్తుంటాను. మూడు రోజులకు రూ.150 చెల్లించలేక వాహనాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక సతమతమవుతున్నాను. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలి.

నాయక్, ఒడిస్సా, ప్రయాణీకుడు

ప్రజా దర్బార్ ర్యాలీ



పూర్ణామార్కెట్: నగరంలోని 23 వార్డులో టీడీపీ శ్రేణులు ప్రజా దర్బార్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. పార్టీ మహిళా నాయకురాలు కేదారి లక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజాదర్బార్ నిర్వహిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రామారెడ్డితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలయంలో మొక్కను నాటుతున్న అధికారులు

సత్యనారాయణ స్వామి ఆలయంలో వనం-మనం

పూర్ణామార్కెట్: ఇసుకకొండ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో బుధవారం వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థాన ఈవో కె.శిరీష, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులతో కలిసి దేవస్థాన ప్రాంగణంలో వేప, ఉసిరి, జమ్మి తదితర దేవతా వృక్షాలను నాటారు.



స్వచ్ఛ భారత్‌పై నిర్వహిస్తున్న విద్యార్థినులు

ప్రభుత్వ మహిళా కళాశాలలో స్వచ్ఛభారత్

డాబాగార్డెన్స్: విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో బీజేవైఎం నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ఆడారి కిషోర్‌కుమార్ 200వ రోజు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కళాశాల ఆవరణ, పరిసరాలను విద్యార్థినులు, ఉపాధ్యాయులు, బీజేపీ సభ్యులు శుభ్రపరిచారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని ఉపాధ్యాయులు, బీజేపీ సభ్యులు, విద్యార్థినులతో కిషోర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బీజేపీ సౌత్ ఇన్‌చార్జి విజయానందరెడ్డి, బీజేపీ నగర కార్యదర్శి దాముయాదవ్, శ్రీధర్, ప్రసాద్, ప్రశాంత్, వెంకటేష్, అనిల్, రవి, కళాశాల ప్రిన్సిపాల్ రమణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుపల్లికి పలువురి అభినందనలు



వాసుపల్లిని అభినందిస్తున్న దృశ్యం

జ్ఞానాపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంపై నగరంలోని టీడీపీ ప్రతినిధుల్లో హర్షం వ్యక్తమయింది. టీడీపీ నాయకులు బుధవారం జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల వర్తక సంక్షేమ సంఘం ప్రతినిధులు వాసుపల్లి గణేష్‌కుమార్‌ని పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి నిదర్శనమని కొనియాడారు. వాసుపల్లి గణేష్‌కుమార్‌ను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ఇది ప్రజల విజయమని అభివర్ణించారు. ఆయనను అభినందించిన వారిలో కోరుబిల్లి రామచంద్రరావు, కొణతాల వీర్రాజు, కూర్మారావు, కే ప్రసాద్ తదితరులున్నారు.

నేడు రైతు బజార్‌కు శంకుస్థాపన

పూర్ణామార్కెట్: నగరంలోని 26 వార్డులో అధునిక రైతుబజార్ ఏర్పాటుకు గురువారం శంకుస్థాపన చేయనున్నారు. రూ.5.39 కోట్లతో నిర్మించనున్న రైతు బజార్‌కు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ శంకుస్థాపన చేస్తారు. గతంలో జీవీఎంసీ పార్కులో ఉన్న రైతు బజార్‌ను తొలగించిన విషయం విధితమే. దీంతో దుకాణదారులంతా రహదారిపై వ్యాపారాలు చేసుకుంటున్నారు. వారికోసం 5.39 కోట్లతో అత్యాధునిక మార్కెట్‌ను నిర్మించనున్నారు.

ఇరు వర్గాల ఘర్షణ: ఎనిమిది మంది అరెస్టు

మహారాణిపేట: జాలారిపేట వినాయక మండపాల వద్ద ఇరు వర్గాల వ్యక్తులు ఘర్షణ పడడంతో వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సంఘటనలో ఎనిమిది మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.

నలుగురిపై కేసు నమోదు

మహారాణిపేట: వ్యక్తిపై దాడి చేసి గాయపరచిన నలుగురిపై కేసు నమోదు చేసినట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. కోటవీధికి చెందిన సతీష్, లోవరాజు ఎల్లాజీ, రాజు ఈనెల 27న నూకరాజుపై దాడి చేసి గాయపరిచారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు

రోజా మృతిపై జ్యుడిషియల్ విచారణ చేపట్టాలి

జగదాంబ సెంటర్: పద్మనాభం మండలం అనంతవరం గ్రామానికి చెందిన రోజా మృతిపై జ్యుడిషియల్ విచారణ నిర్వహించాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి కోరారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామ శివారున బావిలో పడి మృతిచెందిన రోజాది హత్యేనని బంధువులు ఆరోపిస్తున్నారన్నారు. రోజాను ప్రేమ పేరుతో వేధించిన ముత్తపాటి సంతోష్, అతని స్నేహితులే హత్య చేశారని ఆమె తల్లిదండ్రులు, బంధువులు చెబుతున్నారన్నారు. మృతిపై జ్యుడిషియల్ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయన్నారు. సమావేశంలో కల్లు గీత కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, దళిత విముక్తి కన్వీనర్ వెంకటరమణ, రోజా తల్లిదండ్రులు పాల్గొన్నారు.





చాకలిపేట సమీపంలో కొత్తగా వేసిన రోడ్డు, (పక్కన) రామకృష్ణానగర్‌లోని గతుకుల రహదారి

రోడ్ల మరమ్మతులో వివక్ష

- అధ్వానంగా ఉన్న రోడ్లను పట్టించుకోని అధికారులు
- 12వ వార్డు వాసుల అసంతృప్తి

అక్కయ్యపాలెం : నగర పరిధి పన్నెండో వార్డులోని కొన్ని ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. వీటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నడవాలంటేనే భయంగా ఉంటుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జగ్గారావు బ్రిడ్జి చేపల బజార్, రామకృష్ణానగర్, చాకలిపేట రోడ్లు గోతులుగా తయారైనా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. చాకలిపేట అవతలి ప్రాంతంలో బీటీ రోడ్డు వేశారు. కానీ చేపల బజార్, రామకృష్ణానగర్‌లో రోడ్డు వేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అలాగే గోతులుగా మారిన రోడ్డుపై వర్షం కురిసిన సమయంలో నీరు నిలిచిపోతున్నది. దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. జీవీఎంసీకి అన్ని రకాల పన్నులు చెల్లించినా మరమ్మతుకు గురైన రోడ్లను వేయడం లేదని ఆరోపిస్తున్నారు. రోడ్లు శిథిలావస్థలో చేరుకున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డు వేశారు.. అంతలోనే తవ్వేశారు



పీ అండ్ టీ కాలనీ రోడ్డు మధ్యలో మ్యాన్‌హోల్ వద్ద తవ్వి వదిలిన దృశ్యం

సీతమ్మధార : నగర పరిధి 11వ వార్డు పీ అండ్ టీ కాలనీలో రోడ్డులు వేసి నెల రోజులు కాలేదు. అదే రోడ్డును ప్రస్తుతం తవ్వేస్తున్నారు. రోడ్డు మధ్యలో యూజీడీ మ్యాన్‌హోల్ చుట్టూ తవ్వి వదిలేశారు. దీంతో అటుగా ప్రయాణించే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కొత్తగా వేసిన రహదారులను ఇలా తవ్వడమేమిటని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు వేయడం తవ్వడంతో ప్రజాధనం వృథా చేస్తున్నారని మండి పడుతున్నారు. ప్రణాళికలు లేకుండా రోడ్డు వేయడం వల్లే ఈ సమస్యలు వస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తీసుకుంటే రోడ్డును ఇలా తవ్వవలసిన అవశరం ఉండదని స్థానికులు వాపోతున్నారు.


నేడు డిజిటల్ తరగతులపై అవగాహన సదస్సు

కంచరపాలెం : జీవీఎంసీ పరిధిలో గల అన్ని మున్సిపల్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణపై గురువారం నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అర్బన్ డీఐ కె.సువర్ణ పేర్కొన్నారు. డిజిటల్ తరగతులు ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఒక ఉపాధ్యాయుడు ఈ శిక్షణకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

• వినాయక మండపంలో దీపారాధన



మురళీనగర్ : బృందావన్ పార్కులో వినాయక మండపం వద్ద మహా సహస్ర దీపారాధనలో పాల్గొన్న కమిటీ ప్రతినిధులు



అక్కయ్యపాలెం : లక్ష్మీవినాయక ఆలయంలో హేరంబ గణపతిగా అలంకృతుడైన గణనాథుడు

ఘనంగా గణపతి హోమం

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు పరిధి తుమ్మడిపాలెంలో చైతన్యం కల్చరల్ రీడింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న వినాయక పంచమరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణపతి హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. సాయంకాలం స్వామివారి ఊరేగింపును అంగరంగ వైభవంగా చేపట్టారు. అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, పెద్దలతో పాటు స్థానిక టీడీపీ నాయకులు పోతలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

అలరించిన హరికథాగానం



హరికథాగానం చేస్తున్న నిర్మల భాగవతారిణి

మురళీనగర్ : స్థానిక వాకర్స్ పార్కులో బుధవారం రాత్రి జరిగిన కాళ్ల నిర్మల భాగవతారిణి రామజననం హరికథ గానం శ్రోతలను అలరించింది. చక్కని వాక్రృటిమ, నీతి కథలు జోడించి ఆమె ఆలపించిన హరికథాగానం ఆకట్టుకుంది.

అనంతరం నిర్మల భాగవతారినిని వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు సీహెచ్ కృష్ణమూర్తి, కె.త్రిపురసుందరరావు, బుచ్చయ్య, సత్యనాథం, సీతారాం, ఆదినారాయణ, వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

తాటిచెట్లపాలెం : జాతీయరహదారి పాలిటెక్నికల్ కళాశాల సమీపంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు గాయాలఅయ్యాయి. రోడ్డు దాటుతున్న వృద్ధుడిని తప్పించ క్రమంలో స్కూటరుపై వెళుతున్న రేవతి, లక్ష్మి రోడ్డుపై పడిపోయారు. ప్రమాదానికి గురైన మహిళలను ఆస్పత్రికి తరలించారు. కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

చంద్రన్న పరిహారం పంపిణీ

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 34వ వార్డులోని సత్యసాయినగర్‌లో ఇటీవల మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద మృతుడి భార్య వెంకటలక్ష్మికి రూ.ఐదు వేల పరిహారాన్ని యూజీడీ అధికారులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ వారు అధ్యక్షుడు వాసుపల్లి రాజు, గొలగాని సౌజన్య, సరిపిల్లి నాయుడు, ఎస్.లక్ష్మణరావు, బాబ్జీరావు, నూకరాజు, జి.చంద్రశేఖర్, ఎస్.కె.బాబ్జీ, బీమా ప్రతినిధి ఎస్.మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.



తాటిచెట్లపాలెం : సాక్షి గణపతికి కుంకుమ పూజలు



అక్కయ్యపాలెం : విఘ్నేశ్వర యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి



మద్రిపాలెం : అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ 40వ వార్డు అధ్యక్షుడు ఆదిబాబు



సీతమ్మధార : గాంధీనగర్‌లో అన్నదాన కార్యక్రమంలో వడ్డన చేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నజీర్



శ్రీ లక్ష్మీగణేష్ ఆలయంలో సిద్ధిబుద్ధి గణపతిగా వినాయకుడు

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
98482 12243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● వీధి దీపాలు వెలగడం లేదు



పాతపెందుర్తి శరభయ్యగారి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. వీధి పొడవునా విద్యుత్ స్తంభాలకు ఉన్న దీపాలు వారం రోజుల క్రితం మరమ్మతులకు వచ్చాయి. ఈ విషయంపై జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణా విభాగం వారికి ఫిర్యాదు చేశాం. కానీ ఇప్పటి వరకు వీటిని బాగు చేయలేదు. వీధిలోని లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రి అయ్యేసరికి వీధంతా చీకటి మయంగా తయారవుతుంది. చీకటిగా ఉన్న రోడ్డు నుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో వీధిరోడ్డుమీదకు వచ్చేందుకు స్థానిక మహిళలు, పిల్లలు కూడా భయపడుతున్నారు. జీవీఎంసీ వీధి దీపాల నిర్వాహణా విభాగం అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

– బుద్దా జయ్, పాతపెందుర్తి

గుంతలు కనిపించడం లేదా ?



మండల పరిషత్ కూడలి మలుపు వద్ద గోతులు



బంగ్లా కూడలి వద్ద పరిస్థితి

- వాహనదారుల అవస్థలు
- తరచూ రోడ్డు ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

పరవాడ: మండలంలోని పలు రహదారులు గోతులమయం అయ్యాయి. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక మండల పరిషత్ జంక్షన్ మలుపు వద్ద రహదారిపై ఉన్న గోతులు ప్రమాదకరంగా మారాయి. ఇదే అసలే వై జంక్షన్. లంకెలపాలెం నుంచి పరవాడ వస్తున్న వాహనాలు మలుపు వద్దకు వచ్చే సరికి పరవాడ ఊర్లోకి వస్తాయా లేక బంగ్లా జంక్షన్ వైపు వెళ్తాయో గుర్తించలేని పరిస్థితి ఇక్కడ ఏర్పడింది. రహదారి మధ్యలో గొయ్యి ఉండడంతో వాహనాలు రహదారి మార్జిన్ దాటి వస్తున్నాయి. ఇది ద్విచక్రవాహనదారులకు ముప్పుగా మారింది. బొగ్గు లారీల రాకపోకలే రహదారి దుస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా పరవాడ బంగ్లా కూడలి మలుపు వద్ద కూడా గుంతలు కనిపిస్తున్నాయి. ఇక్కడ కూడా రహదారి మధ్యలో గుంతలు పడ్డాయి. ఈ మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల పరిషత్ జంక్షన్, బంగ్లా జంక్షన్ మలుపుల వద్ద రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గుంతలు కారణంగానే ప్రమాదాలు



మండల పరిషత్ జంక్షన్, బంగ్లా జంక్షన్ మలుపులు వద్ద రహదారిపై ఏర్పడిన గుంతలు కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ప్రజల ప్రాణాలంటే వారికి లెక్కలేదు.

– రొంగలి రమణ

అధికారులు పట్టించుకోవడం లేదు



అధికారుల నిర్లక్ష్యానికి ఈ గుంతల ఉదాహరణ. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతుంది. అయినా అధికారులు స్పందించడం లేదు. రాత్రిళ్లు రాకపోకలు సాగించాలంటేనే భయమేస్తోంది. తక్షణమే చర్యలు తీసుకోవాలి

– వర్రి సుకేంద్ర, స్థానికుడు

ఉపాధ్యాయుని ఉదారత

సొంత నిధులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



జగదీష్ పంపిణీ చేసిన ఎన్ఎన్ఎంస్ పుస్తకాలతో విద్యార్థులు

పెందుర్తి : పాత పెందుర్తిలోని జడ్పీ ఉన్నతపాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చీపురుపల్లి జగదీష్ తన సొంత నిధులు వెచ్చింది పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. రెండు వేల రూపాయలు ఖర్చు చేసి కొనుగోలు చేసి ఎన్ఎన్ఎంఎస్ పోటీ పరీక్ష పుస్తకాలను పాఠశాల హెచ్ఎం నాగమణి చేతులమీదుగా బుధవారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్‌ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతురాజు, రాధాకృష్ణ, శారద, వరలక్ష్మి, మహేష్, రమణారావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పైలా సన్యాసిరాజు

పరవాడ: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపకరిస్తాయని ఎఫ్‌సీఐ కేంద్ర సలహా మండలి సభ్యుడు పైలా సన్యాసిరాజు పేర్కొన్నారు. వినాయక నవరాత్రుల మహోత్సవంలో భాగంగా తాణాం పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. అంతకముందు ఆయన క్రీడాకారులందరినీ పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలు జూనియర్, సీనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో నిర్వహిస్తున్నారు. కాగా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దుంగల మహాలక్ష్మినాయుడు, గొరుపూటి శ్రీనివాసరావు, పైలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి తప్పక గుర్తింపు

పెందుర్తి : అంకితభావంతో పని చేసిన వారికి గుర్తింపు తప్పక లభిస్తుందని పెందుర్తి ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి అన్నారు. మండలంలోని రాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీ అయిన ఐదుగురు ఉపాధ్యాయులను బుధవారం పాఠశాలలో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు సుశీల, నరసింహమూర్తి, కనకారావు, కృష్ణవేణి, సునీతను ఎంపీపీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి నారాయణరావు, హెచ్ఎం రమణారావు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి

పరవాడలో కొత్త నోట్లు



రూ.200, రూ.50 కొత్త నోట్లను చూపిస్తున్న గంగాధర్

పరవాడ: రిజర్వ్ బ్యాంక్ కొత్తగా విడుదల చేసిన రూ.200, రూ.50 నోట్లను పరవాడకు చెందిన కొరుపోలు గంగాధర్ సేకరించారు. కొత్త రూ.200 నోటు ముఖచిత్రంపై ఒకవైపు గాంధీజీ, రెండో వైపు భారతీయ సంస్కృతి చిహ్నమైన సాంచి స్తూపం ముద్రించబడింది. ఈ నోటు కాషాయం రంగులో ఉంది. కొత్త రూ.50 నోటు నీలం రంగులో ఉండి ఒక వైపు గాంధీజీ వెనుక వైపు హంపి వుంది.

ఇలాగైతే విద్యుత్ ఆదా ఎలా ?

నత్తనడకన ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్‌ల పంపిణీ

వేపగుంట : విద్యుత్ ఆదాయే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఎల్ఈడీ బల్బుల పంపిణీ స్థానికంగా సజావుగా జరగడం లేదు. ప్రచార లోపం, అధికారుల పర్యవేక్షణ కొరవడడం వెరసి ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్‌ల కోసం ప్రజలు ముందుకు రావడం లేదు. ఆర్ఆర్‌వీ పురంలోని కరెంట్ ఆఫీసులోని విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రం వద్ద ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్లు పంపిణీకి ఓ కౌంటర్ కూడా పెట్టారు. ఈ కౌంటర్ ద్వారా పంపిణీ చేస్తున్నారు. అయితే ఈవిషయంపై చాలా మందికి అవగాహన లేదు. ఇక్కడ పంపిణీ జరుగుతుందని ప్రచారం లేదు. దీంతో ప్రతి రోజు అరకొరగానే అమ్మకాలు జరుగుతున్నాయి. గతంలో బల్బులు తీసుకువెళ్లిన వారే వేరే కరెంట్ బిల్లుతో వచ్చి మళ్లీ ఫ్యాన్లు, బల్బులు తీసుకువెళుతున్నారు. ఈ విషయాన్ని సిబ్బందే చెబుతున్నారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఎనర్జీ ఎఫిషియన్సీ అనే సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. ఆ సంస్థ స్థానికంగా కొందరి నియమించుకుని ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్లు పంపిణీ చేస్తోంది. ఈపీడీసీఎల్ అధికారులు వారికి వసతి కల్పించి చేతులు దులిపేసుకున్నారు. ఎల్ఈడీల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లందుకు ప్రయత్నం చేయలేదు. ఈ విషయం తమ పరిధిలోకి రాదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కార్యాలయ ఆవరణలో విద్యుత్ ఆదాకు సంబంధించి ఎటువంటి పోస్టర్లు కాని ప్రచార చిత్రాలు కానీ ఎక్కడా కనిపించవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తే వారు ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్‌లు వినియోగిస్తారు. తద్వారా విద్యుత్ ఆదా అవుతుంది.



ఓ గదిలో ఉంచిన ఎల్ఈడీ ఫ్యాన్‌లు, బల్బులు

నవోదయకు ఎంపికైన యోగిత



యోగిత

పరవాడ: గొర్లెవానిపాలెం పంచాయతీ పరిధి బీసీ కాలనీకి చెందిన రాయవరపు యోగిత కొమ్మాదిలోని జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యింది. బాలికకు ఆరో తరగతిలో ప్రవేశం లభించింది. యోగిత తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు, స్థానిక సుమేధ పాఠశాలలో యోగిత 5వ తరగతి వరకు చదివింది. యోగిత నవోదయకు ఎంపిక కావడం పట్ల ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పాఠశాల కరస్పాండెంట్ కామేశ్వరరావు అభినందనలు తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు, అన్న సమారాధనలు

పెందుర్తి : పురుషోత్తపురంలో నిర్వహిస్తోన్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నగర కార్యదర్శి అయిత సింహాచలంనాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బమ్మిడి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లల అప్పలనాయడు తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట : వేపగుంట, ప్రహ్లాదపురం, నాయడుతోట పరిసర ప్రాంతాల్లో బుధవారం వినాయక నిమజ్జనోత్సవం, అన్న సమారాధనలు జరిగాయి. ప్రహ్లాదపురం దరి మోడీ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడు, వరలక్ష్మీనగర్‌లో గాడ్స్ యూత్, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు, వేపగుంట ముత్యమాంబ కాలనీ కొండపైభాగంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

• పాడైన డ్రైనేజీలు, నిలిచిన మురుగు

జీవీఎంసీ 49వ వార్డు పరిధి త్రినాథపురంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడయ్యింది. డ్రైనేజీలకు ఇరువైపులా ఉన్న గట్లు శిథిలమై డ్రైనేజీలోపలికి కూలిపోయాయి. దీంతో డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయి. ఎగువప్రాంతాల నుంచి వచ్చిన మురుగు దిగువకు పోయేందుకు వీలులేకపోవడంతో ఇది ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ఏమాత్రం వర్షం పడినా డ్రైనేజీలు పొంగి మురుగు వీధిరోడ్లమీదుగా ప్రవహిస్తున్నది. డ్రైనేజీలో నెలల తరబడి మురుగు నిలిచిపోవడం వల్ల దీనినుంచి దుర్వాసన వెలువడుతున్నది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. జీవీఎంసీ ప్రజారోగ్య శాఖ వారికి దీనిపై పిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- అప్పారావు, త్రినాథపురం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413



మృతురాలి కుటుంబానికి చంద్రన్న బీమా చెక్కు అందజేస్తున్న గణబాబు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

గోపాలపట్నం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పిలుపునిచ్చారు. స్థానిక లక్ష్మీనగర్‌లో ఇటీవల మృతి చెందిన డోలా లక్ష్మి కుటుంబానికి చంద్రన్న బీమా పథకం ద్వారా మంజూరైన రూ.25 వేల నగదును మృతుడి కుటుంబానికి గణబాబు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు బీమా అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి బొమ్మిడి రమణ, టీడీపీ క్రిస్టియన్ మైనార్టీసెల్ కార్యదర్శి శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటి తీరువా బిల్లులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

మురళీనగర్ : సకాలంలో నీటి బిల్లులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఏఈ సుబ్బారావు వినియోగదారులను కోరారు. జీవీఎంసీ 38, 39, 43 వార్డుల్లో ఆయన బుధవారం పర్యటించి నీటి పన్నుల బకాయిలపై ఆరా తీశారు. ఏళ్ల తరబడి పన్ను చెల్లించని బకాయిదారులను కలిసి ఇప్పటికైనా పన్ను చెల్లించకుంటే కొళాయి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరించారు.

అధ్వానస్థితిలో శివారు కాలనీల రహదారులు



చిత్తడిగా మారిన వైఎస్సార్ నగర్ ప్రధాన రహదారి

నిర్మాణానికి నోచుకోని వైఎస్ఆర్ కాలనీ ప్రధాన రహదారి

గోపాలపట్నం: నగర పరిధి 66వ వార్డు కొత్తపాలెం గ్రామ శివారు వైఎస్సార్ కాలనీ ప్రధాన రహదారి నిర్మాణం జరగకపోవడంతో స్థానికులు చాలా ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. దశాబ్ధంన్నర క్రితం ఏర్పడిన ఈ కాలనీ ప్రధాన రహదారి నేటికీ నిర్మాణం జరగకపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే కాలనీ ప్రజలతో పాటు సమీపంలో ఉన్న జనాలు కూడా ఇబ్బంది పడుతున్నారు.ఈ మార్గంలో కొత్తపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ కూడా ఉండటంతో సబ్‌స్టేషన్‌కు భారీ వాహనాలు వెల్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. వర్షం కురిస్తే రహదారి మరింత చిత్తడిగా మారడంతో స్థానికులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు.అధికారులు,నేతలు దృష్టిసారించి రహదారి నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఈపీఎఫ్ కనీస పింఛను రూ.6500 ఇవ్వాలి

ఎన్ఏడీ జంక్షన్: సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం పెన్షనర్లకు హయ్యర్ పెన్షన్‌ను అమలు చేయాలని సీఐటీయూ నాయకులు జీఎస్ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. పీఎఫ్ కార్యాలయం వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈపీఎఫ్95 పెన్షనర్లకు రూ.2500 లోపు పెన్షన్ అందడంతో వారు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని వివరించారు. 1995 నుంచి వడ్డీతో లెక్కించి పెన్షనర్లకు చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. ఈ మేరకు వైద్య సదుపాయాలతోపాటు రూ.6500 పెన్షన్ అమలు చేయాలని అన్నారు. అందరికీ రెండేళ్ల ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పీఎఫ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెసుధాకరరావు ,నగర అధ్యక్షుడు వై.కృష్ణారావు, జె..కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పింఛనుదారులు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం



సమావేశంలో మాట్లాడుతున్న పేడాడ రమణికుమారి

గోపాలపట్నం: నగర పరిధి 68వ వార్డు ప్రశాంతినగర్‌లో పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పేడాడ రమణికుమారి పర్యవేక్షణలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం జరిగింది. పశ్చిమ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దవళగోపాల్, జి.బాబూరావులను నియమించారు .అదే విధంగా నియోజకర్గంలోని అన్ని వార్డుల అధ్యక్షులను యథాతథంగా కొనసాగిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 68వ వార్డు అధ్యక్షుడు గునిశెట్టి శ్రీనివాస్, స్థానిక నేతలు కె.రామారెడ్డి, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక ఖాళీలు భర్తీ చేయాలని వినతి

విశాఖపట్నం: యూనివర్సిటీల్లోని అధ్యాపక ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఉన్నత విద్యాశాఖ ఛైర్మన్ ఎస్.విజయరాజును వర్సిటీ పరిశోధకులు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం సందర్శనకు వచ్చిన విజయరాజు, వైస్ ఛైర్మన్ పి.నరసింహారావులకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఏపీలో ఫెలోషిప్ లేకుండా పరిశోధనలు చేసే వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున నెలకు రూ.10వేలు అందేలా చూడాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ఛైర్మన్‌ను కలిసిన వారిలో పరిశోధకులు పితానిప్రసాద్, చదువుల ఆశాకిరణ్, దాసరి శ్యామ్‌చంద్రశేషులు ఉన్నారు.



ఉన్నత విద్యాశాఖ ఛైర్మన్‌ను కలసిన పరిశోధకులు



అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాక్సిన్లు వేస్తున్న వైద్య సిబ్బంది

తట్టు ,రుబెల్లా నియంత్రణ వ్యాక్సిన్లు

మల్కాపురం: తట్టు, రుబెల్లా వ్యాధుల నియంత్రణకు వైద్య సిబ్బంది వ్యాక్సిన్‌లు వేస్తున్నారు. దీనిలో భాగంగానే మల్కాపురం ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో అనేక మంది పిల్లలకు వ్యాక్సిన్లు వేశారు. నగరంలో గల ఓ ప్రైవేటు కళాశాల నుంచి నర్సింగ్ విద్యార్థులు ఈ కేంద్రానికి వచ్చి విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త సునీత ఈ వ్యాక్సిన్ల కార్యక్రమానికి వివిధ చోట్ల నుంచి పిల్లలను తీసుకొని వచ్చి వ్యాక్సిన్లు వేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 42వ వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్టు డీఈ రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. వార్డులో ఉన్న స్తంభాల పెయింటింగ్ కారణంగా ఎన్ఏడీ కూడలి, గణేష్‌నగర్, గౌరీనగర్ ,కరాస, న్యూకరాస, సాకేత్‌పురం ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

పారిశ్రామిక ప్రాంతంలో దోమల బెడద

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో పందుల బెడద అధికమవుతున్నది. ఎక్కడబడితే అక్కడే పందులు సంచరిస్తూ ప్రజలను భయాభ్రాంతులకు గురిచేయడంతో పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేస్తున్నాయి. కొంతమంది పందుల వ్యాపారులు మల్కాపురం మరిడిమాంబ ఆలయం వద్ద, ఎస్సీ కాలనీకి అనుకొని ఉన్న పోర్టు స్థలంతోపాటు వివిద ప్రాంతాలలో పందులను విడిచిపెట్టారు. ఈ పందులు గెడ్డలలో, కాలువలలో తిరుగుతూ వీధుల్లో కూడా సంచరిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. పందుల వలన మెదడువ్యాపు వ్యాధి వస్తుందేమోనని ప్రజలు భీతి చెందుతున్నారు. ఇప్పటికే ఎక్కడికక్కడ డెంగ్యూ కేసులు ఎక్కువవుతున్న నేపధ్యంలో ఈ పందుల వలన మళ్లీ మెదడు వ్యాపు వ్యాధి ప్రబలుతుందేమోనని భయంలో ప్రజలు ఉన్నారు. పందుల నివారణకు చర్యలు చేపట్టాల్సిన అదికారులు కూడా కనీసం పట్టించుకోవడం లేదు. గతంలో కోరమండల్ కంపెనీ యజమాన్యం ఫిర్యాదు కూడా చేసింది.

అవగాహనతో సత్ఫలితాలు

ఉక్కు ప్రధాన గేటు వద్ద తగ్గిన వివాదాలు



ప్లాంట్‌లోకి వెళ్తున్న ఉద్యోగులు, కార్మికులు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ప్రధాన గేటు వద్ద గతంలో నిత్యం వివాదాలు చోటుచేసుకోవడంతో ఉక్కు ఉద్యోగులు ఇబ్బందులు పడేవారు. అయితే ఉక్కు అధికారులు ఉద్యోగులకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలు కఠినంగా అమలు చేయడంతో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొంది. సమయం కంటే ముందుగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది గేట్లు వేసేస్తున్నారని కార్మికులు ఆరోపించగా, సమయానికి మాత్రమే గేట్లు వేస్తున్నామని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పేర్కొనేవారు. అయితే సమయానికి గేటు వద్దకు రావాలని, కలర్ జెరాక్స్ పాస్‌లు అనుమతించమని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పదే పదే పేర్కొనటంతో ఇప్పుడు ఉద్యోగులు సమయానికి ముందే గేటు వద్దకు వస్తున్నారు. ముఖ్యంగా ఆలస్యమైతే గేటు వద్ద సిబ్బంది ఉద్యోగి ఐడీ నంబరు నమోదు చేసుకొని సంబంధిత విబాగాధిపతికి పంపడంతో ఇబ్బందులు తలెత్తుతాయని భావించి ఉద్యోగులు సమయానికి ముందే ప్లాంట్‌లోకి చేరుకుంటున్నారు.

జలరక్షణ విధానాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శేషారావు

అగనంపూడి: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ విమెన్, ఇషా వలంటీర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నదుల సంరక్షణపై బుధవారం కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇషా వలంటీర్లు విద్యార్థులకు వివిధ జల సంరక్షణ విధానాలను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జలరక్షణ విధానలు అవలంబించకపోతే భవిష్యత్తులో నీటి సంక్షోభం తప్పదన్నారు. జల రక్షణ విధానాలను ప్రతిఒక్కరూ పాటించాన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శేషారావు మాట్లాడుతూ నీటి సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో డీన్ పీఎస్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

గాజువాక టౌన్: ఎస్ఏఎస్ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో ఇటీవల ఒలింపియడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో గాజువాక విజ్ఞాన్ స్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఎల్.రాఘవి మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో పదవ తరగతి విద్యార్థి ఎం.శిరీష మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ ముక్తార్ ఆలీ, ప్రిన్సిపాల్ కాషర్ పరర్‌వీణ్‌లు విద్యార్థులను అభినందించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



విజేతలతో హెచ్ఎం కాశీవిశ్వేశ్వరరావు

కూర్మన్నపాలెం: క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కణితి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కణితి పాఠశాలలో బుధవారం మేజిక్ బస్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు త్రోబాల్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏవీ రమణమూర్తి, ఎం.మన్నాజీ, భావనారుషి, శంకరరావు, సర్ఫాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

నడుపూరులో కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు



మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

పెదగంట్యాడ: కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు నడుపూరులో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గాన్ని బ్లాక్-1, బ్లాక్-2గా విభజించామన్నారు. బూత్ కమిటీలను నియమించామన్నారు. కార్యక్రమంలో వర్మ, తమ్మినాయుడు, గుడివాడ అమ్మన్న, ఉరుకూటి అప్పలనాయుడు, మంత్రి శంకరనారాయణ, మంత్రి మూర్తి, జెర్రిపోతుల ముత్యాలు, ఈటి శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని సామాజిక భవనం



దానబోయినపాలెంలో సామాజిక భవనం

అగనంపూడి: దానబోయినపాలెంలో నిర్మాణం చేపట్టిన సామాజిక భవనం ప్రారంభానికి నోచుకోలేదు. భవనం నిర్మాణం పనులు పూర్తి చేసుకొని సుమారు ఏడాది గడుస్తున్నా ప్రారంభించక పోవడంతో సేవలు అందుబాటులో లేకుండాపోయాయి. నిర్మాణ పనుల్లో జాప్యం జరిగినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవతో పనులు పూర్తి చేశారు. భవనానికి తలుపులు బిగించి వుండడడం, వాడుకలో లేకపోవడంతో చెదలుపడుతున్నాయి. ఇప్పటికే చాలరోజులు గడిచిపోవడంతో భవనం మరమ్మతులకు గురయ్యే అవకాశం వుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి భవనాన్ని ప్రారంభించాలని కోరుతున్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9397870137 ikm.krishnamurty@gmail.com

రోడ్డుపైనే మురుగు

రాచాలమ్మకాలనీ వీధిరోడ్డులో మురుగు ప్రవహిస్తున్నంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. కాలనీలో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ సిస్టమ్ సరిగా లేదు. అది కూడా జామ్ కావడం వల్ల మేన్‌హోల్ నుంచి మురుగు వెలికి వచ్చేస్తున్నది. ఇది రోడ్డు పొడవునా ప్రవహించడం వల్ల వీధి రోడ్డు నుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. దీని నుంచి విపరీతమైన దుర్వాసన వెలువడి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులు దోమకాట్లకు గురవుతున్నారు. జీవీఎంసీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

స్థానికులు, రాచాలమ్మ కాలనీ

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

కనీస సౌకర్యాలు లేని క్యాష్ కౌంటర్



ఆటోనగర్‌లోని ఏపీఈపీడీసీఎల్ క్యాష్ కౌంటర్ వద్ద కనీస సౌకర్యాలు లేవు. పారిశ్రామిక ప్రాంతానికి చెందిన విద్యుత్తు వినియోగదారుల్లో ఎక్కువ మంది ఇక్కడే విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నారు. క్యాష్ కౌంటర్ నిత్యం రద్దీగా ఉంటుంది. విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. అదీకాకుండా దూర ప్రాంతాలను ఎక్కువమంది మహిళలు నడుచుకుంటూ ఈ కౌంటర్‌కు వస్తున్నారు. వీరు సేద తీరేందుకు కాసింత నీడకాని, తాగేందుకు నీరు కాని లేదు. ఏపీఈపీడీసీఎల్ అధికారులకు పలుమార్లు ఈ విషయం తెలియజేశాం. విద్యుత్తు వినియోగదారులకు కనీస వసతులు కల్పించాలని కోరాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నాం

కె.రమేష్, పెదగంట్యాడ

భయపెడుతున్న వీధి కుక్కలు



జీవీఎంసీ 53వ వార్డు పరిధి కూర్మన్నపాలెం దరి సంతమామిడి తోటకాలనీలో వీధి కుక్కల ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. పదుల సంఖ్యలో కుక్కలు వీధుల్లో గుంపులుగా తిరుగుతున్నాయి. స్థానిక మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. కాలనీలోని పాఠశాల, దేవాలయం ఆవరణల్లో ఇవి ఎక్కువగా ఉంటున్నాయి. పాఠశాలకు వెళ్లేందుకు పిల్లలు, ఆలయానికి వెళ్లేందుకు స్థానికులు భయపడుతున్నాయి. గుంపుగా ఎవరిమీద పడి కరుస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని నెల రోజుల క్రితం జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని వీటిని నియంత్రించాలని కోరుతున్నాం

షణ్ముఖరావు, సంతమామిడితోట కాలనీ

సినిమా గైడ్

కన్య స్ర్కీన్ 1: ఫిదా
స్ర్కీన్-2: విపూరం
శ్రీకన్య స్ర్కీన్-3: ఆనందో బ్రహ్మ
విశేష్: ప్రతిక్షణం;
లక్ష్మి: అర్జున్ రెడ్డి
లక్ష్మీకాంత్: నిన్ను కోరి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): అర్జున్‌రెడ్డి
అరుణ(పెదగంట్యాడ): వివేకం
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): వివేకం
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): వివేకం
ఎస్‌టీబీఎల్ స్ర్కీన్1: నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో);
స్ర్కీన్2: ఆనందోబ్రహ్మ (2 షోస్), అర్జున్‌రెడ్డి (2 షోస్)
స్ర్కీన్3: వివేకం

సీఎం సహాయ నిధి చెక్ అందజేత


చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎంవీపీ కాలనీ: బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న బత్తుల మహేశ్వరి అనే బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.4 లక్షల ఆర్థిక సహాయం చెక్‌ను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు బుధవారం అందజేశారు. బాధితురాలు మహేశ్వరికి చెక్ అందజేసి రోగం నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అధ్యాపక ఖాళీలు భర్తీ చేయాలని వినతి


ఉన్నత విద్యాశాఖ చైర్మన్‌ను కలిసిన పరిశోధకులు

ఎంవీపీ కాలనీ: యూనివర్సిటీల్లోని అధ్యాపక ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఉన్నత విద్యాశాఖ చైర్మన్ ఎస్.విజయరాజును వర్సిటీ పరిశోధకులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సందర్శనకు వచ్చిన విజయరాజు, వైస్ చైర్మన్ పి.నరసింహారావులకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఏపీలో ఫెలోషిప్ లేకుండా పరిశోధనలు చేసే వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున నెలకు రూ.10వేలు అందేలా చూడాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. చైర్మన్‌ను కలిసిన వారిలో పరిశోధకులు పితానిప్రసాద్, చదువుల ఆశాకిరణ్, దాసరి శ్యామ్‌చంద్రశేషులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తక్షణం మార్చండి

కార్యకర్తను ఆదేశించిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్



కార్యకర్తతో మాట్లాడుతున్న సూపర్‌వైజర్

వెంకోజీపాలెం: కేఆర్ఎం కాలనీ-4 అంగన్‌వాడీ కేంద్రాన్ని మరో కొత్త భవనంలోకి మూడు రోజుల్లోగా మార్చాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సెక్టార్-2 సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆదేశించారు. 'ఇరుకు గదిలో అంగన్‌వాడీ కేంద్రం' శీర్షికతో మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించి బుధవారం కేంద్రాన్ని సందర్శించారు. ఇరుకుగదిలో కేంద్రాన్ని నడపవద్దని, మూడు రోజుల్లోగా విశాలమైన ఇంటిని అద్దెకు తీసుకుని అందులోకి మార్చాలని ఆదేశించారు. కనీస సౌకర్యాలు లేనిచోట కేంద్రాన్ని నడిపితే సహించేది లేదని హెచ్చరించారు.

నాయిబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

విశాఖపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నాయీబ్రాహ్మణ సంఘం కార్యవర్గ ఎన్నిక మంగళవారం చినవాల్తేరులోని యాదవ సామాజిక భవనంలో నిర్వహించినట్లు సంఘం వాల్తేరు జోనల్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 17, 18 వార్డులకు సంబంధించి ఎన్నిక నిర్వహించామని పేర్కొన్నారు. కన్వీనర్‌గా కూర్మాపు కనకారావు, అధ్యక్షునిగా చింతపల్లి సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీగా కె.వి.ఎస్.వరప్రసాద్, కార్యదర్శిగా కూర్మాపు మల్లికార్జునరావు, ట్రెజరర్‌గా ఎన్.వెంకటరమణ, సబ్ ట్రెజరర్‌గా గూడపువలస నారాయణరావు ఎన్నికయ్యారు.

ఇదేంది సారూ... ఇట్టా వదిలేశారు!


తవ్వేసిన రోడ్డు అంచు

అర్ధాంతరంగా ఆగిన విశాఖవేలి రోడ్డు విస్తరణ పనులు... మోక్షం ఎప్పుడో?

రోడ్డు అటూ ఇటూ తవ్వేయడంతో ప్రయాణానికి ఇబ్బందులు

విశాలాక్షినగర్/సాగర్‌నగర్: విశాలాక్షినగర్ రహదారికి మోక్షం దొరికేటట్లు కనిపించడం లేదు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి రోడ్డు అంచున గోతులు తవ్వాక వదిలేశారు. దీంతో వాహన చోదకులకు ప్రయాణ సందర్భంగా చుక్కలు కనిపిస్తున్నాయి. సీతకొండ రిజర్వ్ ఫారెస్టు, ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాల ప్రహరీకి మధ్యన బీచ్ రోడ్డును, జాతీయ రహదారిని కలుపుతూ ఈ రోడ్డువుంది. జాతీయ రహదారి నుంచి వచ్చేటప్పుడు విశాఖ వేలీ పాఠశాల వరకు పర్వాలేకున్నా, ఆ తర్వాత మాత్రం అటవీ ప్రాంతమే. ఓ వైపు కొండవాలు, మరోవైపు దట్టమైన అటవీ ప్రాంతం మధ్య నుంచి ఈ రోడ్డు వెళ్తుండడంతో పగలు ప్రయాణించాలంటేనే ఈ రోడ్డులో కొత్తవారికి భయం వేస్తుంది. అలాంటిది రాత్రిపూట పరిస్థితి వేరుగా చెప్పక్కర్లేదు. ఈ రోడ్డును ఆనుకుని ఉన్న ప్రాంతంలో గతంలో ఓ బాలికపై అత్యాచారం జరిగింది. ఈ రోడ్డును ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలు చీకటిపడితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయం. దాదాపు 25 ఏళ్ల క్రితం ఈ రోడ్డును నిర్మించారు. సింగిల్ రోడ్డుగా నిర్మించిన ఈ రహదారి కాలక్రమంలో పూర్తిగా శిథిలమయింది. దీంతో అప్పటి ఎంపీ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి చొరవ తీసుకుని రోడ్డును పునర్నిర్మించారు. అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ దొరబాబు వుడాతో సంప్రదించి ఈ రోడ్డును 80 అడుగులకు విస్తరించాలన్న ప్రతిపాదన జీవీఎంసీ ముందుకు తెచ్చారు. నిధులు మంజూరు కూడా చేయించి పనులు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా అటవీ శాఖ అడ్డుకుంది. దీంతో కొన్నాళ్లు పనులు మూలకు చేరాయి. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టిసారించి జీవీఎంసీ నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. దీంతో పనులు మొదలయ్యాయి. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అటూ, ఇటూ అవసరం మేరకు తవ్వకాలు జరిపారు. ఈలోగా మరోసారి అటవీ శాఖ పనులకు అడ్డుపడింది. దీంతో పనులు ముందుకుసాగలేదు. సరికదా రోడ్డుకు అటూ ఇటూ అడుగుకు పైగా లోతు, రెండు


విశాఖ వేలీ రోడ్డు ఇదే

మీటర్ల వెడల్పుతో తవ్వేయడంతో ప్రయాణం ప్రమాదభరితంగా మారింది. అసలే చిన్న రోడ్డు, పైగా అటూ ఇటూ రోడ్డు తవ్వకం వల్ల చాలా జాగ్రత్తగా ప్రయాణించాల్సి వస్తోంది. విశాఖవేలి పాఠశాల విద్యార్థులు, కూచిపూడి కళాక్షేత్ర, జువైనల్ హోమ్, ఆరో వార్డు తదితర ప్రాంతాల నుండి తహశీల్దార్ కార్యాలయం చేరేందుకు ఎంతో మంది రాకపోకలు సాగిస్తుంటారు. అంతే కాకుండా బీచ్‌రోడ్డు నుండి జాతీయ రహదారికి చేరేందుకు దగ్గర దారి కావడంతో ఎక్కువ మంది ఈ రోడ్డులో ప్రయాణానికే ప్రాధాన్యం ఇస్తారు. ఇరుకు రహదారి అయినప్పటికీ ఎలాగోలా గమ్యాన్ని త్వరితంగా చేరేందుకు కాస్త రిస్క్‌చేస్తుంటారు. అయితే రహదారికి ఒకపక్క తవ్వేయడంవల్ల విశాఖవేలి బస్సులతో పాటు వాహన చోదకులు ప్రమాదం అంచున ప్రయాణం సాగిస్తున్నారు. ఈ రహదారి విస్తరణ జరగాలంటే అటవీశాఖ అనుమతులు లభించాలి. అప్పుడుగాని పనులు ముందుకు సాగే అవకాశం లేదు. జీవీఎంసీగాని, వుడా గాని రోడ్డు విస్తరణ పనులకు అటవీ శాఖ అనుమతులు కోరివుంటే ఈసరికే వచ్చి ఉండేవని, అలా చేయక పోవడం వల్ల అటూఇటూ కాకుండా పనులు మధ్యలో నిలిచిపోయాయని వాహన చోదకులు వాపోతున్నారు. సాధారణంగా రహదారి విస్తరణ పనుల సందర్భంగా ఎంతమేర అటవీ శాఖ భూమి పోతుందన్నది తెలుస్తుంది. అయితే ఇంతమొత్తం భూమి పోతుందని తెలిసినప్పుడు కొంత స్థాయి వరకు కలెక్టరే నిర్మాణాలకు అనుమతి ఇవ్వవచ్చు. ఈ దిశగా అధికారులు ప్రయత్నం చేసిందీ, లేనిదీ తెలియడం లేదు. ఒకవేళ ప్రయత్నం చేసి సఫలమైనట్టయితే రోడ్డు నిర్మాణం పూర్తయి వాహన చోదకుల సమస్య తీరుతుంది. లేదంటే ప్రయాణ ఇబ్బందులకు ఎప్పటికి మోక్షం వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొంటుంది.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

పదిహేను రోజుల నుంచి నీరు రావడం లేదని ఆవేదనతో ఆందోళన


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఆరిలోవ: ఆగ్రహం కట్టలు తెంచుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో పెదగదిలి సమీపంలోని శివాలయం వీధి కొండవాలు ప్రాంత మహిళలు చూపించారు. పదిహేను రోజుల నుంచి కుళాయి నీరు సరఫరా కాకపోవడంతో బుధవారం ఉదయం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. నీటిసరఫరా విభాగం అధికారుల తీరుపై మండిపడ్డారు. అసలే కొండవాలు ప్రాంతమని, ఆ ప్రాంతానికి నీరు రాకపోతే మా ఇబ్బందులు ఏమిటో అనుభవించిన వారికే తెలుస్తుందని వాపోయారు. పక్షం రోజుల నుంచి సమస్య ఎదుర్కొంటున్నామని నీటిసరఫరా విభాగానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. నగరం స్మార్ట్ దిశగా అభివృద్ధి సాధిస్తోందని చెబుతున్న అధికారులు తమ ప్రాంతంలో మంచినీటి సమస్యకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రత్యేక పైపులైన్ వేస్తే మా నీటి కష్టాలు తీరిపోతాయని భావించామని, కానీ ఇలా అవుతుందని ఊహించలేదని తెలిపారు. ఈ విషయాన్ని తాగునీటి విభాగం ఏఈ మణికుమార్ వద్ద ప్రస్తావించగా మంగళవారం వరకు తాను సెలవులో ఉన్నానని, బుధవారమే విధుల్లో చేరానని చెప్పారు. శివాలయం వీధి లైనుకు తక్షణం మరమ్మతులు చేసి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. దాదాపు రూ.4 లక్షల వ్యయంతో నూతనంగా జియోపైపులు వేస్తామని, దీంతో సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని చెప్పారు.

నీటి కోసం నానా కష్టాలు



మంచినీటి కోసం నానా కష్టాలు పడాల్సి వస్తోంది. ఈ ప్రాంతంలో దాదాపు 400 ఇళ్లున్నాయి. కుళాయి కనెక్షన్లు ఇచ్చినా వచ్చిన నీరు అంతంతే. పైపులైను లీకేజీ వల్ల వచ్చిన సమస్య ఇది. నీరివ్వకుండా పన్నులు చెల్లించమంటే ఎలా?

- ఒమ్మి పద్మ, స్థానికురాలు

పనులు మానుకోవాల్సి వస్తోంది



మంచినీటికోసం పనులు మానుకోవాల్సి వస్తోంది. ఇదేం దుస్థితి. వర్షాకాలంలోనూ ఇబ్బందులంటే ఆశ్చర్యం వేస్తోంది. దంపతులిద్దరూ పనికి వెళితేనే ఇల్లు గడుస్తుంది. పరిస్థితి ఇలా ఉంటే ఏం చేయగలం.

- వి.వనజ, స్థానికురాలు

పక్షం రోజుల నుంచి నీరు లేదు



దాదాపు 15 రోజుల నుంచి నీరు రావడం లేదు. కుళాయి నీరు రాక బోరు నీటిపైనా ఆధారపడాల్సి వస్తోంది. నీటి పన్ను కట్టాలని జీవీఎంసీ సిబ్బంది డిమాండ్ చేస్తారు. కానీ నీరు వస్తోందో, రావడం లేదో పట్టించుకోరు.

- కోండ్రి సూరమ్మ, స్థానికురాలు

కేజీహెచ్‌లో నీటికి కటకట

- వార్డులలో నీరు లేక ఇబ్బందులు పడుతున్న రోగులు
- రెండు నెలలుగా మారని పరిస్థితి
- విషయం తెలిసినా స్పందిచని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు
- సమస్యను పరిష్కరించాలంటూ డిమాండ్



కేజీహెచ్‌లో బకెట్లతో నీళ్లు తెచ్చుకుంటున్న రోగుల బంధువులు

మహారాణిపేట: కేజీహెచ్‌లో వివిధ విభాగాలకు చెందిన వార్డులలో సుమారు రెండు నెలలుగా నీరు రాక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల శస్త్రచికిత్సల విభాగం వార్డు ఎస్-3, మహిళల రేడియాలజీ కేన్సర్ విభాగం ఎస్-7, పురుషులు, మహిళల ఎముకల వార్డులలో నీళ్లు రాక రోగులు ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు సరఫరా అయ్యే గోట్టాలు కారణంగా ఈ సమస్య ఉత్పన్నం అయ్యింది. సమస్య నెలకొని రెండు నెలలకు పైగా అయినా అధికారులు స్పందిచకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలువురు అధికారులకు ఏన్నోసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదని వాపోతున్నారు. చేసేది ఏమిలేక రోగులు వారి బంధువులు ఆస్పత్రిలోనే నీరువచ్చే వేర్వేరు ప్రాంతాలకు వెళ్లి బకెట్లతో నీరు తెచ్చుకుని



మంచం పక్కనే నీరు పెట్టుకున్న పెషెంట్

తమ కనీస అవసరాలకు వినియోగించుకుంటున్నారు. మిగిలిన నీటిని తమ మంచాల వద్ద పెట్టుకుం



టున్నారు. ఇన్ని రోజులుగా వార్డుల్లో నీరు సరఫరా జరగడంలేదని అధికారులకు తెలిసినా కూడా సమస్యను పరిష్కరించకపోవడంపై రోగులు ముఖ్యంగా మహిళా పేషంట్‌లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కనీస అవసరాలకు కూడా నీరు లేదు



వారం రోజులుగా ఆస్పత్రిలో ఉంటున్నాను. వార్డులో నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. ముఖ్యంగా మహిళలకు కనీస అవసరాలకు సైతం నీటి వసతి లేక పోవడంతో కాలకృత్యాలను కూడా తీర్చుకోలేక అవస్థలు పడుతున్నాం.

వై.ఈశ్వరీ, అల్లిపురం, విశాఖ

అధికారులకు తెలిసినా స్పందించడంలేదు



వార్డులో పది రోజులుగా నీరులేక అనేక అవస్థలు పడుతున్నాం. కనీస అవసరాలకే నీరు రావడం లేదు. పరిస్థితి దారుణంగా ఉంది. నీరు రాని విషయం తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు.

మిరియాల పోలమ్మ, పార్వతీపురం

మగవారు బయటి నుంచి నీరు తెస్తున్నారు



వార్డులో 15 రోజులుగా చికిత్స పోందుతున్నాను. వార్డులో నీరు రాక పోవడంతో బయటి నుంచి నీరు తెచ్చుకుంటున్నాం. తోడుగా మగవారు ఉండడంతో వ్యవప్రయాసలకోర్చి నీరు తెస్తున్నారు. లేకపోతే మరింత ఇబ్బందిగా ఉండేది. అధికారులు సమస్యను పరిష్కరించాలి.

శేషమ్మ, ఒడిసా



మద్యం దుకాణం ఎదుట బైఠాయించిన ప్రజలు

71వ రోజుకి మద్యం వ్యతిరేక ఉద్యమం

జ్ఞానాపురం: మద్యం దుకాణాలను దూర ప్రాంతాలకు తరలించాలని జ్ఞానాపురం వాసులు, మహిళా మండలి ప్రతినిధులు, పలు సంఘాల సభ్యులు నిర్వహిస్తున్న ఉద్యమం బుధవారం 71వ రోజుకి చేరుకుంది. వీరంతా ఆయా దుకాణాల ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. 71 రోజులుగా ఆందోళన చేస్తున్నా మద్యం దుకాణల సమస్య నేటికీ కొలిక్కి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిరోజులైనా ఉద్యమం కొనసాగుతుందని ఫాదర్ రాజకుమార్ ప్రకటించారు.

అల్లిపురం మోడల్ పాఠశాలలో 'విందాం- నేర్చుకుందాం'

అల్లిపురం: విందాం నేర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా బుధవారం రేడియోలో మూడో తరగతి పిల్లలకు పరిసరాల విజ్ఞానంపై పాఠం వినిపించారు. జంతువులు వాటి నివాసాల గురించి వివరించారు. నీటిలోని నివసించే జంతువులు, పక్షులు, పెంపుడు జంతువులు వంటి వాటి గురించి రేడియోలో పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అల్లిపురం మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కనక మహలక్ష్మి నేతృత్వంలో ఉపాధ్యాయిని హరిత, అచ్చియ్యమ్మపేట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎం.రాజబాబు ఆధ్వర్యంలో టీచర్ సురేష్‌కుమార్ మూడో తరగతి పిల్లలకు రేడియో పాఠాలు వినిపించారు.



అల్లిపురం మోడల్ ప్రాథమిక పాఠశాలలో రేడియో పాఠాలు వింటున్న పిల్లలు

విద్యార్థులకు గుడ్లు పంపిణీ

ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లిపురం మోడల్ స్కూల్లోని 130 మంది విద్యార్థులకు, అచ్చియ్యమ్మపేట పాఠశాలలోని 90మందికి బుధవారం గుడ్లు పంపిణీ చేశారు. వారానికి మూడు రోజలపాటు పిల్లలకు గుడ్లు అందిస్తామని స్కూలు హెచ్‌ఎంలు తెలిపారు.



అయ్యప్ప అలంకరణలో వినాయకునికి పూజలు

వైభవంగా వినాయకుని ఉత్సవాలు

జ్ఞానాపురం: మనోరమథియేటరు సమీపాన ఉన్న విఘ్నేశ్వర వాడబలిజ సంక్షేమసేవా సంఘం ఆధ్వర్యంలో వినాయకుని వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం స్వామివారిని అయ్యప్ప అవతారంలో అలంకరించి పూజలు చేశారు. సంఘ ప్రతినిధులు బొడ్డు తాతారావు, గంటాశ్రీను, ఎం.అప్పన్న పూజలకు నేతృత్వం వహించారు.

ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

అల్లిపురం: నగరంలోని అల్లిపురం, కొబ్బరితోట, అచ్చియ్యమ్మపేట, చలువ తోట, జ్ఞానాపురం ఎంఎస్‌ఎంకాలనీ తదితర ప్రాంతాల్లోని పలు ఉత్సవ కమిటీ ప్రతినిదులు నిర్వహిస్తున్న గణేష్ పంచమరాత్రి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం గణేష్ ప్రతిమలను మేళతాళాలతో ఊరేగించి నిమజ్జనం చేశారు.

గణేష్ లడ్డూల పోటీల విజేత అస్సాం గార్డెన్స్ నీలమాంబ యూత్

డాబాగార్డెన్స్: వినాయక ఉత్సవాల్లో భాగంగా రెడ్ ఎఫ్ఎం 93.5 నిర్వహించిన రెడ్ గణేష్ వచ్చాడో.. భారీ లడ్డూ తెచ్చాడు.. పోటీల్లో అస్సాం గార్డెన్స్ నీలమాంబ యూత్ అసోసియేషన్ మొదటి బహుమతిని సాధించింది. బుధవారం రాత్రి మండపం వద్ద లడ్డూ పోటీల విజేతను ప్రకటించారు. అసోసియేషన్ ఆర్గనైజర్ గోపీకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది వినాయక చవితిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోన్నామన్నారు. రెడ్ ఎఫ్ఎం నిర్వహించిన లడ్డూ పోటీల్లో 25 కిలలో లడ్డూతో అసోసియేషన్ విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, ఆర్జేలు బాబాయి, అబ్బాయి, రోహిత్ పాల్గొన్నారు.



25 కిలోల వినాయక లడ్డూతో నీలమాంబ యూత్ సభ్యులు

నేడు షిర్డీసాయి తిరువీధి ఉత్సవం

అల్లిపురం: అల్లిపురం సమీపాన ఉన్న వైర్లెస్‌కాలనీ కోదండరామాలయకమిటీ ఆధ్వర్యంలో ఈనెల 1న గురువారం షిర్డీసాయి తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధి ఆదిమోహనరెడ్డి తెలిపారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ప్రతిష్ఠించి ప్రధాన వీధుల్లో ఊరేగిస్తారన్నారు. ఊరేగింపు రామాలయం నుంచి బయలుదేరి వైర్లెస్‌కాలనీ, డీబీకే కాలనీ, దొండపర్తి, అల్లిపురం తదితర ప్రాంతాల మీదుగా సాగుతుందని తెలిపారు.

త్రిబుల్ మార్కెట్ రేపు

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ వద్ద నున్న హోల్‌సేల్ మార్కెట్‌లో శుక్రవారం త్రిబుల్ మార్కెట్‌గా పరిగణించి క్రయవిక్రయాలు నిర్వహించనున్నట్టు వర్తక సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రరావు, వీర్రాజు తెలిపారు. వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌభాగ్య గణపతి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నమారాధన నిర్వహించి సాయంత్రం గణపతిని నిమజ్జనం చేయనున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా శనివారం మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. ఆదివారం యదావిధిగా సెలవు. ఈ రెండు రోజుల క్రయవిక్రయాలను శుక్రవారం విలీనం చేసి త్రిబుల్ మార్కెట్‌గా పరిగణిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తామన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయంపై హర్షం

దొండపర్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి పనులే నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీని గెలిపించాయని రాష్ట్ర ఎస్సీ కమిటీ నాయకుడు గంట్యాడ శంకరరావు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై ప్రజలకున్న నమ్మకానికి ఈ విజయం నిదర్శనమన్నారు.

ముస్లిం తాటిచెట్లపాలెంలో అధ్వాన స్థితిలో రహదారి

రాకపోకలకు స్థానికుల ఇబ్బందులు

అడుగు వేస్తే.. అంతే సంగతి



అక్కయ్యపాలెం : నగర పరిధి 32వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సర్వీసు రోడ్డు అధ్వానంగా తయారైంది. దీంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే రోడ్డు పక్కనే ఉన్న డ్రైనేజీ బలహీనంగా తయారవడంతో శిథిలమైన రోడ్డుపై భారీ వాహనాలు వచ్చిన సమయంలో ఓ వైపు రోడ్డు కుంగిపోయింది. దీంతో కాలువ గతి తప్పి లోపల వైపునకు వెళ్లడంతో చూసేందుకే ఈ రహదారి భయంకరంగా తయారైంది. ప్రస్తుతం ఆ రోడ్డు పై నుంచి ఎవరైనా నడచి వెళ్లినా పూర్తిగా కూలిపోయే పరిస్థితి నెలకొంది. కాలువ శిథిలస్థితికి చేరడంతో సర్వీసు రోడ్డుకు ఆనుకుని వీధిలోకి వెళ్లే రహదారిపై వేసి కల్వర్టుపై సిమెంటు దిమ్మెలకు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. దీంతో సర్వీసు రోడ్డు నుంచి ఏదైనా వాహనం వెళ్లితే ఆ దిమ్మెలు పడిపోవడం ఖాయం అన్నట్టుగా పరిస్థితి తయారైంది.

కొన్నేళ్ళ కిందట ఈ సర్వీసు రోడ్డును నిర్మించారు. అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టలేదు. దీనిపై ఎన్నిసార్లు వినతులు సమర్పించినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించలేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ రహదారి మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని వీరంతా కోరుతున్నారు.

ముస్లిం తాటిచెట్లపాలెంలో కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న డ్రైనేజీ, కుంగిపోయిన రహదారి

త్రిముఖగణపతి అలంకరణలో దుర్గాగణపతి



త్రిముఖ గణపతి అలంకరణలో దర్శనమిస్తున్న దుర్గాగణపతి

సీతంపేట: స్థానిక ప్రధాన రహదారి సీతంపేట కూడలిలో గల దుర్గాగణపతి ఆలయంలో నిర్వహించే వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గాగణపతిని త్రిముఖ గణపతి రూపంలో సుందరంగా అలంకరించారు. మూడు ముఖాలతో వినాయకుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయ ఈవో శేఖర్‌బాబు పర్యవేక్షణలో ఉదయం నుంచి మహాగణపతి హోమం, దుర్గాగణపతికి పంచామృతాభిషేకం, విభూది, ఫలరసాలతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాగణపతిని గురువారం విద్యా గణపతి రూపంలో అలంకరించనున్నట్టు ఈవో శేఖర్‌బాబు తెలిపారు.



రామకృష్ణానగర్‌లో వినాయక మండపం వద్ద దీపారాధన నిర్వహిస్తున్న దృశ్యం - అక్కయ్యపాలెం

రసవత్తరంగా నాటక ప్రదర్శనలు

- దుర్గాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ
- ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు
- కళాప్రదర్శనలకు ఆదరణ



నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

సీతంపేట : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక దుర్గాపతి ఆలయం వద్ద ప్రదర్శిస్తున్న ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. బుధవారం సాయంత్రం ప్రదర్శించిన సత్య హరిచంద్ర నాటకం ఎంతో రంజింపజేసింది. ప్రముఖ రంగస్థల నటుగు వంకాయల మారుతీప్రసాద్ ఆధ్వర్యంలో కళాకారులు ఈ నాటకాన్ని రసవత్తరంగా ప్రదరించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఉత్సవ సేవా కమిటీ ప్రతినిధులు ఇమంది రమణ, రాజగోపాల్, రామ్‌దాస్, వెంకటరావు, శంకర్, జగన్నాథరావు తదితరులు ఈ నాటకాల ప్రదర్శనలు చొరవ చూపుతున్నారు. నాటకాల ప్రదర్శనలు తిలకించేందుకు ప్రేక్షకులు సైతం పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. ఒకప్పుడు ఏ ఉత్సవం జరిగినా ప్రధాన ఆకర్షణగా ఉండే రంగస్థల కళా ప్రదర్శనలను చూసేందుకు పెద్దలు, ఆ కళల ప్రాధాన్యం, ప్రత్యేకతల గురించి చిన్నారులకు వివరిస్తున్న దృశ్యాలు ప్రదర్శనల వద్ద కనిపిస్తున్నాయి.

ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో ప్రదర్శించే నాటకాల్లో విజేతలను ప్రకటించి మొదటి బహుమతిగా రూ.15000, ద్వితీయ బహుమతిగా రూ.10,000, తృతీయ బహుమతిగా రూ.5000 నగదు పురస్కారాలను అందజేయనున్నట్టు ఉత్సవ సేవా కమిటీ ప్రతినిధి ఇమంది రమణ తెలిపారు. ఈ నాటక పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గంటా అప్పలనాయుడు, వర్రి అప్పలనాయుడు, కురిటి సత్యం నాయుడు వ్యవహరిస్తున్నారు. వీరికి కో-ఆర్డినేటర్‌గా జోన్-2 జోనల్ కమిషనర్ నల్లనయ్య వ్యవహరిస్తున్నారు.

జోన్-4 కార్యాలయంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జోనల్ కమిషనర్ రమణమూర్తి, సీఎంహెచ్‌వో మురళీమోహనరావు తదితరులు

మురళీనగర్ : జోన్-4 కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎస్.రమణమూర్తి, ఏఎంహెచ్‌వో మురళీమోహనరావు తదితరులు పాల్గొన్న భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన 1000 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, మునీశ్వరరావు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్



సీతమ్మధార రైతుబజార్ వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలు

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్ బయట వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడంతో బజారుకు వచ్చిన కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బజార్ బయట తోపుడు బండ్లు పెట్టడంతోపాటు వాహనాలను రోడ్డుకి సగం వరకు పార్కింగ్ చేయడంతో అటుగా వాహనాల రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీంతో అటుగా నడిచి వచ్చే వారు ఏ వాహనం ఢీకొంటుందోనంటూ ఆందోళన చెందుతున్నారు. దీనిపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి పార్కింగ్ వ్యవస్థను చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు.

వ్యర్థాలమయంగా గెడ్డలు



గెడ్డలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు

వ్యర్థాలు నిండిపోవడంతో నిలిచిపోయిన మురుగు నీరు

తాటిచెట్లపాలెం : నగర పరిధి 34వ వార్డులో ఉన్న గెడ్డల పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ ప్రాంతంలోని గెడ్డల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తలు పేరుకుపోతున్నాయి. దీంతో దోమలు బాధ భరించలేకపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంతోషిమాత కాలనీ, అల్లూరి సీతారామనగర్, వాసుదేవనగర్ ప్రాంతాల్లో ఉన్న గెడ్డల్లో భారీగా వ్యర్థపదార్థాలు పేరుకుపోవడంతో మురుగు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెలువడపుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నీటి తీరువా బిల్లులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

మురళీనగర్ : సకాలంలో నీటి బిల్లులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఏఈ సుబ్బారావు వినియోగదారులను కోరారు. జీవీఎంసీ 38, 39, 43 వార్డుల్లో ఆయన బుధవారం పర్యటించి నీటి పన్నుల బకాయిలపై ఆరా తీశారు. ఏళ్ల తరబడి పన్ను చెల్లించని బకాయిదారులను కలిసి ఇప్పటికైనా పన్ను చెల్లించకుంటే కొళాయి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరించారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		


ఆదిరెడ్డిపాలెం పోతురాజు చెరువు


పెదనాయుడుపాలెం పెదనాయుడు చెరువు

చెరువులకు జలకళ

- ఆగస్టులో రికార్డు స్థాయి వర్షపాతం
- సబ్బవరంలో 80 శాతం వరినాట్లు పూర్తి

సబ్బవరం రూరల్ : కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని సాగు నీటి చెరువులు కళకళలాడుతున్నాయి. సబ్బవరం మండలంలో ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 193 మీమీ కాగా ఈ ఏడాది 420మీమీ రికార్డుస్థాయి వర్షపాతం నమోదయ్యింది. ఈ స్థాయిలో వర్షపాతం నమోదుకావడం మొదటిసారని వ్యవసాయాధికారులు అంటున్నారు. సబ్బవరం మండలంలో సాధారణ వరి సాగు విస్తీర్ణం 1832 హెక్టార్లు కాగా ఇప్పటి వరకూ 85 శాతం వరి నాట్లు రైతులు వేశారని వ్యవసాయాధికారి శ్రీదేవి తెలిపారు. వంగలి, రావలమ్మపాలెం, నారపాడు, బలిజపాలెం, అమ్ములపాలెం, గొల్లలపాలెం గ్రామాల్లో వరినాట్లు జోరుగు


వరినాట్లు వేస్తున్న రైతులు

సాగుతున్నాయన్నారు. సబ్బవరం,పెదనాయుడుపాలెం, గుల్లేపల్లి, మలునాయుడుపాలెం, మొగలిపురం, అమృతపురం, అసకపల్లి తదితర ప్రధాన గ్రామాల్లో వరినాట్లు పూర్తయ్యాయని ఏవో తెలిపారు. మండలంలో సాగునీటి చెరువులన్నీ నీటితో నిండిపోయి ఉన్నందున మరో 50 రోజులు పాటు వరినాట్లుకు డోకాలేదని, తరువాత ఒక భారీ వర్షం కురిస్తే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ విజయవంతంగా ముగించవచ్చని వ్యవసాయాధికారులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మండల కేంద్రంలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైన గ్రామీణ ప్రాంతంలో ఆ స్థాయిలో వర్షం కురవలేదని కొంత మంది రైతులు చెబుతున్నారు.

మండలంలో 32 చంద్రన్నరైతు క్షేత్రాల్లు

సబ్బవరం: మండలంలో ఇప్పటివరరకు 32 మంది రైతులు చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేశారని వెలుగు ఏపీవో బీవీ రమణ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సబ్బవరం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 63 మంది రైతులు చంద్రన్న రైతు క్షేత్రాలకు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఇందుకోసం 55 ఎకరాలును కేటాయించాల్సి ఉందన్నారు. అయితే మొదటి మూడు విడతల్లో ఇప్పటివరకు 14 గ్రామాలకు సంబంధించి సుమారు 33.5 ఎకరాల్లో 32 మంది లబ్ధిదారులు చంద్రన్న క్షేత్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఒక యూనిట్‌కు ఎకరాకి లీజు నిమిత్తం ప్రభుత్వం రూ.25 వేలు ఇస్తుందన్నారు. వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయన్నారు. రైతులకు ఆదాయం లభిస్తుందన్నారు.

మండలంలోని పెదగొల్లలపాలెం, ఇరువాడ, నారపాడు, గాలిభీమవరం, గొట్టివాడ, రావులమ్మపాలెం, ఆరిపాక, బోదువలస, ఆదిరెడ్డిపాలెం, పెదనాయుడుఉ ఎపాఆలెఎం, బంగారమ్మపాలెం, చినగొల్లలపాలెం, అయ్యన్నపాలెం, మొగలిపురం గ్రామాల్లో చంద్రన్న రైతు క్షేత్రాలు ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముదురుతున్న తమ్ముళ్ల వర్గపోరు

- కార్పొరేటర్ టికెట్‌కు అధికమవుతున్న ఆశావాహులు
- టీడీపీ వార్డు నేతల మధ్య బయటపడుతున్న విబేధాలు


జోనల్ కార్యాలయం

పెందుర్తి : మరికొద్ది రోజుల్లో జీవీఎంసీ ఎన్నికలు జరుగుతాయని స్పష్టమైన సమాచారం రావడంతో పెందుర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం నేతల మధ్య ఉన్న విభేదాలు బయటపడుతున్నాయి. ఇక్కడ కార్పొరేటర్ టికెట్ ఆశిస్తున్న వారు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నారు. 71, 70, 69, 57 వార్డులు పూర్తిగాను 72వ వార్డులో కొంత భాగం నియోజకవర్గంలో ఉన్నాయి. రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉండడంతో కార్పొరేటర్ టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంది. ఆశావాహులు గుర్తింపు కోసం పోటీ పడుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లో, అధికారిక కార్యక్రమాల్లో పెద్దల మెప్పు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న వారు చాలరన్నట్లు ఇటీవల పార్టీలో చేరిన వారు కూడా రేసులో ఉన్నారు. ఇది అంతర్గత పోరుకు దారి తీస్తోంది. ఇటీవల జరిగిన వార్డు టీడీపీ అధ్యక్షుల ఎన్నికలో ఇది బయటపడింది. 71వ వార్డుకు సంబంధించి పార్టీ అధ్యక్షుని ఎన్నిసార్లు ప్రయత్నించినా ఎన్నుకోలేకపోయారు. ఇక్కడ కులాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఓ వర్గానికి నచ్చడం లేదు.

70వ వార్డులో అయితే అప్పుడే మహా పోరు కనిపిస్తుంది. ఈ వార్డు పార్టీ కార్యవర్గం ఎన్నికల్లో ఆధిపత్య పోరు ప్రస్ఫుటమైంది. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్వయంగా రంగంలో దిగి ఇక్కడ పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే ఇటీవల ఇదే వార్డులో పార్టీలో కొంతమంది కొత్తగా చేరడంతో పరిస్థితి రసకందాయంలో పడింది. కార్పొరేటర్ టికెట్ ఎవరికి అనే దానిపై ఎమ్మెల్యేదే తుది నిర్ణయం అని ఇక్కడ నేతలు పైకి గంభీరంగా ఉంటున్నారు. కానీ నేతల మధ్య ఉన్న విభేదాలపై కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఇక పెందుర్తిలో క్రీయాశీలకమైన 71 వార్డు కార్పొరేటర్ టికెట్ పార్టీకి పెద్ద సమస్యగా మారింది. ఇక్కడ ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు నేతలు రేసులో ఉన్నారు. వీరి మధ్యలో ఉన్న విభేదాలను ఆసరాగా చేసుకుని కొందరు చాప కింద నీరులా తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఈ వార్డులో కూడా కార్యవర్గం ఎన్నిక సమస్య కొలిక్కి రాలేదు. ఇక 69వ వార్డులో టికెట్ ఎవరికిచ్చినా పర్వాలేదు అంటూనే అంతర్గత కుమ్ములాటలకు తెర తీస్తున్నారు. ఎన్నికల నగారా మోగితే నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుతాయని పలువురు అంటున్నారు. నగరంలో ఈ సారి 81 వార్డులని ప్రకటన రావడంతో ఎవరి లెక్కల్లో వారు ఉన్నారు. ఎన్నికల గంట మోగకముందే ఇదేం విడ్డూరం అని కొందరు కార్యకర్తలు గుసగుసలాడుకోవడం కొసమెరుపు

పెందుర్తిలో వన మహోత్సవం

పెందుర్తి : పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వన మహోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం →



ఈ రోజు...

కలపాకలో ప్రజలే ముందు కార్యక్రమం

పరవాడ: కలపాక గ్రామంలో గురువారం ప్రజలే ముందు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో కె.కరుణకుమారి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులతో పాటు మండల ప్రత్యేకాధికారి బి.విజయప్రసాద్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరవుతారని, అలాగే రాత్రి బస అక్కడే చేస్తారని ఎంపీడీవో తెలిపారు.

పరవాడలో మరిడిమాంబ పండగ



పరవాడ: మేజర్ పంచాయతీ పరవాడలోని గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారి పండగ గురువారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఉదయం నుంచి అమ్మవారి ప్రత్యేక పూజలు జరుగుతాయని, అలాగే ఉచితంగా ప్రసాదాన్ని పంపిణీ చేస్తామని, ఆలయ నిర్మాణ దాత చుక్క సన్యాసిరావు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పండగను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అమృతపురంలో 'పొలం పిలుస్తోంది'


రైతులతో మాట్లాడుతున్న ఏవో శ్రీదేవి

సబ్బవరం రూరల్ : మండలంలోని అమృతపురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. జింకు లోపం ఉన్న పొలాలకు వంద శాతం రాయితీపై జింకు, గట్లుపై వేసుకునేందుకు కంది విత్తనాలు సరఫరా చేస్తున్నామని వ్యవసాయాధికారులు తెలిపారు. అనంతరం వ్యవసాయాధికారి శ్రీదేవి, గ్రామ సర్పంచ్ గండి రమణమ్మ చేతులమీదుగా రైతులకు కందులు. జింకు అందజేశారు. కందుల పెంపకంతో చీడపీడల తీవ్రత తగ్గించవచ్చని ఏవో శ్రీదేవి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఉద్యానశాఖ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండి ముత్యాలనాయుడు, ఏఈవో బాలరాజు, ఎంపీఈవో దశరాథ్‌రామ్, సీఆర్పీ శివానందం, నాగమణి, పలువురు రైతులు పాల్గొన్నారు.

రైతులకు క్రిమి సంహారక మందుల పంపిణీ


క్రిమిసంహారక మందులు పంపిణీ చేస్తున్న విజయప్రసాద్

పరవాడ: చంద్రన్న రైతు క్షేత్రం పథకం కింద రావాడ పంచాయతీ పరిధి నుంచి ఎంపిక చేసిన 30 మంది రైతులకు క్రిమి సంహారక మందులను అందజేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.విజయప్రసాద్ క్రిమి సంహారక మందులు (వేపపిండి, సుడోమోనస్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటపై సోకిన ఆకు ముడత, కాండం తొలిచే పురుగును నివారించేందుకు ఎకరా పొలంలో 20 కేజీల వేప పిండిలో 15 కేజీల సూడోమోనస్ కలిపి చల్లినట్లయితే తెగుళ్లు నశిస్తాయని పేర్కొన్నారు. రైతులంతా తప్పనిసరిగా ఈ విధానాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, మండల తెలుగుయువత మాజీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, స్థానిక నాయకులు కెఎస్ఎ రామయ్యానాయుడు, కోన రామారావు, ఏఈవో లాలం వరలక్ష్మి పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933



కాకరలోవ గ్రామ ప్రధాన వీధిలో మందులు జల్లిస్తున్న జీవీఎంసీ సిబ్బంది



జాగ్రత్తలు సూచిస్తున్న ఏఎంహెచ్ఓ కె.మురళీమోహన్

కాకరలోవలో డెంగ్యూ జాడలు

బాలికకు వ్యాధి నిర్ధారణ

కేజీహెచ్‌లో చికిత్స

పరిసరాల్లో ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

సింధియా: పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 45వ వార్డు పరిధి కొండవాలు కాకరలోవ గ్రామంలో ఎనిమిదేళ్ల బాలికకు డెంగ్యూ వ్యాధి సోకినట్టు స్థానిక వైద్యులు నిర్ధారించటంతో కేజీహెచ్‌కు తరలించారు. రెండు రోజుల క్రితం మూడో తరగతి చదువుతున్న తరణి(8)కి జ్వరం రావటంతో గాజువాకలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించటంతో బాలికకు డెంగ్యూ వ్యాధి సోకినట్టు అనుమానంతో అదే రోజు నగరంలోని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు చేపట్టి డెంగ్యూ వాధి సోకినట్టు నిర్ధారించారు. బాలికకు తగిన వైద్యం అందిస్తున్నారు. ఈమేరకు విషయం తెలుసుకున్న జీవీఎంసీ సిబ్బంది బుధవారం తెల్లవారుజామునే 45వ వార్డులోని నివసిస్తున్న వ్యాధిపీడిత బాలిక స్వగ్రామం కాకరలోవ గ్రామంలో జోన్-4 సహాయ ఆరోగ్య అధికారి(ఏఎంహెచ్ఓ) కె.మురళీమోహన్, జీవీఎంసీ 45, 49వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శివప్రసాద్, సత్య న్నారాయణలు పర్యటించారు. ఈమేరకు నివాస పరిసరాలు, గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించి స్థానికులకు తగిన సూచనలు చెశారు. బాధిత బాలిక నివాసంలో పరిశుభ్రతా చర్యలు తీసుకుని, ఫాగింగ్, కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. స్థానికులతో హెల్త్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్ పర్యవేక్షించి డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు సూచనలు చేశారు. వర్షం నీరు నిల్వ ఉంచరాదని, చెత్తచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అవసరమైతే బ్లీచింగ్, ఫినాయిల్ వేసి శుభ్రం చేసుకోవాలని సూచించారు. రెండురోజులుగా తగ్గని జ్వరం వస్తే తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.



మోరాంచిన ఫాగింగ్ మిషీన్‌తో పాట్లు..

మొరాయించిన ఫాగింగ్ యంత్రం

డెంగ్యూ బాధితురాలి ఇంటి పరిసరాల్లో ఫాగింగ్ చేసేందుకు తీసుకువచ్చిన యంత్రం చాలా సమయం మోరాయించింది. దీంతో ఈ యంత్రం కనీసం రన్నింగ్ కడిషన్‌లో లేకపోవటంపై స్థానికులు అసహనం వ్యక్తంచేశారు. ఎప్పుడో అత్యవసర పరిస్థితిల్లో హుటాహుటిన తీసుకునే చర్యలు తూతూ మంత్రంగా ఉండకుండా, ప్రణాళికాబద్ధంగా వుండాలని సూచించారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెజ్లింగ్ పోటీలు ప్రారంభిస్తున్న గణబాబు

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు: గణబాబు

గోపాలపట్నం: క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీలను గణబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపించాలని క్రీడలు మానసికోల్లాసంతోపాటు శరీర వ్యాయామంగా దోహదపడుతుందని అన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు. క్రీడలపై ఆసక్తి గల విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రజనీదేవి, పాఠశాల పీడీ సత్యకళ, అధ్యాపకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



దోమలపై దండయాత్ర ర్యాలీలో పాల్గొన్న అధికారులు, నాయకులు

దోమలపై దండయాత్ర ర్యాలీ

శ్రీహరిపురం: గ్రేటర్ విశాఖ 46వ వార్డు ములగాడ గ్రామంలో జీవీఎంసీ .జోన్-4 వైద్య ఆరోగ్య శాఖ సహాయ అధికారి మురళీమోహన్ ఆధ్వర్యంలో దోమలపై దండయాత్ర కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రజలందరూ ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలుతున్నదని, దీనికి పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడమే కారణమని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు జోన్-4 కమిషనర్ రమణమూర్తి పర్యవేక్షణలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు అన్ని ప్రాంతాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందువలన ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా వెంకటరావు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



లడ్డూను అందజేస్తున్న గణబాబు

యంగ్ ఫ్రెండ్స్ వినాయకుడి లడ్డూ వేలం ధర రూ.12వేలు

గోపాలపట్నం: స్థానిక సుకన్యా థియేటర్ కాంప్లెక్స్ ఆవరణలో యంగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు ప్రారంభించారు. అనంతరం స్వామివారి లడ్డూ ప్రసాదం వేలం వేశారు. ఈ సందర్భంగా వేలం ద్వారా సామివారి లడ్డూను కొనుగోలు చేసిన టీడీపీ నగర కార్యదర్శి వీఎస్ఎన్ మూర్తియాదవ్‌కు ఎమ్మెల్యే గణబాబు లడ్డూ అందజేశారు.

బైపాస్ రహదారిలో ట్రాఫిక్ సమస్యలు

- **స్టేషన్ రోడ్‌లో తరచూ స్తంభిస్తున్న ట్రాఫిక్**
- **పోలీసులు దృష్టిసారించాలని వినతులు**

గోపాలపట్నం: ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి సింహాచలం రైల్వే స్టేషన్ ముందు నుంచి నిర్మించిన ప్రత్యామ్నాయ రహదారిలో వాహనాల నిలుపదలతో తరచూ ట్రాఫిక్ స్తంభించి వాహన చోదకులు ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా స్టేషన్ ఎదురుగా గల బైపాస్ రహదారిలో ఆటోలు నిలపడంతోపాటు సింహాచలం రైల్వే స్టేషన్‌కు వచ్చే కొందరు ప్రయాణికులు స్టేషన్ పార్కింగ్‌లో వాహనాలు నిలిపితే రూ.2 చెల్లించాలని స్టేషన్ ముందు గల సదరం అప్పలనాయుడు మార్గంలో వాహనాలు నిలుపుతున్నారు. దీంతోపాటు సమీపంలో ఉన్న వ్యాపార సముదాయాలకు వచ్చేవారు కూడా ఇక్కడ వాహనాలు నిలపడంతో ఈ మార్గంలో తరచూ వాహనాలు స్తంభించిపోతున్నాయి. ప్రధాన రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందిపడి ప్రత్యామ్నాయ రహదారిలో వాహన రాకపోకలు సాగిస్తే ఈ రహదారిలో అనధికార వాహనాల పార్కింగ్‌లతో వాహన చోదకులకు ఇబ్బంది తప్పడం లేదు.

దీనివలన ప్రధాన రహదారిలో కూడా వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయి. స్టేషన్‌కు సమీపంలో గల సువిశాలమైన స్థలంలో ఆటోలు నిలుపుకోవాలని ట్రాఫిక్ పోలీసులు గతంలో ఆటోవాలాలకు సూచించినా వారు ఏమాత్రం పట్టించుకోకుండా రహదారిపైనే వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి స్టేషన్‌రోడ్డులో వాహనాల రాకపోకలకు విఘాతం కలుగకుండా చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

రోజా మృతిపై జ్యుడిషియల్ విచారణ చేపట్టాలి

విశాఖపట్నం: పద్మనాభం మండలం అనంతవరం గ్రామానికి చెందిన రోజా మృతిపై జ్యుడిషియల్ విచారణ నిర్వహించాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామ శివారులో బావిలో పడి మృతిచెందిన రోజాది హత్యేనని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారుల విచారణ మరోవిధంగా ఉందన్నారు. నిందితులను రక్షించేందుకు సాక్ష్యాలను తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. రోజాను ప్రేమ పేరుతో వేధించిన ముత్తపాటి సంతోష్, అతని స్నేహితులే హత్య చేశారని ఆమె తల్లిదండ్రులు, బంధువులు చెబుతున్నారన్నారు.

రోజా మరణంపై జ్యుడిషియల్ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడి అవుతాయన్నారు. సమావేశంలో కల్లుగీత కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగటిరాము, దళిత విముక్తి కన్వీనర్ ఎస్.వెంకటరమణ, రోజా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి హోమం



కంచరపాలెం: జీవీఎంసీ 41వ వార్డు పరిధి తుమ్మడిపాలెంలో చైతన్యం కల్చరల్ రీడింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న వినాయక పంచమరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణపతి హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. సాయంకాలం స్వామివారి ఊరేగింపును అంగరంగ వైభవంగా చేపట్టారు. అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, పెద్దలతో పాటు స్థానిక టీడీపీ నాయకులు పోతలనాయుడు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కుటౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటో నగర్	9030939948

పునరావాస కాలనీ అధ్వానం

ఎక్కడికక్కడే మురుగునీరు.. అడుగడుగునా చెత్తకుప్పలు



(అగనంపూడి) ఫార్మాసిటీ పునరావాస కాలనీ అధ్వానంగా తయారయ్యింది. ఎక్కడికక్కడే చెత్తకుప్పలు పేరుకుపోయాయి. డ్రేనేజీల్లో పూడిక తీయకపోవడంతో మురుగు, వాడుక నీరు డ్రైనేజీల్లో నుంచి బయటకు వచ్చేస్తోంది. జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు పూర్తి స్థాయిలో పనులు చేపట్టకపోవడం వల్ల చెత్త పేరుకుపోయి మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. లేమర్తి ప్రాథమిక పాఠశాల సమీపంలో పరిస్థితి దారుణంగా వుంది. కాలువల్లోని మురుగు రహదారి పైకి వచ్చేసి అక్కడే నిలిచిపోతోంది. దీని వల్ల స్థానికంగా ఉండలేని దుస్థితి నెలకొంది. చెత్తకుప్పలు, మురుగు నీరు నిల్వ వల్ల దోమలు వృద్ధి చెంది రాత్రిళ్లు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని వాపోతున్నారు.

అలాగే.. ఫార్మాసిటీ పునరావాస కాలనీ ఇ-బోనంగి, పాలకాలయ్యపేట, ఏదూరివానిపాలెం, కొత్తపాలెం, దొప్పవానిపాలెం ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య పట్టిపీడిస్తోంది. జీవీఎంసీ పారిశుధ్య కార్మికులను పూర్తిస్థాయిలో ఇక్కడ నియమించకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు మండపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.



నిలిచిపోయిన మురుగునీరు

పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం ముందుకు రావాలని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల చాలా సమస్యలు పరిష్కరించామన్నారు. ప్లాంట్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించామన్నారు. సమస్యలపై యాజమాన్యంతో చర్చించామని, త్వరలో పరిష్కరిస్తామని యాజమాన్యం హామి ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంధం వెంకటరావు, బి.మురళీరాజు, డి.సంపూర్ణం, బిఎంకె.నాయక్, సుబ్బయ్య, ఆర్.సత్యనారాయణ, కె.రవి, ఎస్.నూకరాజు, కొవిరి అవతారం, గంగవరం గోపి, కె.కృష్ణన్న, మంత్రి గోపినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పెదగంట్యాడ: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విశ్వభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుపూరు పాఠశాల విద్యార్థులకు బుధవారం తెలుగుపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. తెలుగు భాషపై విద్యార్థులకు మక్కువ పెంచేందు కు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు విశ్వభారతి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆంజనేయులు, సత్యనారాయణ, దొడ్డి రామకృష్ణ, పుల్లయ్య నాయుడు, రమేష్, రాజు పాల్గొన్నారు.



శివసాయినగర్‌లో దీపారాధన





సుందరయ్యకాలనీలో..



పెదగంట్యాడలో..

వినాయక ఉత్సవాల్లో

దీపారాధనలు.. అన్నసమారాధనలు..

కూర్మన్నపాలెం: గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు వార్డుల్లో ప్రత్యేక పూజలు, భారీ అన్న సమారాధనలు నిర్వహించారు. శివ సాయినగర్‌లో జరిగిన అన్న సమారాధనను మాజీ కార్పోరేటర్ లేళ్ల కోటేశ్వరరావు దంపతులు ప్రారంభించారు. సుందరయ్య కాలనీలోని వినాయక మండపంలో టీడీపీ నేత కరణం కనకారావు ప్రత్యేక పూజలు చేశారు. జానకీరామ్, ఉదయకుమార్, కల్యాణ్, మహేష్, హరిబాబు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అఫీషియల్ కాలనీ వరసిద్ధి వినాయక మందిరంలో విశేష హోమాలు, భారీ అన్నసమారాధన జరిగింది. ఎల్‌వీ నగర్ యంగ్‌స్టర్స్ యూత్ ఆధ్వర్యంలో దీపారాధన నిర్వహించారు. శేషు, పవన్, వెంకటేష్, సురేష్, రమణ కుమార్, సంతోష్ నాయుడు, వంశీ, కోటేశ్వర రావు, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడలో..

పెదగంట్యాడ: యాతపాలెం కాలనీలోని వినాయక మండపంలో వైసీపీ నేత ధర్మాల శ్రీను పూజలు చేశారు. పితాని అన్నవరం, సంపంగి ఈశ్వర రావు, అప్పలనాయుడు, అప్పారావు, సూరి తదితరులు పాల్గొన్నారు. నడుపూరు సంకటమోచన గణపతి దేవాలయంలో మంత్రి రాజశేఖర్, మూర్తి, శంకరనారాయణ, గోపి, నగేష్ పూజలు చేశారు. నెలిముక్కు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం భారీ అన్నసమారాధనను టీడీపీ నేత పులి వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. వియ్యపువానిపాలెంలో అన్నసమారాధనను టీడీపీ నేతలు ప్రసాదుల శ్రీనివాసరావు, కొండబాబు, గల్లా శంకరసాయిరామ్ ప్రారంభించారు.

వినాయక ఉత్సవాల్లో రక్తదాన శిబిరం

పెదగంట్యాడ: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా యువ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో డెయిరీ కాలనీలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు సుమారు 50 యూనిట్లు రక్తదానం చేశారు. రోటరీ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గాజువాక చిన్నారులకు కళామయూర్ పురస్కారం



కళామయూర్ బిరుదు పొందిన చిన్నారులు



సందీప్, శైలజకు సత్కారం

శ్రీనగర్: తిరుపతిలో అన్నమయ్య పద నృత్య యజ్ఞం కార్యక్రమంలో గాజువాకకు చెందిన చిన్నారులు కూచిపూడిలో విశేష ప్రతిభ కనబరిచారు. అన్నమయ్య కృతులకు నృత్యం చేసిన కళారాధన మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీకి చెందిన 25 మంది విద్యార్థులకు కళామయూర్ బిరుదుతో సత్కరించారు.

చిన్నారులను కూచిపూడి నృత్యంలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన నాట్యాచారులు తాళ్లపాక సందీప్ కుమార, శైలజ దంపతులకు కూచిపూడి కులపతులు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, దుర్గాభవానీ చేతుల మీదుగా తాళ్లపాక అన్నమయ్య పురస్కారాన్ని అందించారు. కూచిపూడి కళకు ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణ లభించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా సందీప్ పేర్కొన్నారు.

'ఇంజనీరింగ్ షాప్స్‌లో భద్రత వసతులు కల్పించాలి'

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లో ఇంజనీరింగ్ షాప్స్‌లో భద్రత సౌకర్యాలు కల్పించి, ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై యాజమాన్యం దృష్టి సారించి పరిష్కరించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు జి.బోసుబాబు అన్నారు. విభాగంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విభాగంలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉందని, ఈ విషయంపై యాజమాన్యం స్పందించాలన్నారు. కార్మికులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా హెచ్‌ఆర్‌ఏ, గ్రాట్యూటీపై సీలింగ్ ఎత్తివేత తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జి.శ్రీనివాస్, ఎ.మసేన్‌రావు, సిహెచ్‌వి.సత్యనారాయణ, రామయ్య, తాతారావు, అప్పారావు, కెనడీ పాల్గొన్నారు.